౪౪

శ్రీ మహాకవి కాళిదాసీయ

శ్రీ దేవీపంచస్తవి

(శ్రీ మాతృకాస్తవ పంచకము)

ఆంధ్రానువక్త:

శ్రీ శ్రియానందనాథపరనామకులు

ఈశ్వర సత్యనారాయణశర్మ

[illegible]ళం. : : (శ్రీకాకుళంజిల్లా)



ప్రకాశకులు :

బ్రహ్మశ్రీయుతులు: డా॥ ఎస్. వీరయ్యదేవరగారు

(దీక్షానామము — శ్రీ శివానందస్వామి)

శ్రీ శివానందాశ్రమము - రాయవరము,

రాయచోటి తా॥ (కడపజిల్లా)

Q25
35J1

వెలువడనున్న, శ్రీ శర్మగారి గ్రంథములు :—

1. శ్రీసూక్తరహస్యార్థము.
2. పుత్రవతీ హితోపదేశ గీతములు.
3. శిశువ్యాధులు.
4. సందసార్ - గానబంధు - సతీసులోచన - యక్షగానము
5. మహాసౌర మంత్రానువాదము.

Q25
35J1

JAGADGURU VISHWARADHYA
A SIMHASAN JNANAMANDIR
LIBRARY
gemawadi Math, Varanasi
No. 7925

Q25 7925
35J1
Eshwara Shatyanarayan Shastri
Sri Devi Panchastava

Q25
35J1

7925

SHRI JAGADGURU VISHWARADHYA JNANAMANDIR
(LIBRARY)
JANGAMAWADIMATH, VARANASI

Please return this volume on or before the date last stamped
Overdue volume will be charged 1/- per day.

బ్రహ్మశ్రీయుతులు: డా॥ ఎస్. వెంకయ్యదేవరగారు
రాయవరం - రాయచోటి తా॥ (కడపజిల్లా)

ప్రతులు 500—30-9-1951.

ఉత్తరాంధ్ర ప్రింటర్సు నందు ముద్రింపఁబడినది,
శ్రీ కా కు ళ ం.

SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamawadi Math, Varanasi
Acc. No. ....



శ్రీ శివానందస్వామి (శైవదీక్షానామము)
డాక్టర్, ఎస్. వీరయ్యదేవర (ప్రకాశకులు)
రాయావరం, కడప జిల్లా.



శ్రీ శ్రియానందనాథుడు (దీక్షానామము)
ఈశ్వర సత్యనారాయణ శర్మ (గ్రంథకర్త)
శ్రీకాకుళము. శ్రీకాకుళం జిల్లా.

శ్రీ శివానందమహిమము

—:•:—

కం॥ శ్రీరజతాచలపతిపద
నీరజమధుపాయమాననిర్మలమతి! శ్రీ
వీరయదేవర! యిది కై
వారమ్మనఁబోకు, వాస్తవము స్తవమగునే?

మ॥ ఇదె సౌజన్య, మిదే యుదారగుణ, మిద్దే స్వార్థరాహిత్య, మి
య్యదె నిష్కామిత, యియ్యదే పరశివధ్యానాత్తసాద్గుణ్య సం
పద యంచున్ బుధులెన్న, నాదు కృతి నవ్యాజంబుగా నచ్చునన్
బొదలన్జేసితి వెట్టి లంకె మనకున్మున్నొప్పెనో? మిత్రమా!

మ॥ తొలి జన్మంబున మైత్రి యెట్టిదొ? సతీర్థుల్గాఁగ మన్నారమో?
తలపంగా మన యన్వయంబొకటొ? సిద్ధంబైన శైవాజ్ఞయో?
తెలియన్రాని కతంబెదో మనల సంధించెన్; యథార్థంబుగాఁ
గలదే పాఁతటికంబొకింత మనకిక్కార్యంబుతో నెట్టులేన్.

గీ॥ కడపమండల మేడ? శ్రీకాకుళంబ
దేడ? అర్వది యోజనాలేని దవ్వు;
సబబు యోజింప మన వ్యతిషంగమునకు
దైవమే కాని మానుషమై వఱలునె?

చ॥ యతమతినై తపోఫలసమార్జితశైవమహస్సు వెల్గు పు
ణ్యతముఁడ వీవు; శక్తిచరణామృతపానసమాత్తశర్మసం
భృతమతి నేను, గాన నొక వింతయె యీవ్యతిషంగ మెన్నఁగా;
సతము శివామృతాంబుధినె శక్తిసుధాపగ చేరఁజూచుఁగా.

గీ॥ "ఆర్య! పంపుఁడు మీదు సౌందర్యలహరి"
యన్న యెందటి జాబులో యందుకొంటి;
ఐనఁదమ కమ్మతలఁబ్రణవాక్షరమునఁ
దోఁచు తేజు మఱెందునఁదోఁచకుంట.

శా॥ శ్రీచక్రార్చనదక్షుఁడో? పరశివశ్రీపాదపంకేజసే
వాచాతుర్యధురంధరుండొ? సుతపోభ్రాజిష్ణుఁడో? కానిచో
నాచిత్తమ్మొఁగరంచు తేజ మొక పేనాకోనలోఁబుట్టునే?
ఈచిత్రమ్మెట్లు పండునో? శివుని తేజే శక్తి వైపయ్యెఁగా;

గీ॥ అనుకొనుచు నాదు కృతి యెడ ననిన మీదు
మాటకుఁగృతజ్ఞతంజూపి. మఱియుఁగొన్ని
కృతులఁబేర్కొని యివి యముద్రితములంటి;
సత్తములు ప్రకటించుచో నిత్తునంటి.

ఉ॥ కీరితి, పున్నెమున్, గగనకేశుని సత్కృప యబ్బు దారులే
యారసికొంచు, నాతరుణ మబ్బినఁగోల్పడ రాదటన్న ధీ
సారుల సూక్తి నీహృదయసద్మమునం దెపుడాదుకొంటివో
వీరయ దేవరా! కడు వివేకివి, చక్కనియెత్తుకాఁడవే.

గీ॥ తడవు లేకయె "శ్రీకాళిదాసకృతము
దేవి పంచస్తవి నిఁక ముద్రితము చేయు
బరువు నాపైని బెట్టి ద్రవ్యంబదెంత
యగునొ తెల్పుఁడు వేగ; "శివాజ్ఞ" యనవె?

ఉ॥ వీరుఁడ వీవు దానమున; వీరుఁడ వీశతపఃక్రియారతిన్;
వీరుఁడవన్యకార్యహితనిష్ఠను; గావున వీరయాఖ్య నీ
కారయ సార్థకంబనుచు. నాప్తుల మిత్రుల బంధులన్గుటన్
జేరిచి నీయుదారగుణశీలము వించితి నించితింగమిన్.

కం॥ సారెకు నీసంఘటనపు
సారము యోజించి బుద్ధిసారము మెఱయన్
వీరయ దేవర! మనలన్
గూరిచి వారనిన మంచినుడులన్వినుమా.

సీ॥ "మాహేశభక్తులౌ మగటపల్లి నృసింహ
మూర్తి సోదరు లొక పుస్తకంబు,
నీ శిష్యులున్ శీలనిధులైన సరిపల్లి
సన్యాసిముఖు లొక సత్కృతియును,

సూర్యభక్తుండు తేజోమూర్తులకులజ
రామశాస్త్రి మరొక్క గ్రంథమణిని,
విష్ణుభక్తుఁడు వెజ్జు బెజవాడ వేంకట
స్వామినాయండొక వైద్యకకృతి,

నిట్లు భక్తులు తామె నీకృతులనెల్ల,
బ్రికటన మొనర్చుటది యలవాటు గాఁగ
నీమ "పంచస్తవికి" నొక్క నిర్మలాత్మ
నేల చూపదు శ్రీమాత? ఈ "స" శర్మ!

సీ॥ ఓంకారమే వ్రాసె; ఓంకారమే పల్కె;
ఓంకారమే వ్రాత నున్నదియును,
ఓంకారమందె నీకుత్సాహ మొప్పారె!
ఓంకారమే మీకు నొంటు కూర్చె!
ఓంకారమే శివుం డోంకారమే శక్తి;
ఓంకారమే సర్వ: మున్నదదియె!
ఓంకారచిత్రమ్ము నూహింపఁదరమె? ఓం
కారమే కారణకారణమ్ము!

ఇట్టియోంకారరతులు మీయిర్వురకును
నైన వ్యతిషంగ మది యెక్క యబ్బురంబె?
ఈవిధంబుగ వీరయ దేవరకును
నీకు నీనాఁటి నేస్తమూ నిక్కమెన్న?

గీ॥ తలఁపగ నిమిత్తమయ్యె సౌందర్యలహరి
యుభయమైత్రికి: శివుఁడును నుమయు దయను
దొంటి ప్రతిబింధ మిప్పుడు తొలఁచి,రంతె
కాని యా శివదృష్టికిఁగలదె చాటు?

చ॥ పరశివదృష్టియందు నిజభక్తుఁడు వీరయదేవరాఖ్యుఁడే
వరలఁగ నీకృతింబయలుపర్చెడి భాగ్యము లాఁతికబ్బునే?
వరలరె నీ సతీర్థులొకవందు? ధనాఢ్యులు లేరె? నీవె త
త్కరములఁబెట్టినన్ ఫలము దక్కునె? యీ సుకృతంబలంతియే?

చ॥ ప్రతిఫలకాంక్షలేక, కవివ్రాసిన సత్కృతి వెల్లడింప, భ
క్తతతికి నందఁజేయు పరదాతదె కీరితి; వాని యాత్మకే
తతసుఖశాంతు; లాగిరిశధామము వానికె స్వాగతంబిడున్;
వితతతపోనిధీ, యనఘ! వీరయదేవర! యంచుఁజెప్పుమా;

కం॥ నిరపేక్షన్గృతి భక్తుల
కరముల కందిచ్చు నీకుఁగల్యాణదుఁడౌ
పరమేశుఁడు దీర్ఘాయు
ష్కరుఁడౌతమటంచు నాశిషములిడిరి చుమా.

చ॥ గురుచరణార్పితంబుఁగృతిఁగూర్చి సతీర్థుల, వెల్లడింపఁగా
గురుతరయత్నముంజలిపి కోరిక వ్యర్థము గాఁగ, నిందెదో
యురుతరహేతువుండునని యుండఁగ, వీరయదేవరాఖ్య నిన్
బరమశివుండు చూపెఁగదె;వాని తలంపె జయంబు నందెడున్.

శా॥ నాచేతన్భవదీయసత్కృతులె పన్నంజేయుమా; తత్కృతుల్
నీచాలంబము నొందకుండఁగనుమా; నీ భక్తులంజూపుమా
పాచుర్యమ్మునకంచుఁజేయు మనవుల్ వ్యర్థంబు కాకుండ ని
న్నే చూపెట్టెను వీరశైవుని జగన్మిర్మాత్రి సత్ప్రీతితోన్.

సీ॥ ఆశీర్వదింతునా యైశ్వర్యలబ్ధికై?
నగుబాటు లవి శివానందులకును;
కృతమెంచి పల్కనా?కృతకృత్యులగు శివా
ద్వైతులకవి ముఖస్తవము లగును;
ఉద్బోధ సేయనా?ఒరుల బోధ కపేక్ష
పడని జ్ఞానుల కవి వెడ పలుకులు;
పేర్కొందునా?ఒక కోర్కె లేనట్టి ని
రాడంబరుల కవి యాటలగును;
ఏమిచేయుదు?నిన్నాయుమామహేశ
భక్త శుభదృష్టికిన్, శివశక్తిపాద
సారసములకు,నాఁటి యోంకారకాంతి
కనఘ! వీరయ దేవరా! అప్పగింతు,

కం॥ అమ్మా! నాధ్యానాపస
రమ్మున వీరయ్యదేవరను జూపుము ని
త్యమ్మనుచుఁజిన్నిపువులస్
జిమ్మెద ముమ్మాటికి "శివ,శివ,శివ,యనుచున్.

గీ॥ నాదు కృతి నీయుదారగుణమ్ము చేతఁ
బరికటితంబను తన్వి చెప్పంగ రాని
దైన నొక వీరశైవ మహానుభావ
మైత్రి లాభంపుఁదన్వి శ్రీమాత యెఱుఁగు,

సీ॥ శివశక్తివీర్యసంజ్ఞితరసగంధక
కజ్జలిన్ జ్ఞానరుక్మమును గూర్చి,
శ్రద్ధాఖ్యకార్పాసరసమున, దృఢభక్తి
తప్తఖల్వవిమర్దితముగఁజేసి
విమలహృత్కాచకూపిక నుంచి, నిర్జన
నిర్వాతయోగ్యమందిరమునందు,
అచలదేహాఖ్యభాండాంతరస్థముఁజేసి
ధ్యానయోగాగ్ని సంధానపఱచి

పాకగతులెంచి, కుప్పె పైభాగమందు
ద్యుతుల నీనెడి పూర్ణచంద్రోదయమును
వండుకొని తింద, మిత్తము వ్యాధితులకు,
నుభయులము నేర్పు గల్గు వైద్యులము గాన.

గీ॥ మన తనువులను దొల నుంచినను మనసు
లొకటి చేసిన పూజ్యశైవోత్తమకళ
మనకు మేతగులూడ్చిన మంచిమాటె;
ఉంచెనా. ఉంచుఁగాక యీ యుద్ది మనకు.

ఇతి శివమ్.

శ్రీకాళిదాస పంచస్తవీగ్రంథానువక్త.

శ్రీశ్రియానందనాథాపరనాముఁడు. ఈశ్వర సత్యనారాయణశర్మ

శ్రీ కా కు ళ ము

శ్రీమాత్రేనమః

పంచాశల్లిపివద్మస్థ పంచలింగప్రసాదతః
పంచప్రణవరూపిణ్యాః పరశక్త్యాః ప్రసాదతః
పంచపంచాస్యలింగోత్థ పంచాచార్యప్రసాదతః
పంచభార్జ్ణనసంతుష్ట దేశికాశీః ప్రభావతః
పంచాక్షపటుతాయుక్తః పంచాశద్ద్వయహాయనః
పంచజ్ఞానః శివానందస్వామీ జీయాన్నిరామయః

డాక్టర్ శ్రీ శివానందము వీరయ్యా దేవరగారి చరిత్ర సంగ్రహము

పాఠక మహాశయులు !

నేఁటిదాఁ నొండొరుల ముక్కు మొగమెఱుంగక నా సౌందర్యలహర్యను వాదమును శ్రీవారందుకొనుదాఁక కమ్మలమూలముగానైనఁ బరిచయము లేక యాంధ్రావని యట్టంచుననే మూలనో మూల్గుచున్న నా యీ కృతిని నిరపేక్షముగా నచ్ఛాదించి భక్తకరములఁబెట్టుచున్న వీరశ్రైవశిఖామణి శ్రీ వీరయ్యదేవరగారి జీవిత సంగ్రహ చరిత్ర మిటఁబెట్టుట యప్రస్తుతము కాదు. శ్రీవారికిది యిష్టము కాకున్నను నా విధియని ప్రయత్న పూర్వకముగా సంగ్రహించినదానిలో సంగ్రహమిది.

శ్రీవారిది కడపజిల్లా, రాయచోటి తాలూకా రాయవర గ్రామము నివాసస్థలము. లింగి బ్రాహ్మణులు. (జంగములు) మతము వీరశైవము. "అహమి ప్రిలయం కుర్వన్నిదమః ప్రతియోగినః పరాక్రమపరో భుంక్తే స్వాత్మాన మశివాపహమ్" అని పరాపఞ్చాశికయందు నిర్వచింపఁబడిన లక్షణములు పూర్ణముగా నన్వయించు వీరుఁడు. (సాధకేంద్రుఁడు)

ఇంటిపేరు శివానందమువారు. వీరి పూర్వులు సమ్మెటయను గ్రామము నుండి రాయవరముచేరుటచే సమ్మెటవారని వ్యవహారము. శ్రీజనమే జయ మహారాజ ప్రతిష్ఠితమును బాహుదా పింఛా నదీ సంగమదేశస్థమైన సంగమేశ్వరాలయసమీపమున జంగమపల్లె యిప్పటి కాపురపుటూరు.

స్కందసగోత్రులు. విశ్వకర్మశాఖీయులు. తండ్రి-శివశ్రీ గంగయ్య గారు. సత్యసంధులు. కరలింగార్చననిరతులై యుపనిషద్గీతా పఠనాదినిష్ఠులై 75 సంవత్సరములు పవిత్ర జీవయాత్రచేసి శివైక్యము నొందిరి. తల్లి - కం॥ సీ॥ సిద్ధమాంబ. శ్రీ దేవ్యుపాసనాతత్పర. సుప్రీత దానశీల. వినుత నాథవ్రత. జనులచే భూగత భూధరసుతగాఁ బూజింపఁబడినది. ఒక యేకాదశీ పుణ్యదివసమున ధర్మ్యాచరణసన్నిధిని సుత బంధుమిత్రాశ్రితసమక్షమున "నేను నేఁడు శ్రీ దేవిసన్నిధి కేగుచున్నా"నని చెప్పి యైక్యమొందిన తపఃశాలిని.

ఈ పుణ్యదంపతులకుఁ గలిగిన పుత్ర పంచకమున మన పంచస్తవీ ప్రకాశకులైన వీరే జ్యేష్ఠులు. తక్కిన నలువురు సత్పురుషులు. సంతానవంతులు. సుఖులు.

శ్రీ దేవరగారి గురుమండలి:—

1. బ్రహ్మశ్రీ ఉక్కలి సుబ్బశర్మగారు. ఆంధ్రగీర్వాణ గురువులు.

2. పంచపీఠోద్ధారక, భీష్మ బ్రహ్మచారీత్యాది బిరుదాంకితులును సప్తత్యధిక గ్రంథకర్తలునగు బ్రహ్మశ్రీ కాశీనాథ శాస్త్రులవారు కన్నడ భాషా గురువులు. (వీరు వ్రాసిన వానిలో శ్రీ జగద్గురు పంచాచార్యప్రాచీనత'' 2 "వీరశైవరత్న" అను గ్రంథములను నేను జదివితిని. అందలి కన్నడ భాషామార్దవము, ఉపన్యాస పద్ధతి మధురిమ, అటుండ శ్రీ శాస్త్రులవారి బహు శాస్త్రపారంగతత్వము, సర్వమతసమాదరము, 'లోకజ్ఞాన సంపదయుఁ జదువరులను స్తబ్ధులను జేయును. వీరశైవమతోద్ధరణమునకై యవతరించిన యపర శంకరులనుగా నెంచి నమస్కరించితిని.)

3. శ్రీ శంకర మఠస్థాపకులు శ్రీ ముసలయ్యగారు వీరి వైద్యక గురువులు.

4. శ్రీ జగద్గురు, పండితారాధ్య, వీరసూర్య సింహాసనచరపట్టాధికారులు, అపర మార్కండేయ బిరుద భూషితులునగు శ్రీశ్రీశ్రీ వీర గురుస్వాములు వీరి శైవదీక్షోపనేతలు.

5. జగద్విఖ్యాత పురుషులు, ఏర్పేడు వ్యాసాశ్రమ నిర్మాతలు శతాధిక వేదాంత ధర్మ నీతి భక్తి గ్రంథకర్తలు మహర్షితుల్యులు యథార్థ

భారతీ పత్రికా సంపాదకులునగు శ్రీశ్రీశ్రీ మలయాలయస్వాములవారు వీరి వేదాంత విచారదేశికులు.

6. విభూతి పత్రికా సంపాదకులు, విద్వద్వరేణ్యులైన బ్రహ్మశ్రీ వీరభద్రశర్మగారు వీరి వీరశైవజ్ఞానమార్గదర్శకులు.

7. శ్రీ 1008 జగద్గురు విశ్వారాధ్యజ్ఞాన సింహాసనాధీశ్వర శ్రీశ్రీశ్రీ వీరభద్ర శివాచార్యమహాస్వాములు, వేదతీర్థ, కావ్యతీర్థ, స్మృతితీర్థ, ధర్మాచార్య, విద్యానిధీత్యాది బహు బిరుదభూషణులు, సర్వతంత్ర స్వతంత్రులు, సర్వమతసమాదరులు, తపోధనులు, శివపంచస్తవి, రేణుకవిజయ, విభూతీ ద్యాది బహు గ్రంథకర్తలు, శ్రీ కాశియందు జ్ఞానమందిర బృహద్గ్రంథాలయ ప్రతిష్ఠాపకులునైన జగదారాధ్యులవలన మన గ్రంథ పరికాశకులు స్ఫాటిక లింగ సాలగ్రామ శ్రీ చక్రార్చన షట్చక్రోపాసనా ప్రణవధ్యానాదికముల నుపదేశమొందిరి.

ఈ శ్రీ గురుస్వాముల యానచేతనే మన వీరయ్యదేవరగారు అసమ తపోదీక్ష నెఱపిరి. శ్రీ శివానందాశ్రమమను పేర నొక సార్థకాశ్రమము నిర్మించుకొని యందు 13 సం॥రములు స్ఫాటికలింగ శ్రీచక్రార్చనముల తోను వేదాగమోపనిషచ్చర్చలతోను గీతావచనాదులతోను సాగి యిపుడవి యన్నియు శ్రీశైల పీఠమందు సమర్పించి నిరాడంబరముగా నిరాలంబో పాసనయందే నిష్ఠితులై ధర్మ చికిత్సచేయుచుఁ బవిత్ర జీవయాత్ర చేయుచున్నారు.

ఋషి సప్తకమువంటి గురుసప్తకమునకు శశ్రూషా సేవలుచేసి గడించిన వీరి జ్ఞానమును గొలువవలవియా? వీరి శైవ వైధ దీక్షానామము. “శ్రీశివానందస్వామి” శివభక్తికిఁదోడు కేశవభక్తి వీరియందుఁజిత్రవిశిష్టము.

ఏమన వీరి యిలవేలుపు శివునకుందోడు శ్రీవెంకటేశ్వరులట. చదు వరులకు గొందఱకును వీరశైవులగు కొందఱకును వింతగానే యిది తోఁచును. గాని నాకుగాదు. మన శ్రీ శివానందస్వాములు వెంకటేశ్వరుల పేర శ్రీ బాలా త్రిపురసుందరిని ఆ శివశక్తినే యారాధించు చున్నారు. ఏమన మన దేశమందే తిరుమలనాథుని వెంకటేశ్వరుఁడందురు. కాని తక్కు వంగ మహారాష్ట్ర హిందుస్థానాదుల వారెల్లరు “బాలాజీ” యందురు. కొన్నివందల యేండ్లు సుప్రసిద్ధముగా జనులనోట నలిగిన యా మూర్తి

పేరదియే. కావుననే నేఁటికిని బహుజనముఖమున ప్రోగుచున్నది. తిరుమల క్షేత్రము ఇటీవల విశిష్టాద్వైతమత స్థాపకులగు శ్రీరామానుజస్వాములచే విష్ణుక్షేత్రముగా సంస్కరింపఁబడిన కేవలశివలింగక్షేత్రమైన శ్రీకూర్మము మున్నగువాని వంటిదయ్యె యచ్చట శివక్షేత్ర చిహ్నములవలెనే యిచ్చట నేటికిని శివశక్తి క్షేత్రచిహ్నములు పోకున్నది. శ్రీ వేంకటేశ్వరమూర్తి బాలాత్రిపురసుందరీ చతుర్దశ భేదములలో నొకధ్యానమూర్తియే యని తద్జ్ఞులెరుంగుదురు. నేఁటికిని శుక్రవారమునాఁడు కుంకుమార్చనము, పూల మహాసేవ, ఉత్సవమూర్తులను పులివాహనముపైని దిరువీధి, ధనుర్మాసమున బిల్వదళార్చనము. అశ్వయుజమున బ్రహ్మోత్సవము మున్నగు న వెన్నియో సాఁగుచున్నవి సాక్ష్యములు కావా? కంఠమున నాగాభరణమున్నదనియు ప్రక్కనేక ముఖశూలమున్నదనియు పాదములయొద్ద సర్ప మున్నదనియు. స్వర్ణమయ శంఖచక్రములు మూలమూర్తికి సంబంధించి లేవనియు నచ్చటి వైష్ణవోత్తములే చెప్పుదురు, వీనినిబట్టిచూడఁదొలతనిది బాలాత్రిపురసుందరీ విగ్రహముగానుండి పిమ్మట వీరశైవము వెలసిన కాలమునవీరభద్రవిగ్రహముగానో కుమారవిగ్రహముగానో సంస్కరింపఁబడి యిటీవల శ్రీరామానుజులచే విష్ణుస్థలముగా మార్పఁబడియుండుననియుఁదోఁచును. వేంకటశబ్దపరమైన ఈశ్వరశబ్దమే ప్రబలసాక్ష్యము ఈ విషయములన్నియు శ్రీపతిపండితులు వ్రాసిన శ్రీకరభాష్యమందు విస్పష్టమును. "నను వేంకటేశ్వర వితలేశ్వరస్థానే విష్ణోరీశ్వరశబ్దశ్రవణాత్, పరశురామావతారే తస్య బ్రాహ్మణకుల సంభవశ్రవణాత్ కథంక్షత్రియత్వముపదిశ్యతే ఇతి చేన్న, వేంకటేశ్వర స్యాభాసవిష్ణుత్వం తదంగే నాగభూషణాది ధర్మాణాంద్యోతనాత్, మూలవిగ్రహే శంఖచక్రాది లాంఛనానా మదర్శనాత్ వీరేశ్వరస్య రామానుజకల్పిత వేంకటేశ్వరత్వం రజ్జుసర్పవదాభాసమాత్రమేవ. కించ తత్పాణ్యధోదేశే శివలింగదర్శ నాదీశ్వరశబ్దో వ్యవహ్రియతే" అనునీశ్రీకరభాష్యపంక్తులు వ్యర్థములా?

శ్రీకాకుళమునకు 8 మైళ్ళలలోనున్న శ్రీకూర్మక్షేత్రమందును విష్ణువుగా బూజింపఁబడు మూలమూర్తి కేవల పృథులింగాకారమే గాక శైవక్షేత్రచిహ్నములెన్నియో యుండుటయు శ్రీకూర్మనాథుఁడని వైష్ణవులు వ్యవహరించుకొన్నను శ్రీకూర్మేశ్వరుఁడను పేరు మాసిపోకశాసనము లందును వ్యవహారములనందును విస్పష్టము, గాన సంస్కృత శ్రీవేంకటేశ్వరుఁడు మున్ను శివశక్త్యాత్మక మూర్తియే కావలయును.

ఈ రహస్యములన్నియు సమగ్రముగా నెఱింగియే మన గ్రంథ ప్రకాశకులైన శివానందులు శ్రీ వెంకటేశ్వరుని గొల్చుటచే "ఏకాక్రియా ద్వ్యర్థకరీ" యనునట్లు కులక్రమాగత శివశక్త్యారాధనముతోఁ బరమార్థముచేఁ దదభిన్న విష్ణ్వారాధనము కలిసి వచ్చునన్నయెత్తు శ్రీవారి యోగ్యతను భాగ్యమును వెల్లడించుఁగదా.

శ్రీ వారణాసి జగద్గురు శ్రీ వీరభద్ర శివాచార్య మహాస్వాములు శ్రీరంభాపురీ జగద్గురు మహాస్వాములు మున్నగు మహాపురుషులు వీరికి వ్రాసిన శ్రీ ముఖ పత్రికలనుబట్టి యా గురుస్వాములకు వీరి యెడ నెంత వాత్సల్యమో యంత గౌరవమని తెలియును. మఱియు వీరి యందేమి విశిష్టత కలదో, లక్షల కొలంది వచ్చు బడిగల శైవ గురు పీఠాధిపతులు తమ మఠములందగు ప్రత్యుత్సవమునకును వీరి నాహ్వానించుటయకాక వీరి సాన్నిధ్య సాహాయ్యములను గోరుచుండునట్లు లిఖితములవల్లఁ దెలియు చున్నది

మన శివానందులు శ్రీ కాశీ గురుస్వాములను బంచవింశతి రత్నముల తోను, శ్రీ మలయాలయస్వాములను అష్టోత్తరశత రత్నములతోను బూజించుటయు, శ్రీ రంభాపుర్యాది శైవ గురు పీఠముల కెన్నిసారులో నూటపదారులు సమర్పించుటయుఁ జూడ భక్తి వితరణాదుల మూర్తియే యనక తప్పదుగదా. ఈ గ్రంథ ప్రకాశనమునంటి యుదారకృతులు వీరి చేత నెన్నియై యుండునో?

ఎన్నిటినో తలచి చూడగా నీ శ్రీ శివానందస్వాములు చిన్నటనుండి పరవస్తు తత్త్వజిజ్ఞాసయు, పరమేశ్వరోపాసనయు, సత్య భక్తులతోడి పరిచయ సాంగత్యములే మహాధనముగాభావించి "పరోపకారార్థ మిదం శరీర" మ్మను మాట నన్వర్థము చేయుచున్న సత్పురుషులని విస్పష్టము

గాన శ్రీ వీరయ్యా దేవరగారి (శివానందస్వామి) పవిత్ర చరిత్రము భారతీయులకు నందు ముఖ్యముగా నాంధ్రులకు నొజ్జ బంతికదా దైవీ సంపద్విరాజమానులైన శ్రీవారికి జగత్పితలా పార్వతీ పరమేశ్వరులు దీర్ఘాయురారోగ్యైశ్వర్యములను బుత్ర పౌత్రాభివృద్ధిని బ్రసాదింతురుగాతమని పంచస్తవీ పాఠకులైన భక్తులెల్లరు నాశాసింతురని నమ్ముచున్నాను.

గ్రంథకర్త

శ్రీ శ్రియానంద నాథాపరనాముఁడు

ఈశ్వర సత్యనారాయణశర్మ

శ్రీమాత్రే నమః

మున్నుడి

ఉపనిషన్మతమునుబట్టి పరమాత్మ వస్తువు చేతనునిచే నుపాసింపఁబడు విధములచేతనే పలుమతము లేర్పడినట్లు తోఁచును.

సుప్రసిద్ధమతములందా పరమాత్మకును తచ్ఛక్తికిని భేదము లేదనుటయే శ్రుతినిశ్చితార్థము. అనఁగా శక్తి శక్తిమంతులకు భేదము లేదనుట. ఉన్నదది యొక్కటే కాని రెండు లేవనుటయే యద్వైతము. బ్రహ్మాండ పిండాండములందు వెలయు సచ్చిదానంద స్వరూపమైన యా పరవస్తువును బ్రహ్మశక్తిగా నెఱింగి మాతృభావములో నారాధించుట శాక్తాద్వైతము. ఆ బ్రహ్మవస్తువే శ్రీ శబ్దవాచ్యము. దాని యారాధనమే శ్రీ విద్యోపాసన. అది వేదసమ్మతము. ప్రాణాయామాది నియమసహిత యోగ విశేషము. త్రిపురా రహస్య కౌల భావనోపనిషదాదు లందుఁజూడనగును.

శ్రీ విద్యోపాసన యట్టిదికనుకనే ద్విజాతులకు ఉపనయన వేళనుండియే ప్రాణాయామ సహితముగాఁ గఱపఁబడుచున్నది. కాలక్రమమున నావిధి యాచరణనుండు క్షీణించుట చూడ నది దేశదౌర్భాగ్యమే యనఁదగును. ఎంత కాలమాయుపాసన ద్విజాలందుపేక్షింపఁబడ లేదో యంతకాలము కర్మభూమి యగు నీ భరతఖండమున మహాత్ములు, మేధావులు, పరిజ్ఞానవంతులు, శక్తిమంతులు, సిద్ధిసంపన్నులు కళాప్రపూర్ణులును వెలసి యీ ఖండమే యన్నిట మిన్న యనిపించిరి. వేదశాస్త్రార్థరచనము మున్నగు మహత్కార్యము లొనర్పఁగలిగిరి. అద్భుత సిద్ధులను బ్రదర్శించి దుష్కర కార్యములు లోకహితార్థముగాఁ జేయఁగలిగిరి.

ఎంతకాలము వేదమాత గాయత్రి భారతీయులచేఁ త్రివిధముగ నుపాసింపఁబడుచుండెనో యంతకాలమును మన దేశమాత మేధాప్రజ్ఞాసంపన్నులయిన మహాకవులను భాష్యకారులను తుంబుర నారద తుల్యగాయకులను దైవజ్ఞ శిఖామణులను అణిమాదిసిద్ధిధనులనుగన్నది. వారును పరాశక్తిని బరిచరించియే తన్మూలముగాఁ గొన్న జ్ఞానధనము ననుగ్రహములో శాశ్వతముగా నిహపరసాధనముగా ననుభవింపుఁడని మనకై విడిచి పిమ్మటఁదమ భౌతికకోపాధులనువిడిచి జ్ఞానాందోపాధులతో శాశ్వతులై యర్చావతార పురుషసమముగా నారాధింపఁబడుచు మనకుఁ గంటికిఁగానరాని యండలై యున్నారు. శ్రీ శంకర రామానుజానందతీర్థ కాళిదాస తిక్కన త్యాగరాజాదుల జయంత్యుత్సవములు నేఁడు జరుగుచున్నవియుఁ దార్కాణములేకదా. మన మాధనము ననుభవించి జ్ఞాన సంపన్నులమగుటకును బరదేవతనారాధింప వలదా? ఆ పరదేవతయే శ్రీమాత.

శ్రీవిద్య యనఁగా బ్రహ్మవిద్య యను మాటతెలియక యన్యథా గ్రహించి భ్రమపడి యిపుడీలోకము బెదరి చెడుచున్నది. క్రమముగా సంస్కృత భాషాజ్ఞానము కొఱవడుటచే ఉపనిషత్పరామర్శనము లేకుంటయుఁ దుచ్ఛఫలాపేక్షతో దుస్తంత్రములను బ్రమాణముగాఁ గొన్నవారు వేదనిందితాచారములను బ్రబలఁజేయుటయు లోకద్రోహులు స్వార్థపరులునైన గురు నామకులు పండితమ్మన్యులు వెలయుటయు, దాన సమయాచారము సన్నగిల్లుటయు సంస్కృత భాష తోడనే యాధ్యాత్మిక విద్యకింతయు రాజావలంబము లేకుండుటయు మున్నగునవెన్నియో, దీనికిఁ గారణములు. ముఖ్యముగా సంస్కృత భాషకు వెల గలిగి వేదవిద్య పునరుద్ధరింపఁబడి తదుక్త వరివస్యా రహస్యము లెఱింగికొని బ్రహ్మ వస్తువు పాసింపఁబడినపుడే తొల్లింటి విభవ మీదేశమందఁగలదు. అలఁతి మానుష ప్రతిభకే వెల యిచ్చి వ్రేలాడు చున్నంత కాలమీదేశ మునకుఁ దొల్లింటి తపస్సంపన్నులగు మహానుభావుల జ్ఞాన విజ్ఞాన మహత్త్వలు వింతలుగాను గల్పితములగు కల్లలుగానే తోఁచును. అవి మనచే ననుభూతములు కానేరవు. మనచేఁ బ్రదర్శింపఁబడి యుత్తర సంతతులకూఁ దెలుపఁగానేరవు. ఇహపరముల భగవదనుగ్రహ సంపాదనమున కీ యుపాసనమే యావశ్యకమని వేద మాత పల్కినదే శ్రీ గీతాచార్యులు 6వ యధ్యాయమునుండి గ్రుచ్చి చెప్ప మొదలిడిరి. గీతాసార బోధకులు, గీతా పాఠకులు, గీతాను వక్తలు, నిపుడు వేనవేలు, ఉపసనాకాండము నుపేక్షించువారలే పెక్కండ్రు గాఁగా విభూతి యోగ భావమెటుల ప్రచారమునకు వచ్చును?

శ్రీ మాతృభావ బ్రహ్మోపాసన సమయాచార పద్ధతిని సార్వజనీనమై యుండెననియు, అది సర్వదా స్మర్తవ్యమై యుండెననియుఁ దెల్పుటకు శుద్ధాద్వైత బ్రహ్మోపాసనకు సదా స్మర్త వ్యసాధనముగా ద్విజపురుషులకు సప్తవింశతి తత్త్వములకుఁ బ్రతినిధులైన 27 పోఁగులుగలిగి 27 తత్త్వముల కతీతమైన బ్రహ్మమునకుఁ బ్రతీకమై బ్రహ్మ సూత్రమని పరంగు జందెము నిరంతరధార్యమై యెటులున్నదో యటులే పిండాండ గత పరాశక్తి నుపాసించు క్రమమునఁ దద్బోధకములును దదను భూతి స్మారక చిహ్నములునగు శిరోభూషణములు స్త్రీలకు సర్వదా ధార్యములై యుండినవనుట షష్టిపూర్తియైన సత్పురుషులకు వింతకాదు గాని యిప్పటివారలకుఁ గడు వింతయే.

నాఁటి బోఁటుల నగలందుఁ జేరు చుక్క మొదలు అధిపతి మర్మమును (వెనుకటి తలను గానవచ్చు. శిరోజావర్తము : వెండ్రుకల సుడి) గప్పెడి రాగిడి నెలవంక పట్టుకుఁగల తలనగలే ఆజ్ఞాది ద్వాదశాంతముగానైన బింద్వాది షోడశాంతముగానైన యోగాను భవ విశేషాంశములను ధ్యాన యోగియైన ప్రతిగ్రహస్థునకు దన యిల్లాలి మోము చూచినంతనే స్మృతికిఁ దెచ్చు సాధనములుగా నుండెనన సందియము లేదు.

ఆ వివరణమును విమర్శ బుద్ధితోఁ జదువు గృహస్థ ధ్యానయోగికి బోధపడఁగలదు.

స్థూల సూక్ష్మ పరోపాసనముల క్రమ రహస్యమును సాముదాయికముగానే తెలుపుచు బ్రహ్మాండ పిండాండ సృష్టి సామరస్యము బోధించుచు శివశక్తితత్త్వమును బోధించు శ్రీ చక్రమే మున్న శ్రీ శంకర భగవత్పాదులచే నుత్తరమున నుజ్జయిని వారణాసి మున్నగునవియు దక్షిణ

మున శృంగేరీ కాంచీ మున్నగునవియునైన పవిత్ర స్థలములం బదునెన్మిదింటం బ్రతిష్ఠింపంబడి శ్రీ విద్యా పీఠములని వాసిగాంచి తద్విద్యాజిజ్ఞాసువులగు భారతీయులనేకులుత్తీర్ణులగుటకుం దోడు పడినవి. ఆ పీఠములందుం గ్రమ శుశ్రూష చేసి యుత్తీర్ణులయ్యెడివారు.

ఇంకేల? నేటి శ్రీనగరము నాంటి ప్రభువులచే శ్రీ చక్రమందలి నవావరణముల యను కరణముగనే కట్టంబడినది. శ్రీ లలితా సహస్రనామ భాష్యకారుండును వరివస్యా రహస్యాది బహు శాక్తాద్వైత గ్రంథకర్తయు సర్వ శాస్త్ర పారంగతుండునగు శ్రీ భాసురానంద నాథ పరనామకుఁడగు శ్రీ భాస్కరాచార్యుండు కావేరీ తీరమున సమ్మతీ గ్రామమున శ్రీ చక్రాకార దేవాలయము నిర్మించి యందు శ్రీ చంద్రలాంబాదేవిని బ్రతిష్ఠించెను. ఇట్టి వెన్నియో శ్రీ విద్యోపాసనా బాహుళ్యమునకు సాక్ష్యములై మన దేశమున నున్నవి.

ఆ విధముగా నిత్యకర్తవ్యమగు పరోపాసన ప్రతి గృహమున వికసించినది. దాని రహస్యములు నుపయోగములును గ్రమముగా విస్మరింపంబడుటకు దౌర్భాగ్యముచేం బురుషులం దయిన వరివస్యోపేక్షయే హేతువు. కావుననే పైని సూచించిన యిల్లాలి రాగిడి మున్నగు తల లొడవులు మోటునగలుగా నెన్నంబడి క్రమముగా నామావ శిష్టములైనవి. నానాంట భావి భామినీ సంతతులందు వానికి నా మావశిష్టతా భాగ్యమును లేకుండును. వరికింప నపుడపుడు నిపుడు వీధి నాటకములందు (భాగవతములు) స్త్రీ వేషధారుల తలలపైని మఱియుం గొన్ని హిందీ చలన చిత్రములందును గానంబడును. ఆ హిందీ సినిమాల యందును చేప చుక్క, అర్ధ చంద్రుండు, పాపటబిందులు మాత్రమే తఱచు గాననగును.

అది యటులుండనిండు. వైవాహికబంధము శివశక్తియోగమును దెలుపుచు బ్రహ్మానందానుభవఫలకమను మాటయే తెలియక కేవల తుచ్ఛమానుషానందముగాం జేలి పోయినది.

ఇంతేల? ఇపుడు వడుగువేడుక యనంగా బ్రహ్మవిద్యాభ్యాసారంభోత్సవమని చెప్పి వటువకు ధరింపంజేయు జందెపు 'బోం'చ కందువమును దెలుపు నాచార్యులెందఱు? తెలియం జెప్పించు తండ్రు లెందఱు? నేంటి వటువులును "గర్భాష్టమేషుబ్రాహ్మణముపనయీత" యను మాట పోయి పదునాలేండ్లు దాంటిన వారలే కదా; ఇంటర్ బి"ఏ"క్లాసు విద్యార్థులే కదా; వారి యందయినను మాపెద్దలు వ్యయప్రయాసములకు లోనై చేయుచున్న యీ యుత్సవము తత్త్వమేమి యని తెలిసికొనంగోరు వారెందఱు? "ఓం భూః" ముక్కు పట్టుకో "యని ఎవరి ముక్కో కూడదెప్పక పట్టించు నాచార్యుండే కాని దాని విధానప్రయోజనములను దెలుపువాండు లేడు కదా; అవి తెలుపనపుడు ముక్కు పట్టించిన నేమి? చెవి పట్టించిన నేమి? జిజ్ఞాసువులున్నపుడు గురువులకొదువ నేంటికిని లేదు." -ఓమిత్యేకాక్షరంబ్రహ్మ "యన్నది మొదలిడి దీని వినియోగము సాయుజ్యమే యని యాబ్రహ్మశక్తిని మాతృభావములో నుపాసించునపుడు శీఘ్ర వరద యగునని తెలుపుచు" గాయంతంత్రాయతఇతి గాయత్రీ "తన్నుగానము చేయు వారిని గాపాడునది యని నామరూపరహితవస్తువునకు గాయత్రీనామమే యిడి. అయిదువర్ణముల అయిదుమోములను వివిధపరికరములతోంగూడిన పది చేతులును గల స్త్రీరూపమునే కల్పించి తదనంతకల్యాణగుణములంగొన్నిటిని నిత్యస్మర్యములు గానూచించి దానినే యుపాసింపుమని

స్థూలోపాసనమును, ఓం భూర్భువరిత్యాది పీఠములను బ్రహ్మతత్త్వమును బోధించువానిని శ్రే (గాయత్రీ) మంత్రమును శ్రుతినుండి యుద్ధరించి యర్థసహితముగా జపించి మానుషజన్మ వలని ఫలమునొందుమనిరి. ఇది శ్రీవిద్య కాదా? బాలాదుర్గాదిమంత్రముల నుపాసించినవా శ్రీవిద్యోపాసకుఁడా ?

ఆ వేదమాతృపంచముఖములయు నాయమ్మ పదిచేతులందయిన పరికరములయు ప్రాయములను విజ్ఞులవలన నెఱింగికొనునది. గ్రంథబాహుళ్యశంక నిందు వ్రాయనైతి ఆ గాయత్రినే వేదమాత యనిరి. ఆరహస్యార్థములను దెలిసికొన్నపుడు ఆతల్లి సర్వశక్తి బ్రహ్మపదార్థమే యనియుఁదన్ను సేవించువారికి ఇహపరములందావశ్యకములగు నన్ని బ్రసాదించునది యనియు నానందము గలుగక పోదు.

స్థూలోపాసనకై కల్పితమగు మూర్తివిశేషాభిప్రాయములను, సూక్ష్మోపాసనకై మం ద్రష్టలైన ఋషులు పలికిన బీజాక్షరములయర్థములును ఉద్దిష్టదేవతామహిమమునే బోధించు ననతికాలముననే మంత్రమంత్రిమంత్రదేవతల కభిన్నతను మనసుననాటించి సాధకుని జ్ఞా నందమయుని జేయును. మంత్రాక్షరములవంగముల న్యసించుకొనుట యిందులకే. సర్వ నాదరూపాక్షరవస్తువును నాదరూపాక్షరములతోనే అర్థయుతముగా నుపాసించుటే మంత్రో చ్చారణము. కావుననే "మననాత్త్రాయత ఇతి మంత్రః" ఎల్లపుడును అర్థమును దలం కొనుటచే ఆపరవస్తులక్షణములుబోధపడి స్తుతిరూపమై కాపాడునది యని యర్థము. ఇ మంత్రాక్షరముల యర్థము గుప్తముగానుండుట నది తెలియక జపించుట గాడిద గంధపుఁగట్టె మోచినట్లే యని భాస్కరరాయాదులనిరి. కావున బ్రహ్మవస్తునిరంతరధ్యానార్థచింతన లావశ్యకములని శాసనము. ఈ శాసనమునునుసరించి నపుడు, పరోపాసన రహస్యము పట్టువ "అన్నెలలు స్నేహము చేసినచో వీరు వారగుదురు" అహంబ్రహ్మాస్మి - తత్త్వమసీత్యాది మ వాక్యార్థము చక్కఁగా ననుభూతమై జన్మసాఫల్యముంగాంతురనుట. ఉపాసన యనెడి చి కాగ్ర్యసాధనమున జ్ఞానసిద్ధి యనుటయే కదా. మంత్రాక్షరములకు బీజసంజ్ఞ మున్నగు విష ములను విపులీకరింపఁబూనుచో నది యొక గ్రంథమే యగును గాన జిజ్ఞాసువులు విద్వాం లఁజేరి గ్రహించునది.

నడుమ విడిచిన యిల్లాలి తలతొడవుల రహస్యవివరణమించుకంత చదువరుల వినో మునకై యిటఁజేయుదును.

జడమొత్తమే యుపాస్యయు ఉత్థాప్యయునగు కుండలినీప్రతినిధి, కుండలిని ప్రాణా మసాధనమున మూలాధారమునందలి కులకుండమును వీడి స్వాధిష్ఠానాదిభూమికలదా లలాటమధ్యసహస్రారములను జేరునపుడు యోగి జాగరస్వప్నములను మాటి సీమా మూలము దిగువ లలాటమధ్యమునఁగాంచు బిందురూపమే చుక్క. ఇదే చేర్చుక్క ప్రతినిధియే బొట్టు. దీనిని విడిగా నుంచుకొందురు గాని నగలలో పాపటమొదల వ్రేల చంద్రాకారమగు నగతోఁగలిసి దానిక్రింద వ్రేలుచుండవలసినదే. అది మొదలు రాగిడి నైన శిరోభూషణమాల యంతయు నొకప్పుడెపుముగా నుంచినపుడు ఫాలము భూష్య

నుండరాదని పొట్టుంచుకొనుట. అది మొదలు రాగిడి దాఁక ఒక్క చేపనందే యన్ని నగలు నమర్చఁబడి యుండును గాన దీనికిఁ జేపచుక్క యని పేరు. మహాబిందు (రాగిడి) స్థానమునే అధిపతి మర్మస్థానమని యాయుర్వేద శారీరము చెప్పుచున్నది. అదే శిరోమర్మములందుఁ బ్రధానము. శిరమునందెన్ని మర్మములున్నను అధిపతి మర్మము నందభిఘాతమైనచో సద్యః ప్రాణహరము. పంచదశ కళాధిపతియగు చంద్రుని స్థానమదే కావున దాని నధిపతి మర్మమనిరి. యోగి యచ్చటనే యోగవేళ మహాబిందువు ననుభవించును. ఆ ప్రాధాన్యమును బట్టియే దానిని గోష్పద మాత్రశిఖచేఁ గాపాడుకొమ్మనిరి. అది యెఱుంగక యిప్పటివారు కోల్పోవుచున్నారు. కేరళీయులు బ్రహ్మరంధ్ర స్థానమునకే ప్రాధాన్యమిచ్చి నడునెత్తిని శిఖనుబెంచి దాని రక్షించుచుందురు. కాని అధిపతి శబ్ద వాచ్యము శిరఃపశ్చిమభాగ మర్మస్థానమగు రాగిడి యుండు చోటే ఇచ్చటనే పంచదశకళాధిపతి యగు మహాబిందువును దాని క్రిందనే తన్మూలమైన షోడశి యను పేరి పరాకళయు ననుభవింపఁబడును. ఆ పదునేను కళల చంద్రుని ప్రతినిధియే రాగిడి. దాని వెనుక పెద్దనెలవంకయే షోడశకళ. అదే సాదా సరాయను పేరి బ్రహ్మకళ. కావుననే శ్రీవిద్య చంద్రకళా విద్యయను బ్రహ్మ విద్యయని ప్రసిద్ధి.

ఇఁక బిందువు (చేపచుక్క)నకును, మహాబిందువునకును (రాగిడికిని) సంబంధించు చేప నంటి యుండి నగలు నున్నవాని క్రమ వివరణ మేమన:—

అర్ధచంద్రుడు:— అర్ధ చంద్రాకారముగానుండి పాపట మొదట వ్రేలు నగ.

రోధిని:— తమలపాకును బోలిన నగ.

నాదము:— మొగలిరేకును బోలిన నగ.

నాదాంతము:— చేరున కిరువంకల సూర్యచంద్రులను బోలిన జంటనగ.

శక్తి:— పోకచెక్కను బోలిన నగ.

వ్యాపిక:— కోను బిల్ల (త్రికోణ భూషణము.)

సమనా:— వరుసను రెండు సేమంతి పూలు.

ఉన్మనీ:— పెద్ద సేమంతి పూవు.

మహాబిందువు:- రాగిడి యను పెద్దపూవు.

షోడశీ:— దాని క్రింద వెన్నెల వంక.

యోగానుభవములు:—		స్త్రీ శిరోభూషణములు:—
(పరా, పాదా) షోడశీకళ (మహావైసర్గికీ)		వెన్నెలవంక
మహాబిందువు		రాగిడి
ఉన్మనీ		పెద్ద చేమంతిపూవు
సమనా		చిఱు చేమంతి బంటి
వ్యాపినీ		కోనుబిల్ల
శక్తి		పోకచెక్క
నాదాంతము		సూర్యచంద్రులు
నాదము		మొగలిరేకు
బోధిని		తమలపాకు
అర్ధచంద్రుడు		పాపటబొట్టు
బిందువు		చేరుచుక్క (బొట్టు)

ఇవి గాక పాపటబిందులు - పాపట మొదటనుండు అర్ధచంద్రుని స్థానమునుండి చెవుల వెన కకు వ్యాపించియుండు ముత్యాలతోఁ గూడిన చేరులు. ఇవి సహస్రారమునుండి జాల్వా అమృతబిందుజాలప్రతినిధులు. ఈ నగలే సుషుప్త్యాదితుర్యాతీతావస్థాంతము యోగి ననుభవింపఁబడు బింద్వాది మహాబింద్వంతమైన విశేషములు. వీని పైదే షోడశీకళ. ప పాదా మహావైసర్గికీ ప్రథతో నొప్పు బ్రహ్మకళ. దాని ప్రతినిధియే రాగిడిక్రింది వెన్నెలవం

అదే రమాబీజ (శ్రీం) వాచ్యము. కావుననే దీనికి శ్రీవిద్య అనియుఁ జంద్రకళావిద్యయనియు శాస్త్రవ్యవహారము.

ఇట్టి చంద్రకళను నిత్యము నుపాసించు వారలు కావుననే మన పూర్వులు సర్వ శక్తిమంతులై దూరదృష్టి దూరశ్రవణ సర్వ రోగహరణ సర్వవశీకరణ శత్రుస్తంభన క్షోభణ విద్రావణాదులే కాక పరకాయప్రవేశశక్తియును నొంది యుండెడివారు. శ్రీ శంకర భగవత్పాదులు పరకాయ ప్రవేశ శక్తిని ప్రదర్శించిరనుట వారి చరిత్రమున విస్పష్టము. వారి సౌందర్యలహరి యందలి 84వ శ్లోకము 360 దినములు. దినమునకు వేయి సారులు పారాయణము చేయుచు శ్రీ చక్రము నర్చించుచున్నచోఁ బంచదశీమంత్రసిద్ధులకు ఈ శక్తి యలవడును. ఆ గ్రంథమందలి 100 శ్లోకములును 100 మంత్రములే. 100 శక్తులను ప్రసాదించు మహిమగల వీజసంపుటి కలవియే. ఈ రహస్యవివరణము కైవల్యాశ్రమప్రకటితవ్యాఖ్యయందును మైసూరు ప్రభువులు ప్రచురించిన ప్రతియందును అడయార్ దివ్యజ్ఞానసమాజమువారు ప్రకటించిన ఆంగ్ల వ్యాఖ్యాంతమునను నుదోధము కాఁగలదు. అక్కఅపడియు పరిశీలనౌత్సుక్యముతోను అందొకటిని నేను సమర్థించి ఫలమమోఘమని సాక్ష్యమిచ్చుచు శ్రీ శంకర గురువులకుఁ గృతజ్ఞతావందనములు మఱి యొకసారి యర్పించుచున్నాను.

పైని వివరించినటులు శ్రీ భాస్కరరాయరచిత వరివస్యారహస్యవివృతియందలి యోగానుభవస్థానవిశేషములకే యిల్లాలి రౌడవులు ప్రతినిధులై యా విశేషములు నిత్యస్మర్తవ్యములుగా నుండెడివని తేలినది. ఇవి యోగవిశేషములే, ఇది పరాంబికారాధనమేయని తెలినపుడు ఏ స్త్రీనిచూచినను మాతృభావమే యేర్పడునుగదా.

దీనిని బట్టి యాల్మగల సంబంధమెట్టిదో తత్సమావేశమునఁ అన్యోన్యము పొందఁదగు నానందము కేవల మానుషమో బ్రాహ్మమో, యిల్లాలికెట్టి గౌరవస్థానము మన పూర్వులచే నీయఁబడెనో, యోగవిద్య గార్హస్థ్యమందును నెంతగా నాచరితమై యుండెడిదో గ్రహించునది. కావుననే యిల్లాలిని గృహలక్ష్మి యనియు సౌభాగ్యవతియనియు గౌరవించుచుండెడివారు. సౌభాగ్య విద్య యనఁగా మహా త్రిపురసుందరీ పంచదశాక్షరవిద్య.

అందలి ప్రత్యక్షరమునకు అధిష్ఠానదైవమును వాని విశేషార్థములను, దన్మంత్ర ఖండతయమును గ్రమముగాఁ జక్రములందు న్యసించుకొనువిధమును వాని ఫలముల నెఱింగి మనన సహితముగా నాదగత దృష్టితో జపించుట కర్తవ్యము.

సౌభాగ్య లక్ష్మ్యుపాసనమును బోధించు భాగమే సౌందర్యలహరి యందలినలువదియొక శ్లోకముల గ్రంథము. దానికే ఆనందలహరి యను పేరు. దాని వివరణము నాయనువాదమందు సంగ్రహముగను లక్ష్మీధరాది వ్యాఖ్యలందు విపులముగను గాన నగును.

ఇఁక నిత్యము మనము పారాయణము చేయు శ్రీ సూక్తరహస్యమేమి? దాని బఠించు వారలే కాని యది పిండాండాంతర్గత కుండలినీపరాశక్తి సూక్ష్మపరోపాసనానుభవకాండము

యెటింగిన వారఁడు ఆ పాఠము కేవలసంపల్లక్ష్మీరూపస్థూలశక్తిఫలకమే యని పఠ సంతుష్టినొందువారలే కాని పరసాధనమనియు నుపాసనమందు మహర్షులు తామనుభవిం వానిం జూపి యనుగ్రహించిరే యనియు గ్రహించి స్వానుభవమునఁ బందెచ్చికొన్నవారున్ పరాశక్తి సాధకునిచే నుపాసింపఁబడునపుడు యోగి యెట్టి యెట్టి యనుభవములనొం యది యెల్ల ఫలశ్రుతియుతముగా స్పష్టీకరింపఁబడినది. సౌభాగ్యవిద్యాహృదయార్థము దెలిసికొన్నపుడు ఆయనుభవములే శ్రీ సూక్తమున వివృత లనియు స్థిత్యుపకారి స్థూలలక్ష్మీ ఫలప్రదములనియుఁ దెటపడును. నావ్రాసిన శ్రీ సూక్త స్వార్థము శ్రీ మాతృకరుణచే ముద్రితమై వెలువడునే నందుఁగొన్ని విశేషములు గానఁగలవు.

ఇందుఁదుదినేఁడొందు వఱచిన సౌభాగ్యవిద్యాహృదయము చదువపుల వినోదము గాకపోదు.

ఇఁకఁ బ్రకృతమునకు వత్తము.

ఇట్టి పరోపాసనమందుఁ బరిణతుఁడైన మహాపండితుడు, శ్రీ మాతృపరిపూర్ణ పాత్రుఁడునైన పుణ్యాత్ముఁడెవఁడు? మహాకవి శ్రీకాళిదాసుఁడొక్కఁడేయని నాయుహావిశ్వాసము

బాలామర్గాద్యనేకదేవతామంత్రజపక్రమములందు నీ మహాకవి రచించిన ధ్యా శ్లోకములే వలుతావులఁగానవచ్చును. కొన్ని శ్లోకములు మన మహాకవిరచిత శ్లోక ప్రాయములతోనే యితరులవికానఁబడును.

ఈ మహాకవి వ్రాసిన "చిద్గగనచంద్రిక" యను కృతి రఘువంశకావ్యాదిని గన్న మహామంత్రప్రాయమగు "వాగర్థావివసంపృక్తౌ వాగర్థప్రతిపత్తయే। జగతః పితరౌ వం పార్వతీ పరమేశ్వరౌ" అను శ్లోకపు విపుల వ్యాఖ్యయే. అందే తన పూర్ణపరిణత జ్ఞానము బ్రదర్శించినాఁడు. సార్థకాఖ్యమగు నా గ్రంథమున కింతదాఁక వ్యాఖ్యానములు పుట్టకుండుటక గారణమేమి? ఆ ప్రయత్నము కాఱడవింబ్రయాణము సేయుట, ఆకసమున ముగ్గులు వేయు కడలిని దెప్పరేక యీఁదుట వంటిది. ఆయారంభమున కంతవాఁడే కావలయును. వే వేదాంగ వేదాంత బహుశాస్త్రపరిచయ కూలంకషదేవభాషాపాండితులటుంచ నఖండ దేశ పాస నోత్తీర్ణుఁడైన పరమ పుణ్యాత్ముఁడు కావలయును.

పదేండ్ల వెనుక గోదావరిజిల్లా లూటుపల్లి గ్రామవాసులు వైదిక వరివస్యానిష్ఠాతు సర్వతంత్ర రహస్యాభిజ్ఞులు వేదవేదాంగ పారంగతులు శ్రీ ధనదానందనాథాపరదీక్షాభిఖ్యులై బ్ర॥ శ్రీ కద్రా అగ్నిహోత్ర శాస్త్రులు దానికి నడుముకట్టి "దివ్యచకోరిక యను పేర విశ వ్యాఖ్యవ్రాసి కృతార్థులై దేవ నాగర లిపియందు ముద్రింపించి సాధక లోకమున కసాధార కారముంజేసిరి. కాని యీవ్యాఖ్యానమును గాళిదాసునంతవానితోనో శ్రీ శాస్త్రులవారితో కలవ వలసినదే, అగును. అట్టి యుత్తమాధికారివరనోచితమహాగ్రంథవ్యాఖ్యలు తత్ర చిత శ్రుతివాక్య బహుశాస్త్ర తంత్రోద్ధృత విషయములతో నుభయాద్వైతపారిభాషికముల

భూషితములై యుండునపుడు రఘువంశాది కావ్యవ్యాఖ్యలందోలి, సుఖావగాహయోగ్యములై యెట్లుండును? శ్రీ శాస్త్రిగారిని ప్రార్థించి మాతాపునకు శ్రావించుకొని క్రమపాఠముగా వింటిమి గాని మఱినాలుగు సారులైన శుశ్రూష చేయక పూర్తిగా నెత్తికెక్కదనిపించినది.

శ్రీవారే తెనుఁగున ఁగ్లిష్టవిషయ వివరణములతోఁ బ్రకటించి లోకమును సంతుష్టిపఱచు ఉగాక మహాకవి యమేయ ప్రతిభ లోకమునకు వెల్లడింపరుగాక యని కోరుచున్నాము.

శ్రీకాళిదాసుఁడు శాక్తాద్వైతమున నెన్నియో కృతులు వ్రాసియుండును. గాని లోకమునకు శ్రీమాత ప్రసాదించిన వానిలో ముఖ్యములు శ్రీదేవీపంచస్తవి మధ్యమాధికారులకును, చిద్గగనచంద్రిక యుత్తమాధికారులకును జాలును.

అస్మాదృశులకీ పంచస్తవియే కొన్నిచోటుల మెదఁబడిన యుమ్మెత్తకాయ. నిజముగా నేను దీని యనువక్తగా బయలుదేరుట పరమసాహసము. "సహసావిదధీతనక్రియా" మను భారవిమాట నీ వెఱుఁగనిదికాదే. ఎందులకీ తెగువ యందురేమో? పూనుకొని యొకతెంపరిదిగి నపుడే పండితులు తద్విద్యాసంపన్నులు నిజనిశితసూక్ష్మబుద్ధులందుఁ జొనిపి సవిమర్శముగా దోషములను జూపుదురు. ఈ తెంపరియు రెండవకూర్పున దిద్దుకొనఁగలఁడు. వీని యుపాధి పడినను దరువాతి సామయికులలో నొకవిద్వత్కవి సమగ్ర నిర్దుష్టానువాదమును జేసి జగదుపకారి కాఁగలఁడు. ఇటులెన్ని యుద్గ్రంథములకో యసమగ్రవ్యాఖ్యానువాదాదులు పుట్టుటయు, వానినిబట్టి నిర్దుష్టానువాదాదులు బయలుదేరుటయుఁ గానలేదా? ఇదియే నాతెంపునకుఁ గతము.

1. ఈపంచస్తవములందుఁ దొలిది. లఘుస్తవము. అనఁగా ఁజిన్నది - చతురమైనది, మనోహరమైనది. యను నర్థములున్నను. మంత్రశాస్త్రమహాసౌధమునకుఁ బూనాదిదాల్లగు బాలామంత్ర బీజములను మూటిని వేర్వేఱుగను సముదాయముగను నుపాసించు విధముదెలిపి లఘుతరజ్యోత్స్నాఘుమిదియేయని నొక్కిచెప్పుచు సగుణస్థూలోపాసనయందుఁ జాతుర్వర్ణ్యోచిత నివేదనద్రవ్యములను సూచించి దేవిసర్వప్రద క్షిప్రవరద యనుటయేగాక, మహాకవియయ్యు దన యందు లాఘవమునారోపించికొన్నందున నిది లఘుస్తవము.

2. చర్చాస్తవము. చర్చా – పలికినదేపలుకుట. లఘుస్తవమునఁగల ప్రధానవిషయములనే మఱల నుద్ఘాటించి హితముచర్చించుట లోకానుగ్రహదీక్షల గుణముగాఁ జేసినదిగాన నిది చర్చాస్తవము.

3. ఘటస్తవము. మనమహాకవి శరన్నవరాత్రాది దీక్షాకాలములందొకదాన దుర్గాప్రతినిధిగా నుంచుకొన్న ఘటముసన్నిధినుండి తాఁజేసిన స్తవముగాఁదోఁచును. ఇందుఁ బ్రథమశ్లోకమున మహిషమర్దన మహిమయుతస్తవమునే చేయుటయు మహాకాళీ, మహాలక్ష్మీ, మహాసరస్వతీ స్వరూపిణివి నీవేయని ప్రతిపాదించుటయుఁ జూడనిది ఘటస్తవమనఁదగియున్నది.

4. అంబాస్తవము. శ్రీదేవియందు మాతృభావముంచి తనయందు, బాలత్వమునారోపించుకొని చేసిన యీ స్తవమందలి 32 పద్యములలోఁ బదునైదింట "అంబ"యని సంబోధించుటయ కాక పరోపాసనా సౌధసోపానముల కెగఁబ్రాకఁ జొచ్చెఁగాన నిది యంబాస్తవము.

౫. సకలజననీస్తవము. "శ్రీగురుః సర్వకారణభూతాశక్తిః" అను వేదశిఖావాక్యముచేఁ బ్రతిపాదింపఁబడిన సకలాండచరాచరసృష్టిహేతుభూతయై సర్వగతయై సర్వాంతర్యామినియై సర్వస్వరూపిణియైన పరాశక్తికిని సచ్చిదానందస్వరూప పరమశివునకును నభిన్నత స్థాపించుచుఁ బరోపాసనావిశేషములందుఁ దనయనుభవములను బూర్ణముగాఁ దెలిపి "సకలజనని" విశ్వజనని "త్రివలయతను" మున్నగు పదములతో సంబోధించుచు నీవుకానిదితరము లేదని నొక్కిచెప్పుటచేనిది సకలజననీస్తవమను పేరఁబరఁగును.

ఎన్ని శాక్తగ్రంథములు చదివినను వరివస్యానుభవములను ఉద్దేశమున కనుసరణమైన యుపాసనయందలి విశేషానుభవములను అరటిపండొలిచి చేతఁబెట్టినట్లుచూపి చెప్పినవాఁడులేఁడు. వానిని హృద్గతముచేసికొని తన తరువాతి వారును దన్ననుసరించి ఇహమున సకలభోగములందని పరానందానుభవముతోఁ బరశివపదము నొందవలయుననెడి లోకానుగ్రహదీక్ష యితనిదే. ఇట్టి లోకానుగ్రహమెన్నిటనో కందుముగాని ఇంతయో అంతయోగుప్తమే. మన మహాకవియో గోపనమన్నది మాని స్వానుభవములను వెల్లడించినపుడే లోకోపకారియై దేవ్యనుగ్రహపాత్రుఁడు నౌదునను నిరుకుగల వాఁడుగాఁ దోఁచును.

మఱియు మహాకవి తనకభీష్టమై యర్థించునది సకలజనని శ్యామలతేజస్సేయని పలుతావు లననుటయకాక యంతిమ పద్యమందును దానినే యర్థించుటచూడఁదన పేరినిబట్టియు "కలౌ కాళీ" యను తంత్రోక్తిచేతను విశేషించి దక్షిణకాళ్యుపాసకుఁడు కావలయును, లేదా, శ్యామలోపాసనము దేవ్యుపాసన సిద్ధికి సాధనముగా మున్ను కర్తవ్యమను నిత్యాషోడశికార్ణవోక్తినిబట్టియుఁ బల తావులఁజేసి యుండును. మఱియు దాఁదొలుత నెత్తుకొన్న బాలాత్రిపురసుందరీధ్యానశ్లోకములందుఁగొన్నిట శ్యామవర్ణగాఁగానిపించుటచేతను నట్లు శ్యామతేజస్సు నభినుతించియుండును.

అభిమతవస్తువది కావచ్చునుగాని బాలామంత్రబీజములతోనే స్తవారంభముచేసియు, మాయాబీజమునకును ప్రాశస్త్యమిచ్చియు సర్వబీజశక్తియు వానియందే యంతర్భూతమను రహస్యమును సూచించుటఁజూడ, బాలామంత్రము షోడశీభేదమని తక్కినవానివిడిచినట్లును దోఁచును. బాలామంత్ర వ్యాఖ్యను దెలిసికొన్నపుడిది విశదము కాఁగలదు.

కీ॥ శే॥ పండిత దిగ్గజములు, శ్రీ విద్యోపాసనయందలి లోఁతులెఱిగినఁ వారును వయోవృద్ధులునైన బ్రహ్మశ్రీ ఆదిభట్ల నారాయణ దాసులు, మహోపాధ్యాయ, తాతాసుబ్బరాయశాస్త్రులును బ్రసంగవశమున నొకప్పుడు నాయనా! క్రమోపాసితమగునేని బాలావిద్యయొక్కటి చాలదా? యనిరి. అమ్మాట మహాకవి పంచస్తవి చదివినపుడు నచ్చినది. అందే యీతఁడు త్రిపురసుందరీమహిమను నోపినంతగా నుతించెను. పలుసారులు త్రిపురసుందరీ పర్యాయముల దొరలించుటయు, ఆ మూలచూడము సమయాచారరహస్యముల ననుభవములను వెల్లడించుటయు, విప్రోచితనివేదనద్రవ్యము పాలేయని శాసించుటచేతను, నీ విప్రసత్తముఁడు, మనదేశమునఁ గ్రమముగానగు బాలాపంచదశీషోడశీక్రమమున మెట్టెక్కిన వీరసమయాచారియే గాని లోకులు కొందరనుకొనునట్లు వేదనిందితాచారముల పొంతఁబోయినవాఁడుకాఁడని స్పష్టము.

ఔరా! ఎంతధీరత! ఎంతస్వాతంత్ర్యము! ఎంతపటిమ! ఎంతయౌచిత్యము! ఎంతమార్దవము! ఎంతమాధుర్యము! ఎంతచదివినను దనివితీరదు కదా!

విద్యయను పేరఁబిలువఁదగినదెల్లఁ గాళిదాసునకుఁ గరగతమని యాతనికావ్యములను జదివిన వారలకెల్లఁదెల్లము. తన ప్రతికావ్యమందును శివశక్తిసమారాధనము తొలుతనో నడుమనో కొసనో ప్రకటముగానో గుప్తముగానో చేసియే యున్నాడు.

ఆత్మానాత్మవస్తుజ్ఞానమెంత గల్గినను సకలాంతర్గత బ్రహ్మవస్తువు క్రమోపాసితమగునపుడే త్రిపాద్విశిష్టభగవదనుగ్రహముగలిగి జీవుఁడు ముక్తుఁడగుట శ్రద్ధాచరితోపాసనచేతనేయని శ్రీగీతాచార్యులబోధ యాఱవ యధ్యాయమున స్పష్టీకరించెను.

ఆ పరవస్తువు చిననాటినుండి మాతృభావముతో వరివసింపఁబడినపుడే శీఘ్రసిద్ధిప్రదమను నిశ్చయమునకువచ్చిన మహర్షులు శ్రుతిసమ్మత వేదమాతృపాసననే యుపనయనకాలమునందే కలిపిరి. మఱియు పెద్దలనేకులు ప్రకట గాయత్రిని గుప్తగాయత్రియగు బాలామంత్రముతో సంపుటితముచేసి జపించుట యేనెఱుంగుదును.

మన మహాకవి, యింపు సత్కవితాప్తి, సంపత్సిద్ధి, స్వరూపజ్ఞానము, సర్వవశీకరణము, సామ్రాజ్యసిద్ధి, ఆపన్నివారణము, యశఃప్రాప్తి, వ్యాధినివృత్తి, మృత్యుంజయము, దారిద్ర్యహరణము, జగద్గురుత్వాప్తి, తుదకు శివైక్యాప్తి యను ఫలములందుటకై చూపిన ధ్యానమార్గవిశేషములు తదనుభవములు, సమయాచారులకెంత యుద్బోధకములో యెంతయుపకారకములో వ్రాయ నాతరముకాదు. ఆస్తిక శిఖామణులు చదివి గురుశుశ్రూషయొనర్చి, యాచరించి ఫలానుభూతి భాగ్యము నందవలసినదే.

ఇంకను దేవీపారమ్యము నుగ్గడించునపుడు, "శ్రీగురుఃసర్వకారణభూతాశక్తిః" యను మాటను బ్రతిపాదించునపుడు, కుండలిన్యుపాసనానుభవములను సువ్యక్తీకరించునపుడు, "శివోహం, తత్త్వమసీత్యాది" మహావాక్యబోధక వాక్కులనునపుడు, భక్తితీవ్రతాలక్షణములను బలుకునపుడు, సానుతాపప్రార్థనములు చలుపునపుడు, "సోహం సాహ"మను నైక్యభావము నుగ్గడించునపుడు శివశక్త్యభేదముంజెప్పునపుడు జగదంబికఁ దనవు చూపునపుడు నిరాడంబరోపాసకుఁడు — "మహాకవీ! నాయనా! కాళిదాసుఁడా! ఇంతవాఁడవుగావుననే, జగన్మాతచే "త్వమేవాహ" మని ముచ్చిముమ్మాఁఅనిపించుకొన్న ధన్యుఁడవు. నీవున్నావు. ముందుగా నీదర్శన మిమ్మని ప్రార్థింపకుండునా?

వేయునేల? ఉపాసనారహస్యానుభవముల ననుగ్రహముతో లేఁతమాటలతో లోకమున కందిచ్చిన యాతఁడే జగద్గురుఁడని మఱియొకసారి మ్రొక్కి—

ఈ నీకృతికైన నాయాంధ్రానువాదకృతిని, నన్ను సకలజననీ పాదపద్మములందుఁదన కృపాదృష్టిద్వారమున హస్తమస్తకసంయోగశక్తిపాతమూలమునఁబట్టించిన తపోనిధి శ్రీ శ్రీ విద్యానందనాథగురుచరణముల సమర్పింప ననుజ్ఞ యిచ్చి, వాగర్థరూపముగా శాశ్వతుఁడవైననీ

వీకృతిసమర్పణోత్సవ వేళ సాన్నిధ్యమిచ్చి, నన్నాశీర్వదింపుమని ప్రార్థించుచు—కడునిష్ఠనై నాకున్నడింజదువ విసివించిన నను మన్నింపఁజదువపులను వేఁడుచు—

నా సౌందర్యలహర్యనువాదమున కభిప్రాయములిచ్చిన శ్రీ శ్రీ శ్రీజగద్గురు కళ్యాణానంద భారతీమాంతాచార్య మహాస్వాములకును, ప్రణవతత్త్వాచార్యేత్యాది ద్వాదశబిరుద భూషితు శ్రీమాన్ ముడుంబై వేంకటాచార్యులవారికిని, ఉభయభాషా పారంగతులు, శ్రీ విజయనగర మహారాజ సంస్కృతకళాశాలా పండితులునగు బ్రి. శ్రీ. ఆకుండి వేంకటశాస్త్రిగారికిని—

"అమ్మతో ముచ్చట"లను నాపద్యత్రిశతికిఁబీఠిక వ్రాయుటయేకాక నాస్థాలిత్యములఁ జూపిమేలుచేసిన, అభినవతిక్కన, సాహిత్యస్థాపకాచార్యేత్యాది బిరుద విరాజమానులును, బహు గ్రంథకర్తలునగు నెల్లూరు వాస్తవ్యులు బ్రహ్మశ్రీ దుర్భాసుబ్రహ్మణ్యశర్మగారికిని—

ఈ నా పంచస్తవ్యనువాదముననుశీలించి యభిప్రాయములిచ్చిన (1) గుంటూరు వాసు సౌందర్యలహర్యనువాద శ్రీ కృష్ణతులాభారాద్యనేక గ్రంధకర్తలునగు బ్రహ్మశ్రీ మద్దూరి సా బయ్యకవిగారికిని—(2) నెల్లూరుజిల్లా ముత్తుకూరు హైస్కూల్ ప్రధాన పండితులును, విబుధ ఘోషణ గురుబ్రహ్మస్తవేత్యాద్యనేకకృతికర్తలును, ఉభయ కవితాప్రవీణ, సాహిత్యవిశారద, వైద్యరత్నేత్యాది బిరుదాలంకారులగు బ్రహ్మశ్రీ ఆకిలి శ్రీరామశర్మగారికిని నా కృతజ్ఞ వందనములర్పించుటయేకాక—

ఇచ్ఛాపురోన్నత పాఠశాలా ప్రధానపండితులును విద్వాన్, వైద్యవిద్వాన్ పట్టభద్రులును, సరసకవితాధౌరేయులై రఘు చరితేత్యాది కృతికర్తలగు శ్రీ. చి॥ కట్టి వెంకటసుబ్బరాయశాస్త్రి గారికి నానిరంతర శుభాశాసనముల నిడుచున్నాను.

మఱియు, నాగ్రంథరచనప్రయత్నములందెల్ల వలయు గ్రంథసామగ్రినిడి గౌరవించి నాకుందోడుపడినట్టియు, కులక్రమాగత శ్రీమాతృసేవా దీక్షితులును, అరసవల్లి గ్రామవాస్తవ్యులును, తత్రస్థ శ్రీసూర్యనారాయణ దేవాలయ ధర్మకర్తలునైన, శ్రీ॥ టి॥ ఇప్పిలి వేంకటరామశర్మగారికి నానిరంతర మంగళాశాసనముల నిడుచున్నాడను.

తద్విద్యాసంపన్నులగు పండితసామాజికులు నానెరసులను జూపి మేలొనర్చినచోఁ గృతజ్ఞుఁడనై ముందుకూర్పున సవరించుకొందును.

—* పుణ్యాత్ములగు చదువరులకు విజ్ఞప్తి. *—

ఉదారమతులగు దన్యులు ప్రచురించిన నా "బాలాంబికాశతకము, సౌందరలహర్యనువాదము" భక్తులకుచితముగానే యందీయఁగల్గితిని. వాని ప్రతులు నిండుకొన్నవి. గాన పుణ్యాత్ములెవరేని వానిఁబునర్ముద్రణముచేయించి నిరపేక్షతో భక్తులకిచ్చి భగవతీకృప నార్జింపఁబూని నపుడు వందనములతో వారికిఁబునర్ముద్రణాధికారమునిచ్చెదను.

శ్రీశర్మద్య వైద్యశాల
శ్రీకాకుళము.
తే 1-9-1951ది

ఇట్లు, భక్తపాదరేణువు,
శ్రీ శ్రీయానందనాథాపరనాముఁడు
ఈశ్వర సత్యనారాయణశర్మ.

శ్రీ సౌభాగ్యవిద్యాహృదయము

ఓం. స్తుమః పుంవత్కారం కించిదరుణం తడిదీమయం
కలాపంచదశారబ్ధం కమనీయం పరం మహః
తన్మహః పరమం నౌమి కృత్యైః పంచభిరంకితం
అశేషవిశ్వభేదాత్మపూర్ణానందాత్మకం శివం
త్రిధా విభక్తం యద్వస్తు స్తోతృస్తుత్యస్తుతిక్రమాత్
ఏకస్మై మహసే తస్మై నమః సకలచక్షుషే
స్మరామి తాం పరాం వాచం పశ్యంత్యాదిక్రమాశ్రియాం
నానావిధమహాకారరసానుభవకారణాం
దేశకాలపదార్థాత్మా యద్యద్వస్తు యథా యథా
తత్తద్రూపేణ యా భాతి తాం శ్రయేహం విభోః కలాం
మూలాదిబిలపర్యంతం మహాత్రిపురసుందరీం
యాతనుస్తే తటిత్ప్రఖ్యా తాం భజే భవనాశినీం
యోనౌ కనకపుంజాభం హృది విద్యుచ్చయోజ్జ్వలం
ఆజ్ఞాయాం చంద్రసంకాశం మహస్తవ మహేశ్వరి
ప్రస్నుతామృతరత్నౌఘసంతర్పితచరాచరాం
భవాని భవశాంత్యై త్వాం భావయామ్యమృతేశ్వరి
వర్ణః కలా పదం తత్త్వం మంత్రో భువనమేవ చ
ఇత్యధ్వషట్కం దేవేశి భాతి త్వయి చిదాత్మని
అనాశ్రితాదికాలాగ్నిరుద్రాంతం చిత్రమద్భుతం
ఉన్మీలయసి మాతస్త్వం ప్రకాశవపుషి త్వయి
యదిదం భాసతే దేవి నామరూపక్రియాత్మకం
ప్రకాశవపుషస్తత్తత్సర్వం నాతిశరిష్యతి
నేత్రాదిజాలకోపాంతే హృత్పాదాసనలీలయా
వారం వారం త్వయా దేవి రూపాదిమధు సేవ్యతే
సంవిద్దేవ్యః సమాక్రమ్య విషయానమృతాసవం
యోగినాం ప్రేషయంత్యార్యే త్వత్పూజార్థం హి సర్వదా
సౌభాగ్యహృదయం గుహ్యం శివానందేన యోగినా
సమారాధనపూర్త్యర్థం స్తుతం సకలకామదం॥.

— * —

నెల్లూరుజిల్లా ముత్తుకూరు హైస్కూల్ ప్రధానపండితులును
విజయఘోషణ గురుబ్రహ్మాస్త్రవేత్ర్యాది బహుగ్రంథ
కర్తలును ఉభయకవితాప్రవీణ వైద్యరత్న
విశారదేత్యాది బిరుదాంకితులును అగు
బ్రహ్మశ్రీ ఆకిలి శ్రీరామశర్మగారి

అనుశీలనము

ఉ॥ ప్రాయము వ్రాలియున్ గవనబంధము వ్రాలని బంధురోక్తిసు
శ్రీ యెసలారఁదెన్గొనరిచెన్ స్తవపంచక మల్ల కాళిదా
సీయము నే యశస్వి, బుధశేఖరుఁగొల్చెద నట్టి సత్యనా
రాయణ శర్మ, దీక్షితమహాశయు నీశ్వరవంశపావనున్.

శ్రీశర్మగారు పంపిన దేవీపంచస్తవిని ఆమూలచూడము తిలకించితిని. అందలి కవితా స్వారస్యసారస్యముల నారఁగ్రోలి పులకించితిని.

బాల్యమాది కవితాపథపథికులై నిశ్శంకకీర్తిఘంటాపథరథికులైనట్టి వీరిరచనలకును ఒరుల సమ్మతులు గావలయునో!

అయినను నాకుఁదోఁచినవి యొండు రెండు పాఠకులకు మనవి చేయుచున్నాను. వీరి యనువాదము శ్రీనాథభట్టు నుడివినట్లు "అశేషమనీషి హృదయంగమంబుగా, శబ్దంబనుసరించియు నభిప్రాయంబు గుఱించియు, రసంబు పోషించియు, అనౌచిత్యంబు పరిహరించియు, మాతృకానుసారిగా"నున్నదని ముమ్మాటికి నానమ్మకము.

నిజముగా వేఱుబాస నున్నదానిని మాఱుబాసకు సంతరించుచో, ఉన్నదున్నట్లు — అక్షరాక్షరమనువదించిన రుచింపదనుట సర్వవిదితమే గదా! అందును బద్యబద్ధమగునేని, యథామాతృకానువాదము బొత్తుగ నింపిలదు. ఒక బాసలోని నుడికారము మఱియొక బాసకు అందగింపదు. అట్టియెడ"మక్కికి మక్కి"యెట్లు పొందుపడఁగలదు?

పైని జెప్పిన శ్రీనాథుని పలుకుబడిని - వీరి గ్రంథమున శబ్దంబనుసరించిన వట్లు, అభిప్రాయంబు గుఱించిన చోటులు, రసంబు పోషించిన యెడలు, నీరసంబు త్యజించిన కడలు, దలస్పర్శముగఁజూపినచో నీగ్రంథప్రాశస్త్యమెట్టిదో తెలియఁగలదు చూడుఁడు.

"ఐంద్రస్యేవ శరాసనస్య దధతీ మధ్యేలలాటం ప్రభాం
శౌక్లీం కాంతి మనుష్ణగోరివ శిరస్యాతన్వతీ సర్వతః
ఏషాసౌ త్రిపురా ....

సీ॥ ఐం ద్రమైన ధనుస్సునందలి ప్రభఁబోలి
పలయు నేయఘ పాలమధ్యమందు;
శాక్లిందువిశదతేజస్సమద్యుతుల నే
యమ్మ పైకొనునొ శిరమ్మునందు,
ఏమె సౌరప్రభ కెనయైన దీప్తుల
నెలయించుఁదా నిల్చి హృదయమందు;"

పైశ్లోకపుటనువాదము క్రింది సీసపద్యము. ఇందు బాలామంత్రబీజములు పాదానుక్రమ మొదటి పాదమున మొదటిదియు, రెండవపాదమున రెండవదియు, మూడవ దాన మూడ మూలమున అనుబద్ధమై యున్నవి. వీరి యనువాదములో ముఖ్యమగు నీక్రమము కడు రముగ ననుసంధింపఁబడినది. ద్వితీయమగు క్లీం బీజము చెప్పుటలో మూలకా ద్వితీయాంతమగు కాంతికి విశేషణముగ స్త్రీలింగమున శాక్లీం అనిసులభముగ దాఁటుకొన్న అది తెలుంగునకు మార్చుటలోని కష్టము గుర్తించి వీరు భంగ్యంతరముగ "శాక్లిందు సమాసగతము చేసి క్లీం అను బిందుసహితరూపమును జాల యుపజ్ఞతతోఁ బ్రయోగించియున్న మఱియు మూలమున సౌః అను బీజము పూర్ణరూపమునఁ బ్రదర్శింపఁబడలేదు. వీరో "సౌరప్రభ" యనుచోట సొపక్కొక్కటి రేఫచే సౌః అను విసర్గసహితరూపమును చూలను సమర్థముగ సూచించియున్నారు. ఇది శబ్దంబనుసరించుటకు ఉదాహరణైకదేశము.

2. "దృష్ట్వా సంభ్రమకారి వస్తు సహసా ఐఐ ఇతి వ్యాహృతం
యేనాకూతవశాదపీహ వరదే బిందుం వినాప్యక్షరం"

ఉ॥ భీయుతినో తలంపుననొ వింతనొ మానవుఁడెవ్వఁడేని ఐ
ఐ యని బిందువున్విడిచి యన్న"

పైశ్లోకమున సంభ్రమకారి వస్తువును జూచి ఐఐ యని పల్కుట చెప్పఁబడినది. వాదమున సంభ్రమకారి యను పదమునందలి యభిప్రాయమును గైకొని భీతియు—తలం వింతయను తద్గర్భితములగు మూఁడు భావనలు వీరిచే నూహింపఁబడి వివరింపఁబడినవి. యను పలువరింత సంభ్రమకారివస్తుదర్శనముననే కలుగును. సంతోషకారివస్తుదర్శనమున దుఃఖకారివస్తుదర్శనమునను, "అహా — అక్కట"లు బయలుదేరును. కావుననే వీరు తలంపు – వింత – అను సంభ్రమాంతర్భూతములనే వాడి లోకజ్ఞతతోఁబాటు అభిప్రాయ గుఱించుటకుఁగొండొక తారకాణ వెలయించిరి.

3. "ఏతం కిన్ను దృశా పిబామ్యుత విశామ్యస్యాంగమంగైర్నిజైః
కిం వాముం నిగరామ్యనేన సహసా కిం వైకతామాశ్రయే."
"కనులం జుఱ్ఱుదునా, కవుంగిటను బిగ్గంజేర్తునా బల్మిఁదా
ర్కొననా, యొక్కట నెత్తి పట్టుకొననా, కొంకేల ?"

పైశ్లోకానువాదము పరమాద్భుతము "దృశా పిబామి"అనుటకు — కనులం బిబ్బుదునా యని యనుట అద్భుతరసాహసము, కనులంద్రావుదునా ప్రభృత్యనువాదము జఘన్యము."విశామ్య స్యాంగమంగైర్నిజైః" అనుటకు – కవుంగిటను బిగ్గంజేర్తునా — అని యనువదించుట లలిత శృంగారరచనకు మచ్చు తునుక "కిం వాహుం విగరామి"అనుటకు – బల్కఁదార్కొననా – అని యనుట స్త్రీవాంఛకనుకూలము. మూలమునకు మెఱుఁగు దిద్దుటయును. "కింవైకతామాశ్రయే" అను మూలములోని "అంగైర్నిజైరస్యాంగమురవిశామి"అని యనుటపుఁబునరుక్తముగాఁదోఁచు చున్నది. దానిని"ఒక్కట'నెత్తి పట్టుకొనన" యని తెలిఁగించుట స్త్రీల యుత్తరభావావేగమునకు అనుకూలముగను మూలపునరుక్తిని సరి దిద్దు నదిగ నున్నది. పైని"కొంకేల"యను కొసరు (అమూలకమయ్యు)స్త్రీసాహసమును ఘంటాఘోషమునఁదెలుపుట చేయునదిగా నుండి కాముకుల హృదయంపుఁగ్రిమపరిణామవృష్టతలఁదెల్పునదిగా మకుటప్రాయముగ నున్నది. రసంబు పోషించుట యన నిట్టిదే కదా!

4. "అజానంతో యాంతి క్షయమవశమన్యోన్యకలహై
రమీ మాయా గ్రంథౌ తవ పరిలుఠంతః సమయినః"

"మాయాగ్రంథిని చిక్కు విప్పుకొను సామర్థ్యంబు లేకజ్ఞులై
హేయాన్యోన్యవివాదులై సమయులే యేఁజెల్లఁగోల్పోదురో తాయీ!"

పైశ్లోకమునకు, "నీమాయాగ్రంథిభేదనమెఱుఁగక పరస్పరము కలహించుకొని సమయాచారులు నశించుచున్నారు". అను నర్థము మాత్రమే యేర్పడుచున్నది. అనువాదమున'సమయులే కోల్పోదురు'అని విశేషించి 'సమయినః' అనుదానికి ఏవార్థము చేర్చి "కొంత సంగతిసందర్భము లెఱిఁగి యామార్గమునందె సంచరించు సమయాచారులే తెలియరనఁగా ఇతరుల విషయము చెప్పవలయునా"యనునర్థముతోఁచి మూలమునఁగన్పడు ననౌచిత్యము పరిహరింపఁబడినది ఇట్లే పెక్కుచోట్ల సూక్ష్మేక్షికతోఁగనుఁగొను వారికి అను వాదమునందలి మెలఁకువలు మెఱుఁగులు కనుదగులఁగలవు. ఇట్టి విశేషములతోఁగూడియు నీయనువాదము మాతృకానుసారిగ నన్యూనాతిరిక్తముగ. రసపుష్టముగ నున్నది.

5. "దగ్ధం యదా మదనమేక మనేకధా తే
ముగ్ధః కటాక్షవిధిరంకురయాంచకార.
ధత్తే తదాప్రభృతి దేవి లలాటనేత్రం
సత్యం హ్రియైవ ముకుళీకృతమిందుమౌళేః॥"

"కాలిపోయిన మదను నొక్కనినె నీదు
కల్కిక్రేఁగన్నసేకులు గాఁగ మొల్వఁ
జేసినది గోల. నెలతాల్పు సిగ్గునఁదన
నెన్నొసటి యగ్గికన్మూసికొన్నవాఁడు."

పైశ్లోకానువాదము పీసమంతయు వాసి వోక అచ్చు గుద్దినట్లు ప్రత్యంతరముఁ...ంట
చక్కని మాతృకానుసారిరచనయో చూడుఁడు.

మాతృకానుసారియను కొందొక గటిబిటి వ్రాఁతవలెఁగాక అర్థవ్యక్తికన్న... పదబంధములోఁదెనుగుఁదనంపుటందంపుఁబొందికలతో నొప్పు నిట్టి రచనలే కాళ్ల... వెలరారఁగలవు అశేషమనీషిహృదయంగమములన నిట్టివే. వీరు తమ పీఠికయందుఁగాళి... ఆతని రచనలఁబట్టి యూహించిన సద్గుణసంపత్తి సర్వస్వము వీరి యందును వీరిరచనలం... గమగొనఁగల్గినాఁడను.

వీరి మున్నుడిపరికింపఁగా - వీరు దేవీపారమ్యమును దెల్పుటయందును "శ్రీగురు... కారణభూతా శక్తిః" అను విషయముఁబ్రతిపాదించు నపుడు, కుండలిన్యుపాసనా... వ్యక్తీకరించుపట్ల, "శివోహం - తత్త్వమసీత్యాది వాక్కులు నుడుపుటందును, నైచ్యానుసం... చేయునప్పుడును, భక్తివైరాగ్యతీవ్రతల నుగ్గడించునెడను సోహం, సాహమ్మను నైక్య... వెలార్చునపుడును, సానుతాపప్రార్థనమున, శివశక్త్యభేదము తెల్పుచోట, జగదంబకరు... చూపునెడను నిరాడంబరయథార్థోపాసకులుగా, పాదుకాంతదీక్షాదక్షులుగా శక్తిపాతప్రసాద... ద్దిధర్షువులుగా వామనోనేత్రమునకు గోచరించుచున్నారు.

వీరి పీఠకలోని వాక్యములతోనే వీరినుగ్గడించుట అంతకన్న నెఱి గల్గువల్కులు ప... గుటివడనందునసే. ఇట్టిసేఁతలే, "స్వకీయాంబువులచే సలిలనిధికి సౌహిత్యమును గూర్చు... యని పెద్దలు పేర్కొనిరి.

మఱియు వీరు స్వతంత్రముగ నచ్చతెనుఁగుపదముల సమాసములు రచనలందు వా... వాడియున్నాడు. ఇందు వీరి మార్గమన్యదుర్లభము.' మెచ్చుచెట్లు, గొబగీములు, అజ్జతమ్మిక... జిడ్డుకార్చిఁడు, పూగుడులు, చవివాఁకలు' మున్నగు సమాసములు సంస్కృతసమాస... సరియగు ననువాదములై స్వోపజ్ఞములై వినువారి మదుల ముదము గుదిగొనఁజేయుచున్న... 'సరివదవటోరశర్మసువ' మున్నగు సంస్కృతసమాసములును అనువాదములని తో... సొంతములవలెనే తోషముంగూర్చుచున్నవి.

వీరి మున్నుడిలో నెన్నియో అమూల్యములగు విషయములు తెల్పి యున్నారు. అ... వరికొత్త విషయములును గలవు. శ్రీల తలతొడవుల విషయమై వీరు తెల్పిన యద్భుత... విషయము ఎల్లరకును స్మర్తవ్యమును మంతవ్యమునునై యున్నదనుట నిశ్చయము. ముఖ్య... యందు సూచనాప్రాయముగఁదడవిన — గాయత్రీ పంచముఖదశకరరహస్యము, మంత్ర... రహస్యము — శ్రీసూక్తరహస్యార్థము, లోనగు విషయములు సవిమర్శముగఁద్వరలో లో... వకుఁబ్రసాదించి భౌతికవాదాంధీభూతమైన యీ లోకమునకు ఆస్తిక్యతాలోకము నొ... యనుగ్రహింపఁగలరని వేఁడువాఁడను.

ముత్తుకూరు
నెల్లూరుజిల్లా
18-8-51

ఇట్లు,
ఆకిలి శ్రీరామశ...

ంటూరునివాసులును, శ్రీకృష్ణతులాభారాద్యనేక యక్షగాన ప్రబంధ
రచయితలును, శ్రీ సౌందర్యలహర్యనువక్తలునగు బ్రహ్మశ్రీ
మద్దూరి సాంబయ్యకవిగారి యభిప్రాయము.

శ్రీమత్పరమేశ్వర్యైనమః

ఉత్పలమాల

శ్రీయుత! ఈశ్వరాన్వయ సరిత్పతిపార్వణసోమ! సత్యనా
రాయణశర్మ నామ! త్రిపురాపద పంకజభృంగ! బ్రహ్మవి
ద్యాయతనాంతరంగ! కవితానవ తామరసార్చితాంబికా!
నా యభివాదముల్గొని యనంతర మీయది చిత్తగింపుమీ:
నాయెడ నెంతయేని కరుణాదమరంపిన పూజ్యకాళిదా
సీయ పరాంబికాస్తుతికిఁ జేసిన మీ యనువాదపద్యముల్
నాయెడ కింత యంత యనరాని ప్రమోదముఁ గూర్చె; మూలమం
దేయది నేవిశేషము లవెట్టివి రాజిలు శైలిలోన, నే
రీయఁ దనంబు పోల్చ నవి తీరిచి దిద్దిన యట్లు సర్వమున్
మీయనువాదపద్యముల నిద్దపుటద్దములోపలం బ్రతి
చ్ఛాయ విధానఁ గన్పడెడి; సత్కవిమండన! మేలు మేల్భళీ!
మాయురె! యంచుఁ బండితసమాజము నిన్ను నుతించు; నైననే
నీయది నీదు శక్తి యని యెంచ; మదేమన నాపరాంబయే
నీయెదఁ దా వసించి, రమణీయతరాక్షరరూపమంది, నీ
వ్రాయుమటన్న వ్రాసితివి; వాస్తవ; మాయమ కూర్మి బిడ్డవై
రేయివగల్లఁ దత్పద జలేరుహ సన్నిధి నుండు నీకిఁ కన్
జేయ నసాధ్యమెయ్యది? విచిత్రముగా నొక మూఁగమానిసిన్
స్వీయకటాక్షవీక్షణముచే నిముసాన మహాకవీంద్రునిన్
జేయదె యాజగజ్జనని? శ్రీపరమేశ్వరి, యాదిశక్తి దీ
ర్ఘాయురనామయత్వధిషణాఢ్యుని నిన్ బొనరించి యిట్టివే
వ్రాయఁగఁ జేయుఁ గాత మనవద్యకృతుల్ మఱి కొన్ని; సర్వని
శ్శ్రేయసకారుఁ డౌచు విలసిల్లనుగా కవి; తెల్గుబాస గై
సేయును గాత వాని వరశీర్షమునన్ రవణంబులట్లు; కా
త్యాయని భక్తి లోకమున వ్యాప్తి వహించి జయించుఁ గావుతన్.

ఇట్లు విధేయుఁడు

ంటూరు
—7—1951

మద్దూరి సాంబయ్య

విద్వాన్, వైద్యవిద్వాన్, పట్టభద్రులును, ఇచ్ఛాపురోన్నతపాఠశాలా
ప్రధాన పండితులు సరసకవితాధురీణులగు, బ్రహ్మశ్రీ
కట్టి వెంకట సుబ్బారాయ శాస్త్రిగారి

అభిప్రాయము

శ్రీమాత్రే నమః. శ్రీమద్గురుభ్యో నమః

మహాకవి కాళిదాసుఁడు శ్రీమాత నారాధించి యనన్యసామాన్యశేముషీధురంధరుఁడై శ్రీదేవీ కటాక్షవిర్భూత కవితాప్రవాహమున సర్వప్రపంచము నాప్లావితమొనర్చి యారాధ్య దేవతామహిమ నుగ్గడించుచు ఉపాసనాపరులఁదరింపఁజేయుటకై స్వానుభవబోధకమును మంత్రప్రాయమునగు శ్రీదేవీపంచస్తవి నొనర్చి విశ్వోపకృతి నొనర్చెను.

అస్మద్గురువర్యులగు బ్రహ్మశ్రీ ఈశ్వర సత్యనారాయణ శర్మగారు సద్గురుసమార్త శ్రీవిద్యారహస్యవిశేషులై పూర్ణాభిషిక్తులై యపూర్వసాధనామహిమాతిశయమున లోకోపకార మొనర్చుచు, అసమాన శ్రీమాతృపాదారవిందభక్తి ప్రేరితులై శ్రీబాలాంబికా శతకము, శంకర గురుకృతమగు సౌందర్యలహరి కాంధ్రానువాదము మున్నగునవి చేయుటే కాక యిపుడీ శ్రీకాళిదాస పంచస్తవికిఁ "దెనుఁగు సేఁత"యొనర్చి యాంధ్రలోకమునకు మహోపకృతి నొనర్చిరి ఇట్టి యుత్తమకార్యనిర్వహణము శ్రీదేవీకరుణాకటాక్షమాత్రసాధ్యము గాక యన్య మెట్లగును?

శ్రీవారి తెనుఁగు సేఁత యొక్కచో అన్యూనాతిరిక్తమై యలరారుచు, ఒక్కొకచో మూలమునకు వివరణప్రాయమై నిగూఢరహస్యముల వెలువరించుచు వేఱొకచో ముద్దు మూటగట్టు జానుతెనుఁగు నుడికారముల సొంపు నింపుచు ద్రాక్షాపాకమున నొప్పి యమృత గుళికవలె సర్వదాస్వాద్యయోగమై యున్నది. భోగమోక్షప్రదమగు నిట్టి శ్రీవిద్యోపాసన మార్గము నుమాటిమాటికిఁ బ్రదర్శించుచుఁ జిరవిస్మృత ప్రాచీన భారతజాతీయ బ్రహ్మవిద్యా మాహాత్మ్యము నుద్ఘోషించుచు సాధకలోకమందుఁ గర్తవ్యదీక్షను బురికొల్పుచున్నారు ఇట్టి లోకోత్తరమహాపురుషులే గదా జగద్గురు పరంపర ననుగమించు సద్గురువర్యులు - ఇటుల వీరొనర్చునదియే కదా యథార్థమగు మాతృదేశోద్ధరణము ఇట్టివీరి యీదివ్యరచనము ఆంధ్రలోకమున మంత్రభూతమై శాశ్వతస్థితి నొందకుండునా?

అనువాదము సహజముగఁ గష్టతరసాధ్యము. అందెట్టి మహాకవులును స్వాతంత్ర్యమును గోల్పోక తీఱదు. శ్రీకాళిదాసరచనము అనువాదమున కసాధ్యమని జగత్ప్రసిద్ధము. అందు నిది బ్రహ్మవిద్యా మంత్రశాస్త్ర రహస్యగర్భము. ఐన నేమి? శ్రీమాతృకృపావలంబనమున

శ్రీవారి యమృతలేఖిని కృతార్థత నొందినది. భావప్రకటనావసరముల నేమాత్రముఁ గుంఠితము గాక శ్రీవారిహృదయమువలెననువాదమును స్వేచ్ఛాస్వాతంత్ర్యములఁగోల్పోక స్వతంత్రరచనము వలె విలసిల్లుచున్నది. సంస్కృతమున శ్రీకాళిదాసుని కవితవలె, ఆంధ్రమున శ్రీవారిరచనము నిరర్గళగతిం బ్రవహించినది.

నిక్కముగ నియ్యది శాశ్వతమై విస్మృత ప్రాచీన భారతీయ ప్రతిభా పునర్నిర్మాణ దక్షమై జగదుపకారి యగుననియు, నిట్టి యుత్తమగ్రంథమును రచించిన శ్రీమద్గురువర్యులు నిశ్చయముగా జగదుద్ధారకులనియు శ్రీవారికిఁ బరిపూర్ణాయురారోగ్యముల నొసంగి, శ్రీమాత యింక నిట్టి లోకోపకారక గ్రంథములను రచియింపఁదగు మేధాదార్ఢ్యములను బెంపొందింప నాయమ్మకు మ్రొక్కి వేడుకొనుచున్నాను.

మఱియు నీగ్రంథమును బ్రకాశింపఁజేసిన బ్రహ్మశ్రీ శివానందము వీరయ్య దేవర గారు సక్తపండితవంద్యులు, శ్రీమాత గ్రంథకర్తను బోలి శ్రీవారిని గూడ ననుగ్రహించి వారి శైవ వైషదీక్షను బెంపొందించి యిట్టి సత్కృతులకే సతతాభిముఖులను జేయుఁగాతమని సకలజననిఁ బ్రార్థించుట నావిధిగా నెన్నుచున్నాఁడను. ఇచ్చట కర్తృప్రకాశకసంఘటనము శ్రీమాతృలీల శ్రీశివానందమహిమ యనుశీర్షికక్రిందఁ జదువరు లెఱుంగఁగలరు.

ఇట్లు,

విద్వాన్ కట్టి వెంకటసుబ్బారావు

శ్రీమన్మహాకవి కాళిదాస నుతి

శా॥ సౌవర్ణాంచితమాలికావరము ప్రాసాదమ్మునన్ సుందరీ
సేవానంతసుఖంబుతోడనకథాశృంగారసంశ్లిష్టస
ద్భావుండై శ్రితచక్రిరక్షసమయోదారుండు వీరుండునై
భూవంద్యుండగు నీదు దాసు నెద సంపూజించెదన్; కాలికా!

చ॥ వదలని కావ్యపుష్పవనవాటుల నాటఁగఁజేసి వానియం
దెడనెడ శైవధామముల నేకవితార్కికచక్రివర్తి చేఁ
బుడమి రహింపఁజేసి జనపూజ్యుని జేసితి వామహాత్ము నీ
యడియరి నీవుగాఁదలఁచి యర్హణ చేసెదనమ్మ! కాలికా!

చ॥ సతతవిపక్వచిద్గగనచంద్రికయే తనువైన నిన్ జగ
ద్ధితకృతిరూపఁగా నిటఁజరింపఁగఁగట్టడ చేసి తత్సుకీ
ర్తి తను వమర్త్యముంజలిపి దేవియె తానను వాసి గన్న పూ
జ్యతముఁడు కాళిదాసుఁడు నిరంతరవంద్యుఁడు మాకు భారతీ!

శా॥ "వాగర్థావివ" యన్న మంత్రితరి మీ పాల్సేసితిన్ దేవభా
షాగంభీరమహాబ్ధి దాఁటుఁడని విశ్వశ్రేయముంగోరి యే
వాగప్రాప్యసుధీవిభాసుఁజొసఁగెన్ వానిన్ మహాభాగునిన్
ద్యాగిన్ భోగి విరాగి యోగి నెద సంధానింతు వాగీశ్వరీ!

శా॥ వాగర్థాకృతులైన యా శివులఁగొల్వన్ గాళిదాసుండు తా
వాగర్థాధ్యత నొందె నన్న నరరే! వైలక్ష్యమే తోఁచు; ఆ
వాగర్థాధ్యత నాకుఁబెట్టు మిఁక విశ్వాత్వంబు తోఁపంగ. "నే
నే గా నీవన" నంచు ముమ్మరులు వాణీ! తన్వుమా వానినే.

మ॥ కలిదాసుండను; కాళిదాసుని మహాగంభీరవాగ్గుంభనల్
తెలుఁగుంజేసెద నన్న పెన్దెగులు గల్గెం గల్గెఁబో; కొన్ని వ్యా
ధులు పైకొన్నను మున్నె పైకొనిన వ్యాధుల్ డుల్చి నైరుజ్యముల్
బలముంగూర్చునటుల్ మదార్జితభవవ్యాధిం దొలంగింపదే!

శ్రీదేవీపంచస్తవ్యనుపక్త,
శ్రీ శ్రియానందనాథపరనాముఁడు.
ఈశ్వర సత్యనారాయణశర్మ.

—//—

శ్రీమాత్రే నమః

శ్రీమద్గురుభ్యో నమః

★ కృతిసమర్పణము. ★

కం॥ శ్రీవిద్యా! పరమేశ్వరి! దేవీ! విశ్వోద్భవస్థితిప్రలయకృతీ!
భావజ్ఞ! బ్రహ్మధర్మా! నావిన్నప మాలకించి నతులంగొమ్మా. 1

గీ॥ మహితనాగావళీ పశ్చిమతటమందుఁ
గ్రాలు గుజరాతుపేట రత్నాలమూట;
అందు ఘూర్జరవిప్రాన్వయము ద్వివేది
సంజ్ఞ నొప్పు నొకండు నిష్కలుషమగుచు. 2

శా॥ శాక్తాద్వైతము పుట్టినిల్లగుచు శ్రీచక్రార్చనశ్రద్ధ వి
ధ్యుక్తంబై కొనసాగు దేవళమునై యొప్పారు నవ్వంశ మా
ముక్తాఘంబవనేల? దానఁబొడమెఁ బూతాత్ముఁడై భైరవీ
భక్తశ్రేష్ఠుఁడు రాజరామను సుధీవర్యుండు నాభిఖ్యుఁడై. 3

ఆ॥వె॥ వెలసె మంత్రిమూర్తి బిరుదంబు తోననఁ
బలుకనేల వాని భవ్యభక్తి.
లక్ష్మిపూజచేసి లలితగుణుండగు
తనయుఁగాంచి లక్ష్మిదత్తుఁడనియె. 4

సీ॥ పుట్టినాఁడొకమంత్రమూర్తిగర్భమున శ్రీ
విద్య యబ్బె నటన్న వింతయేమి?
ఎన్నికగను నొజ్జమిన్నగా మన్నాఁడు
విద్యాప్రదాత నావెలుఁగదేమి?
చదివినాఁడెన్నియో సత్తంత్రముల్ సంశ
యచ్ఛేది గురుఁడన నరిదియేమి?
ఎడలేని తపమాచరించినాఁడా దేవి
ప్రత్యక్షయన్న నబ్బురమదేమి?

తే॥గీ॥ శాక్తమంతస్సునంబైకి శైవమనెడి
వినుతకౌలోపనిషదుక్తవిధినె నడుచు
వాఁడతనిలోఁతు గన్నట్టివాఁడు లేఁడు
కన్నవారల కాతఁడు కన్నవాఁడు. 5

సీ॥ మెట్టపట్టియ మెట్ట పటుగా మనుచుండు
రటులేనట్టి వెరవు లెమెట్టి,
కట్టు బొట్టును బట్టు పుట్టునకున్మొట్టు
పెటునట్టుండమి యొట్టు పట్టి,
బెట్టునుం దిట్టును న్మట్టని యట్టులే
నెట్టు మన్గడ; విద్దె జట్టికేఁడు;
గొట్టుత ట్టేగఁడు; గిట్టమి యెఱుఁగఁడు;
గుట్టుపట్టు; గొనాల పుట్టుపట్టు;

మట్టు మీఱఁడు పల్కున; దిట్టమిన్న;
వట్టిపోఁడెద్దడిఁ; కల్మి మిట్టిపడఁడు;
అట్టి మట్టెను గింక మున్నెన్నన తుట్టు;
లిట్టి గురు లక్ష్మదత్తున కెవ్వఁడీఁడు; 6

ఉ॥ ఆయతసంప్రపూతహరితాన్వయు, నీశ్వరవంశ్యు, సత్యనా
రాయణపేరి నన్ను భవదంఘ్రులసన్నిధిఁజేర్చినట్టి వి
ద్యాయతు లక్ష్మదత్తుని యెదం బరిపూర్ణకళాత్మవాచ "అ
మ్మా"! యన 'ఓ' యటంచు గడె మాత్రము నిల్వుము విన్ము మత్కృతిఁ. 7

సీ॥ చినసాఁడె తండ్రి పెట్టిన దక్షిణామూర్తి
మనుబీజ మదియె శ్రీమాతృవిద్యఁ
గొను కోర్కెయై మొల్వఁగని యిదె యదనంచు
నుపదేశమనెడి పూతోదక మిడి,
క్రమశిక్ష యనెడి మాఘాకును హత్తించి,
పంచదశీమంటపమును గూర్చి,
పూచి పండుట చూచి పూర్ణదీక్ష నొసంగి,
వ్రతిజేసి యమ్మహావాక్యములిడి,

తే॥గీ॥ నను శ్రీయానందనాథనామునిగఁజేసి
నట్టి వానికి నీకు నాకెట్టి వేఱు
పాటు లేకుంటఁగందు నవర్ణతాప్తి
గురునకీకృతి నిచ్చి నిబ్బరపుబత్తి. 8

గీ॥ ఏది నా ఋణమంచేని యెవనికీవు
పిన్నటం బాయిపెట్టి రావిశ్వవినుత
శంకరాచార్యకృతి నంద్రనరణి మార్చి
తల్లి! నీకిడ లేదె సౌందర్యలహరి? 9

గీ॥ అమ్మ! షుమ్మాటికిఁ "ద్వమేవాహ" మనుచుఁ
దనివి గూర్చితి పేసీదు దాసు మదికి
నమ్మహాకవికృతులు లఘ్వాదులైన
నీదు పంచస్తవములు తెన్గించి యిదిగొ. 10

కం॥ ఆనందమయమహావి
ద్యానందచ్ఛాత్రరత్నమౌ శ్రీశ్రీవి
ద్యానందనాథునకు నిపు
డానందముఁగూర్తుఁగృతిసమర్పణకృతిలోఁ. 11

కం॥ ఆశాదూరుండు చిదా
కాశజ్యోత్స్నప్రసాదఘనసుఖియగు నా
దేశికు దయావలోకను
లాశిషములె సంతతంబు నాశింతు నెదఁ. 12

కం॥ శ్రీవరివస్యామర్మవి
ధావిజ్ఞానదశితాఘ! ధర్మాధర్మ
స్థావరమతి! గురువర! శ్రీ
శ్రీవిద్యానందనాథ! చేకొనుము కృతిఁ. 13

ఉ॥ చూపునఁజూపు నిల్పి సుధసోనలు ప్రేమలఁజిమ్మ నాశమౌ
నీపరిపూతహస్తమును నెత్తిని బెట్టితి. వేమొ చేసి నీ
లోపలిదేదొ యీజడునిలో నమరించితి దీక్షనాఁడు; చే
చాఁపెద నేఁడు నాపరమసౌఖ్యమె వేడుచు; వాంఛ యంతియే. 14

గీ॥ మంత్రగురుదేవతాత్మైక్యమహితబోధ
పండునటు, లిఁక నొక తల్లిపాల యాన
యుండనటులు, పరానంద మొందునటులు
పరిణమించుతఁగృతిసమర్పణము గురుఁడ! 15

గీ॥ నీపగిది శైవసంవిన్నిరూపణచణ
శిష్యసంతానమిల నవిచ్ఛిన్నమౌచుఁ
బ్రాకఁజేయుత శ్రీవిద్య; భరతభూమి
తొంటివైభవములఁ దులతూగుఁగాత. 16

గీ॥ శక్తిమచ్ఛక్తులకు భేదయుక్తిమాని
భవ్యమౌ సమయాచారపరతనుండు
వారలై కృతికష్టంబు నారయఁదగు
పుణ్యమతులకు నా చిన్నిపూవు లిడుదు. 17

గీ॥ మూలమిది తెన్గుఁజేఁతకుఁబ్రోత్సహించి
నట్టి శ్రీదేవ్యుపాసకుఁడరసవల్లి
వాసి గుణరాసి వెతవాసి వాసి మీఱఁ
గ్రాలు నిప్పిలి వేంకటరామ శర్మ. 18

శ్రీశర్మద వైద్యశాల
శ్రీకాకుళం
2-10-51

మహాకవి శ్రీకాళిదాసుని దేవీపంచస్తవికి ఆంధ్రానువక్త.
శ్రీ శ్రీయానందనాథాపరనాముఁడు
శ్రీకాకుళవాసి
ఈశ్వర సత్యనారాయణ శర్మ.

(1)

శ్రీ దేవీ లఘుస్తవము.

—:०:—

శ్లో. ఐంద్రస్యేవ శరాసనస్య దధతీ మధ్యేలలాటం ప్రభాం
శౌక్లీం కాంతిమనుష్ణగోరివ శిరస్యాతన్వతీ సర్వతః
ఏషాసౌ త్రిపురా హృది ద్యుతిరివోష్ణాంశోస్సదాహస్థితామ్
ఛింద్యాన్నస్సహసా పదైస్త్రిభిరఘం జ్యోతిర్మయీ వాఙ్మయీ. 1

సీ॥ ఐంద్రిమైన ధనస్సునందలి ప్రభఁబోలి
మలయు నేయమ ఫాలమధ్యమందు;
శౌక్లీందువిశదతేజస్సమద్యుతుల నే
యమ్మ పైకొనునా శిరమ్మునందు;
ఏమె సౌరప్రభ కెనయైనదీప్తుల
నెలయించుఁదా నిల్చి హృదయమందు:
అట్టితేజోవాక్కులాకారముగఁబొల్చు
పరదేవి త్రిపురసుందరి మదంబ;
దీనఁ బ్రథమ ద్వితీయ తృతీయపాద
ములఁదొలిది రెండవదియును మూడవదియు
నై వరుసఁదోఁచు వర్ణత్రియమ్ముచేతఁ
దొలఁచుఁగావుత వడిగ మాకొలలనెల్ల. 1

శ్లో. యా మాత్రా త్రపుసీలతాతనులసత్తంతుస్థితిస్పర్ధినీ
వాగ్బీజే ప్రథమే స్థితా తవ సదా తాం మన్మహే తే వయమ్
శక్తిః కుణ్డలినీతి విశ్వజనని వ్యాపార బంధోద్యమాః
జ్ఞాత్వేత్థం న పునఃస్పృశన్తి జననీగర్భేర్భకత్వం నరాః. 2

మ॥ విలసద్యోగసముద్యతుండునరుఁడోవిశ్వాంబ! యెద్దానిఁగుం
డలినీశక్తిగనెంచి మళ్ళి భువిఁబుట్టండట్టి వాగ్బీజమం
దలిదై సన్నని దోసతంతికెనయై దైవారు నీమంత్రమం
దలి "ఐ"కారము నాదిమాత్రి నెద సంధానింతు నశ్రాంతమున్. 2

శ్లో. దృష్ట్వా సంభ్రమకారి వస్తు సహసా ఐఐ ఇతి వ్యాహృతం
యేనాకూతవశాదపీహ వరదే బిందుం వినాప్యక్షరం
తస్యాపి ధ్రువమేవ దేవి తరసా జాతే తవానుగ్రహే
వాచస్సూక్తిసుధారసద్రవముచో నిర్యాన్తి వక్త్రాంబుజాత్. 3

ఉ॥ భీయుతినో తలంపుననొ ఖింతనొ మానవుఁడెవ్వఁడేని "ఐ
ఐ" యని బిందువున్విడిచి యన్నఁదదక్షరశక్తి యెట్టిదో
యాయతవాక్సుధాపగ తదాస్యజలేజమునుండి పాఱఁగాఁ
జేయుదువమ్మ! నీ కృపను జింది విలంబము లేకయే; ఉమా! 3

శ్లో. యన్నిత్యే తవ కామరాజమపరం మన్త్రాక్షరం నిష్కలం
తత్సారస్వతమిత్యవైతి విరలః కశ్చిద్బుధశ్చేద్భువి
ఆఖ్యానం ప్రతిపర్వసత్యతపసో యత్కీర్తయంతో ద్విజాః
ప్రారంభే ప్రణవాస్పదప్రణయితాం నీత్వోచ్చరంతి స్ఫుటమ్. 4

ఉ॥ తల్లి! ద్వితీయమౌ మదనదైవతబీజమునందుఁగల్గు నా
హల్లుల డుల్చి "ఓంకృతి"ఁదదాదిని జేరిచి పర్వవేళలం
దెల్ల ద్విజుల్ స్ఫుటంబుగ జపింతురు; దానిని వాఙ్మయంబుగా
నెల్లరెఱుంగఁజాలరు త్వదీంకృతిరూపము నోసదాంతనా! 4

శ్లో. యత్సద్యోవచసాం ప్రవర్తికరణే దృష్టప్రభావం బుధైః
తార్తీయం తదహం నమామి మనసా త్వద్బీజమిందుప్రభమ్
అస్త్వౌర్వోపి సరస్వతీమనుగతో జాడ్యాంబు విచ్ఛిత్తయే
గోశబ్దో గిరి వర్తతే సునియతం యోగం వినా సిద్ధిదః. 5

చ॥ నెలజిగిఁ బొల్చి యప్పుడె యనింద్యకవిత్వమొసంగు గొప్పతో
వెలసెడి నీ తృతీయమగు బీజము నే మనసార మ్రొక్కెదన్;
తొలఁచు సకారయుక్తి నది తోడనె జాడ్యము; నా విసర్గమున్
గలియకయున్న వాక్ప్రిదము కాదె యొసఁగదె సర్వసిద్ధులున్. 5

శ్లో. ఏకైకం తవ దేవి బీజమనఘం సవ్యఞ్జనావ్యఞ్జనం
కూటస్థం యది వా పృథక్క్రమగతం యద్వాస్థితం వ్యుత్క్రమాత్
యం యం కామమపేక్ష్య యేన విధినా కేనాపి వా చింతితం
జప్తం వా సకలీకరోతి సతతం తం తం సమస్తం నృణామ్. 6

మ॥ పరినున్నన్ విడినన్ సహల్లులగుచున్ భాసిల్లినన్ మానినన్
వరుసన్నిల్చినఁ దప్పినన్ మనువులో వర్ణంబు లొండొండుగాఁ
బరిపూర్ణంబులు గాన నేవిధముగా భావించినన్ నోట ను
చ్చరితంబై నను గోర్కిపంటలిడు నశ్రాంతంబు, బాలాంబికా! 6

శ్లో. వామే పుస్తకధారిణీమభయదాం సాక్షస్రజం దక్షిణే
భక్తేభ్యో వరదానపేశలకరాం కర్పూరకుందోజ్జ్వలామ్
ఉజ్జృంభాంబుజపత్రకాంతనయనస్నిగ్ధప్రభాలోకినీం
యే త్వామమ్బ న శీలయన్తి మనసా తేషాం కవిత్వం కుతః. 7

చ॥ ఎడమ నభీతిపుస్తకము వీవలఁ దావడమిచ్చియావియున్
ముడిపడు మెత్తకేళ్ళమరి, మొల్లలఁ గప్రముఁ బోలుడాలుతోఁ
గడు విడుతమ్మిపొల్పుగనుకన్కలనిద్దపుఁ జూపులొప్పు ని
న్నెదఁదఁదలంపనట్టి జడుఁడెట్లు కవీశ్వరుఁడౌను? భారతీ! 7

శ్లో. యే త్వాం పాండురపుండరీక పటల స్పష్టాభిరామప్రభాం
సించంతీమమృతద్రవైరివ శిరో ధ్యాయంతి మూర్ధ్ని స్థితామ్
అశ్రాన్తా వికటస్ఫుటాక్షరపదా నిర్యాతి వక్త్రాంబుజాత్
తేషాం భారతి భారతీ సురసరిత్కల్లోలలోలోర్మివత్. 8

చ॥ ఎవఁడు సితాంబుజాతరుచు లేసర నౌదల నిల్చి యంతటన్
జవులను జిల్కుదానవుగ, స్వాంతమునంగను వాని వక్త్రవా
ర్భవముననుండి భారతి యవారితవిస్ఫుటవాక్ప్రదాఢ్యయై
దివిజసరిత్తరంగములతీరునఁ బాఱదె? భారతీ! సతీ! 8

శ్లో. యే సిందూరపరాగపింజపిహితాం త్వత్తేజసా ద్యామిమామ్
ఉర్వీంచాపి విలీనయావకరసప్రస్తారమగ్నామివ
ధ్యాయన్తి క్షణమప్యనన్యమనసస్తేషామనఙ్గజ్వర
క్లాంతా స్త్రికురంగశాబకదృశో వశ్యా భవంతి స్త్రియః. 9

చ॥ పుడమియు నింగి నీరుచలఁ బ్రింగుచు లత్తుకనీటి వెల్లువన్
మడఁగినయట్లుఁ, జెంద్రిమదుమారము గ్రమ్మినటుల్ మనమ్మునన్
గడియ తలంచువారలకుఁ గారె వశల్ వలవేఁకి ప్రాముఁగా
జడిసెడి కన్నెలేడికనుజగ్గులజవ్వనులెల్ల రమ్మరో! 9

శ్లో. చంచత్కాంచనకుండలాంగద ధరామాబద్ధకాంచీస్రజం
యే త్వాం చేతసి త్వద్గతే క్షణమపి ధ్యాయన్తి కృత్వా ప్రియమ్
తేషాంవేశ్మసువిభ్రమాదహరహఃస్ఫారీభవంత్యశ్చిరం
మాద్యత్కుంజరకర్ణతాలతరలాఃస్థైర్యం భజన్తే శ్రియః. 10

ఉ॥ మిన్నపసిండిపోగులును, మేలగు సందిటిదండకమ్మరుల్
చెన్నగు నిన్ను నొక్కగడె "శ్రీ" మ్మను బీజము చేర్చి శ్రద్ధతో
నెన్నెడివాని యింటను మదేభవరశ్రుతిచంచలాత్మలౌ
నన్నువలుండరే చిరమొయారములారఁగ సుస్థిరంబుగా. 10

శ్లో. ఆర్భట్యా శశిఖండమండనజటాజూటాం నృముండస్రజం
బంధూకప్రసవారుణాంబరధరాం ప్రేతాసనాధ్యాసినీం
త్వాం ధ్యాయంతి చతుర్భుజాం త్రినయనామాపీనతుంగస్తనీం
మధ్యే నిమ్నవళిత్రయాంకితతనుం త్వద్రూపసంవిత్తయే. 11

ఉ॥ బింకపుగబ్బిగుబ్బలును వేనలిచుట్టను జందురేకయున్
మంకెనవన్నె చీరయును, నాలుగు చేతులు, మూడు నొక్కులన్
బొంకపునడ్మఁబుట్టెసరి వొల్పును, బీనుఁగుగద్దె, కంటిము
చ్చంకనమైన నిద్దలఁతుమమ్మరో! నీ కలరూపెఱుంగఁగా. 11

శ్లో. జాతోప్యల్పపరిచ్ఛదే క్షితిభుజాం సామాన్యమాత్రే కులే
నిశ్శేషావనిచక్రవర్తిపదవీం లబ్ధ్వా ప్రతాపోన్నతః
యద్విద్యాధరబృందవందితపదఃశ్రీవత్సరాజోభవత్
దేవి త్వచ్చరణాంబుజప్రణతిజః సోయం ప్రసాదోదయః. 12

శా॥ శ్రీవత్సప్రభుబల్గమెం? తతనిదౌ శ్రీయెంత? సామాన్యవం
శావిర్భావము కాదె? యెట్టులు ప్రతాపౌన్నత్యసంశోభియై
యావిద్యాధరవంద్యపాదుఁడగు చక్రాధీశుఁడే యయ్యె? శ్రీ
దేవీ! నీ చరణాబ్జసంపరిణతి కాదే కారణంబింతకున్. 12

శ్లో. చండీత్వచ్చరణాంబుజార్చనకృతే బిల్వీదలోల్లుంఠన
త్రుట్యత్కంటకకోటిభిః పరిచయం యేషాం న జగ్ముః కరాః
తే దండాంకుశచక్రచాపకులిశశ్రీవత్సమత్స్యాంకితైః
జాయంతే పృథివీభుజః కథమివాంభోజప్రభైఃపాణిభిః. 13

చ॥ జనని! భవత్పదార్చనకుఁజాలిన బిల్వదళాలు కోయుటన్
దునిఁగిన ముండ్లతోఁబరిచితుల్గనవేరికరాలు, వార తే
యనుపుసఁబద్మకాంతిధనురంకుశచక్రిషుష్షదులైన ల
క్షనముల నొప్పు హస్తముల క్ష్మాపతులై జనియింత్రు చండికా. 13

శ్లో. విప్రాః క్షోణిభుజో విశస్తదితరే క్షీరాజ్యమధ్వాసవైః
త్వాం దేవి త్రిపురే పరాపరమయీం సంతర్ప్య పూజావిధౌ
యాం యాం ప్రార్థయతే మనఃస్థిరధియాం తేషాం తవైవ ధ్రువం
తాం తాం సిద్ధిమవాప్నువంతి తరసా విఘ్నైరవిఘ్నీకృతాః. 14

మ॥ నిను భూదేవులు పాలతోడ, నృపతుల్నేతోడఁగోమట్లు తే
నెను, శూద్రుల్ కలుతోడ, సద్దమెయిఁదన్వింగూర్చుచుంబూజచే
సిన నెయ్యెయ్యవి కోర్కు లయ్యవి వెసన్జేకూఱు నిక్కంబుగా
వెసువెంటంద్రిపురా! పరాపరమయీ! విశ్వేశి! నిర్విఘ్నతన్. 14

శ్లో. శబ్దానాం జననీ త్వమత్ర భువనే వాగ్వాదినీత్యుచ్యసే
త్వత్తః కేశవవాసవప్రభృతయో ప్యావిర్భవంతి స్ఫుటమ్
లీయంతే ఖలు యత్ర కల్పవిరమే బ్రహ్మాదయస్తేప్యమీ
సా త్వం కాచిదచింత్యరూపమహిమా శక్తిః పరా గీయసే. 15

మ॥ నిను వాగ్వాదినిగాఁగఁబల్కుదురుగా నిశ్శేషవాక్కారణా!
వనజాక్షేక్షణవాసవాదిజని నీవల్లంగదా; సంక్షయ
మ్మున బ్రహ్మాదులు లీను లెందగుదు రాబుద్ధీంద్రియాతీతరూ
ప, నమేయస్ఫురితులుగద్దించు జగదంబా! నిన్పరాశక్తిగా. 15

శ్లో. దేవానాం త్రితయం త్రయీ హుతభుజాం శక్తిత్రయం త్రిస్వరాః
త్రైలోక్యం త్రిపదీ త్రిపుష్కరమథో త్రిబ్రహ్మ వర్ణాస్త్రయః
యత్కించిజ్జగతి త్రిధా నియమితం వస్తు త్రివర్గాత్మకం
తత్సర్వం త్రిపురేతి నామ భగవత్యన్వేతి తే తత్త్వతః. 16

మ॥ జననీ! మూర్తులు వహ్నులన్ జగములున్ శక్తుల్ మహావాక్యబో
ధనకామాటలు, తారబీజములు, వేదమ్ముల్ స్వరంబుల్ పవి
త్రనదుల్మున్నగ ధాత్రినైనది త్రివర్గంబంతవట్టన్వయిం
చును నీదౌ త్రిపురాఖ్యకే, మఱి రహించున్నీస్వరూపంబుగా. 16

శ్లో. లక్ష్మీం రాజకులే జయాం రణముఖే క్షేమంకరీమధ్వని
క్రవ్యాదద్విపసర్పభాజి శబరీం కాంతారదుర్గే గిరౌ
భూతప్రేతపిశాచజృంభకభయే స్మృత్వా మహాభైరవీం
వ్యామోహే త్రిపురాం తరంతి విపదస్తారాంచ తోయప్లవే. 17

చ॥ అని జయ, రాట్సభన్ రమను, నధ్వమునందున క్షేమదన్, ద్విపా
హినరపలాశిదుర్గగిరి నేగెడుచో శబరిన్, బరేతభూ
తనికరభీతి భైరవిని, దారను నీరము దాఁటువేళ, మూ
ర్ఛనమునఁ జింతయందుఁ ద్రిపురన్ దలపోసిన నాపదల్వీడున్. 17

శ్లో. మాయా కుండలినీ క్రియా మధుమతీ కాళీ కలా మాలినీ
మాతంగీ విజయా జయా భగవతీ దేవీ శివా శాంభవీ
శక్తిః శంకరవల్లభా త్రినయనా వాగ్వాదినీ భైరవీ
హ్రీంకారీ త్రిపురా పరా పరమయీ మాతా కుమారీత్యసి. 18

గీ॥ భగవతి, విజయ, దేవి, శాంభవి, త్రిణయన,
మాయ, కుండలిని, త్రిపుర, మాలిని, శివ,
వల్లభ, కుమారి, శక్తి, వాగ్వాదిని, క్రియ,
కాళి, మాతంగి, హ్రీంకారి, కళ, పరమయి.
మాత, భైరవి, జయ, పర, మధుమతి, శివ,
యనెడి పేళ్లెల్ల నీకె చెల్లును, మదంబ!. 18

శ్లో. ఆయీపల్లవితైః పరస్పరయుతైర్ద్విత్రిక్రమాద్యక్షరైః
కాద్యైః క్షాంతగతైః స్వరాదిభిరథ క్షాంతైశ్చ తైః సస్వరైః
నామాని త్రిపురే భవంతి ఖలు యాన్యత్యంతగుహ్యాని తే
తేభ్యో భైరవపత్ని వింశతిసహస్రేభ్యః పరేభ్యో నమః. 19

శా॥ ఆకారాదికపల్లవప్రతతిచే నన్యోన్యసంశ్లిష్టతన్
నై కాకారమునంది కాద్యమయి క్షాన్తమ్మైన వర్ణాళిచే
లోకంబందుఁ ద్వదీయనామములు పొల్చున్నేనవేల్గోప్యమై
యాకల్యాణదనామకోటి కివె జోహారుల్మహాభైరవీ! 19

శ్లో. బోద్ధవ్యా నిపుణం బుధైః స్తుతిరియం కృత్వా మనస్తద్గతం
భారత్యాస్త్రిపురేత్యనన్యమనసా యత్రాద్యపద్యైః స్ఫుటమ్
ఏకద్విత్రిపదక్రమేణ కథితస్తత్పాదసంఖ్యాక్షరై
ర్మంత్రోద్ధారవిధిర్విశేషసహితస్సత్సంప్రదాయాన్వితః 20

మ॥ తొలిపద్దెమ్మున మూడుపాదములయందున్ బాదసంఖ్యాక్షర
మ్ములుగా నీమనువర్ణముల్నిలిపితిన్ప్రోలంగ, సత్సంప్రదా
యలసద్రీతి విశేషముల్వెలయ; సంఖ్యావంతులిచ్చారతిన్
దెలియంగాఁదగుఁదల్లి! నీదయిన యీదివ్యస్తుతిన్ భారతీ! 20

శ్లో. సావద్యం నిరవద్యమస్తు యది వా కింవా నయా చింతయా
నూనం స్తోత్రమిదం పఠిష్యతి జనో యస్యాస్తి భక్తిస్త్వయి
సంచింత్యాపి లఘుత్వమాత్మని దృఢం సంజాయమానం హఠా
త్త్వద్భక్త్యా ముఖరీకృతేన రచితం యస్మాన్మయాపి ధ్రువమ్. 21

చ॥ తెలియుదు నాయశక్తతను దేవిరొ! బాగుగ, నైన నీదు ప
జ్జలరుహభక్తి ప్రేరణము చల్పఁజిరంబును నిల్పునట్లుగాఁ
బలికితిఁగాన, లోపములు పాటిలె లేదను చింతయేల? ని
చ్చలముగ నీదు భక్తులిది సద్దమెయింబఠియింత్రు: భారతీ! 21

ఇది

మహాకవి శ్రీకాళిదాసుని 'దేవీ లఘుస్తవమునకు

శ్రీ శ్రియానందనాథపరనాముఁడు

ఈశ్వర సత్యనారాయణశర్మ తెనుఁగుఁజేత.

(2)

శ్రీ దేవిచర్చాస్తవము.

—: ౦ :—

శ్లో. సౌందర్యవిభ్రమభువో భువనాధిపత్య
సంపత్తికల్పతరవస్త్రిపురే జయంతి
ఏతే కవిత్వకుముదప్రకరావబోధ
పూర్ణేందవస్త్వయి జగజ్జనని ప్రణామాః. 1

గీ॥ పొల్పునకొయారమునకును బుట్టినిండ్లు
మేటి రాసిరులిచ్చెడి మెచ్చుచెట్లు,
కైఁతకల్వల విచ్చు రాకాశశులును
నగుచు నీకైన మామ్రొక్కులడరునమ్మ! 1

శ్లో. దేవి స్తుతివ్యతికరే కృతబుద్ధయస్తే
వాచస్పతిప్రభృతయోపి జడీభవంతి
తస్మాన్నిసర్గజడిమా కతమోహమత్ర
స్తోత్రం తవ త్రిపురతాపనపత్ని కర్తుమ్.

గీ॥ దేవి! నిన్ను నుతించుచో దివిజగురుఁడు
మున్నుగాఁగల విబుధులే మూఢులనఁగ
నోజతోనె జడుండ నీయుగ్గడింపు 2
చేయ నేనెంత? తిగపోర్బుదాయ జాయ!

శ్లో. మాతస్తథాపి భవతీం భవతీప్రతాప
విచ్ఛిత్తయే స్తుతిమహార్ణవకర్ణధారః
స్తోతుం భవాని స భవచ్చరణారవింద 3
భక్తిగ్రహః కిమపి మాం ముఖరీకరోతి.

గీ॥ అయినఁదల్లిని గొనియాడుమనుచు, వినుతి
వనధి దాటించు మాల్మి భవత్పదాబ్జ
భక్తియే జన్మతీవ్రతాపంబడఁపనే 3
యేదియో నాదునోటఁబల్కించునమ్మ!

శ్లో. సూతే జగంతి భవతీ భవతీ బిభర్తి
జాగర్తి తత్క్షయకృతే భవతీ భవాని
మోహం భినత్తి భవతీ భవతీ రుణద్ధి
లీలాయితం జగతి చిత్రమిదం భవత్యాః.

గీ॥ ఈవె జగములు చేయుదు; వీవె కాతు;
వీవె తుఱింతువు; మోహంబు నెడపు దీవె;
ఒక్కొక్కప్పుడు మోహంబు నూద్పకుందు
వమ్మ! యీ చిత్రకృతులు నీకాటలు కదె.

శ్లో. యస్మిన్మనాగపి నవాంబుజపత్రగాత్రి
గౌరి ప్రసాదమధురాం దృశమాదధాసి
తస్మిన్నిరంతరమనంగశరప్రకీర్ణ
సీమంతినీనయనసంతతయః పతంతి.

గీ॥ కన్నెతామరగవరన గౌర! నీదు
గారమునఁగమ్మనైన నిగా రవంత
పడిన నరుపయి మరుముల్కిఁబారుచేతఁ
జెదరు చెలుల నిగాలు వచ్చి పడుచుండు.

శ్లో. పృథీభుజోఽప్యుదయనప్రభవస్య తస్య
విద్యాధరప్రణతిచుంబితపాదపీఠః
యచ్చక్రవర్తిపదవీప్రణయ స్స ఏష
త్వత్పాదపంకజరజః కణజః ప్రసాదః.

గీ॥ రాజమాతురిఁదుదయన పుత్త్రకుఁడు వత్స
నృపతి, విద్యాధరనతిరఞ్జితపదాస
నంబయిన సార్వభౌమపదంబుఁ గొనుట
త్వత్పదాబ్జరజోలేశ దయయ కాదె.

శ్లో. కల్పద్రుమప్రసవకల్పితచిత్రపూజా
ముద్దీపితప్రియతమామదరక్తగీతిమ్
నిత్యం భవాని భవతీ ముపవీణయంతి
విద్యాధరాః కనకశైలగుహాగృహేషు.

గీ॥ ఈగి చెట్టుల పూలఁ బూజించి, కూర్చు
చెలులు మదకలగానమ్ము చేయఁ జేసి
నిన్ను విద్యాధరులు విపఞ్చికలఁ జేర్చి
పైఁడిమల గొబగీములఁ బాడుచుండ్రు.

శ్లో. త్వత్పాదపంకజరజః ప్రణిపాతపూతైః
పుణ్యైరనల్పమతిభిః కృతిభిః కవీంద్రైః
క్షీరక్షిపాకరదుకూలహిమావదాతా
కైరప్యవాపి భువనత్రితయేపి కీర్తిః 8

గీ॥ జనని! నీయజ్ఞతమ్మిదుమ్మునకు మ్రొక్క
పున్నెమున ధన్యులై నుతబుద్ధులైన
కవులకే గాక యెవరికిఁగల్గెఁజెపుమ
పాల నెల మంచు వెలిపట్టుఁబోలు పేరు. 8

శ్లో: లక్ష్మీవశీకరణకర్మణి కామినీనా
మాకర్షణవ్యతికరేషు చ సిద్ధమంత్రః
నీరంధ్రమోహతిమిరచ్ఛిదురప్రదీపో
దేవి త్వదంఘ్రిజనితో జయతి ప్రసాదః 9

గీ॥ అమ్మ! నీయడుగులంగొల్వనైన నెనరు
సిరిని జెలులను లోఁబడఁజేయు సిద్ధ
మంత్రమును, జడ్డుకార్చిఁకు మాపు పెద్ద
దివ్వెయయి వెల్గుచున్నది దేవదేవి! 9

శ్లో. దేవి త్వదంఘ్రినఖరత్నభువో మయూఖాః
ప్రత్యుప్తమౌక్తికరుచో ముదముద్వహన్తి
సేవానతివ్యతికరే సురసుందరీణాం
సీమన్తసీమ్ని కుసుమస్తబకాయితం యైః 10

గీ॥ పూజవేళల వేల్పుఁబూఁబోండ్లు మ్రొక్కు
నపుడు, పాపట పూగుదులైన నీదు
కాలిగోళ్లను మణులనౌ కాంతు లచటఁ
దాచిన సుపాణులట్లు ముదంబు నించు. 10

శ్లో. మూర్ధ్ని స్ఫురత్తుహినదీధితికాన్తిదీప్తమ్
మధ్యేలలాట మమరాయుధరశ్మిచిత్రమ్
హృచ్చక్రచుంబి హుతభుక్కణికానుకారి
జ్యోతిర్యదేత దిదమంబ తవ స్వరూపమ్ 11

గీ॥ ఔదల న్వెన్నెలంబోలి, యాజ్ఞయందు
హరిధనుశ్చిత్రమై, యనాహతము నంటి
నిప్పుకణముల కుప్పయట్లొప్పు నేది
యమ్మ! యాతేజె నీ స్వరూపమ్మ చుమ్మ. 11

శ్లో. రూపం తవ స్ఫురితచంద్రమరీచిగౌరం
ఆలోకతే శిరసి వాగధిదైవతం యః
నిస్సీమసూక్తిరచనామృతనిర్ఝరస్య
తస్య ప్రసాదమధురాః ప్రసరన్తి వాచః

చ॥ నెలజిగిఁబోలి తెల్లనగు నీదు స్వరూపము వాణి గాఁగ నౌఁ
దలఁదిలకించు నేనరుఁడతండు భవత్కృప నెల్లలేని మే
ల్పలుకుల కూర్పుపేరి చవివాఁకల కిమ్మగు; వాని నోట ని
ర్మలమగుచుంబ్రసాదమధురంబగు బాసలుఁబాఱుచుండుఁగా.

శ్లో. సింధూరపాంసుపటలచ్ఛురితామివ ద్యాం
త్వత్తేజసా జతురసస్నపితామివోర్వీమ్
యః పశ్యతి క్షణమపి త్రిపురే విహాయ
వ్రీడాం మృడాని సుదృశస్తమనుద్రవన్తి

చ॥ మృడసతి! నీదు తేజమున మేదిని యెల్లను లక్కనీట, బ్రిం
గుడువడినట్టులున్ జదలు కుంకుమ దుమ్మున మున్గినట్టులున్
గదె తరవాయియే నెవఁడు కాంచునొ. చెప్పెడిదేమి? యయ్యరే!
బిడియము వీడి వాని వెనువెంటనె పాఱరె-క్రాలుగంట్లుమా!.

శ్లో. మాతర్ముహూర్తమపి యః స్మరతి స్వరూపం
లాక్షారసప్రసరతన్తునిభం భవత్యాః
ధ్యాయన్త్యనన్యమనస స్తమనంగతప్తాః
ప్రద్యుమ్నసీమ్ని సుభగత్వగుణం తరుణ్యః 14

గీ॥ ఓత్రిపుర! నీదు రూపు ముహూర్త మెవఁడు
లక్కతీగ విధానఁదలంచు వాని
మదనసుందరుఁగాగని యదియె పనిగ
నువిద లెంతురు వలపేని యుడుకు క్రిమ్మ. 14

శ్లో. యోయం చకాస్తి గగనార్ణవరత్న మిన్దుః
యోయం సురాసురగురుః పురుషః పురాణః
యద్వామమర్ధ మిగమన్ధకసూదనస్య
దేవి త్వమేవ తదితి ప్రతిపాదయంతి 15

చ॥ గగనసముద్రరత్నమయి క్రాలెడి చంద్రుఁడితండు, దేవదై
త్యగణ గురూత్తముండు ప్రతనాత్ముఁడితండును, నంధకారిలో
సగమగు వామభాగమును సంశయ మింతయులేక నీవె చూ
భగవతి! తత్పదార్థమని వాకొను నో త్రిపురాంబ! రూఢిగా. 15

శ్రీ దేవీచర్యాస్తవము.

శ్లో. ఇచ్ఛానురూప మనురూపగుణప్రకర్షం
సంకర్షిణి త్వమభిమృష్య యదా బిభర్షి
జాయేత స త్రిభువనైక గురుస్తదానీం
దేవ శ్శివోపి భువనత్రయసూత్రధారః. 16

గీ॥ చక్కఁ నారసి యిచ్ఛమై సర్వముఖ్య
గుణవిభూతిని గొని నీవు కోరికొన్న
రూపు గొన్నప్పుడఖిలగురుండు శివుఁడు
తా భువననాటకపు సూత్రధారుఁడగును. 16

శ్లో. ధ్యాయాసి హైమవతి యేన హిమాంశురశ్మి
మాలామలద్యుతి రకల్మషమానసేన
తస్యావిలంబ మనవద్య మనన్తకల్పం
అల్పైర్దినైఃసృజసి సుందరి వాగ్విలాసమ్ 17

గీ॥ చలిమల కొమారి! చలివెల్గు వెల్గుఁబోలి
సొచ్ఛెమగు దానిగా నిన్ను శుద్ధమతిని
దలఁచువాని కపుడె ప్రశస్తము ననంత
కల్పమగు వాగ్విలాసముఁగరుణ నిడుదు. 17

శ్లో. ఆధార మారుత నిరోధ వశేన యేషాం
సిందూరరంజిత సరోజ గుణానుకారి
దీప్తం హృది స్ఫురతి దేవి వపుస్త్వదీయం
ధ్యాయన్తి తానిహ సమీహిత సిద్ధసార్థాః. 18

గీ॥ మూలవాయువు నడ్డి, నీమూర్తి నెప్వ
రెఱ్ఱతామరజిగి మీఱ నెంతు రెదల
నట్టివారల నేవింతు రఖిలజనులు
తమ సమీహితసిద్ధికై ధరణియందు. 18

శ్లో. యే చిన్తయన్త్యరుణ మండలమధ్యవర్తి
రూపం తవామ్బ నవయావకపంకపింగమ్
తేషాం సదైవ కుసుమాయుధ బాణభిన్న
వక్షస్థలా మృగదృశో వశగా భవన్తి. 19

గీ॥ క్రొత్తలత్తుకయడుసురంగునఁజెలంగు
నిన్ను లేఁబ్రొద్దుబిల్లలో నిల్పి తలఁచు
నతని కగ్గము కారె మృగాక్షులెపుడుఁ
బంచశరశరనిర్భిన్నవక్షలగుచు? 19

శ్లో. త్వామైందవీమివ కలా మనుఫాలదేశం
ఉద్భాసితాంబరతలా మవలోకయన్తః
సద్యో భవాని సుధియః కవయో భవన్తి
త్వం భావనాహితధియాం కులకామధేనుః 20

గీ॥ చదలినంతయువెల్గించు చందురేకఁ
బోలినటు నిను నెవ్వఁడు ఫాలమందు
నరయు నాతఁడు కవియగు నపుడె కొల్వు
కాంత్ర వాకిట నిల్చెడి కామగవివి. 20

శ్లో. శర్వాణి సర్వజనవందిత పాదపద్మే
పద్మచ్ఛదద్యుతి విడంబిత నేత్రలక్ష్మీ
నిష్పాపమూర్తి జనమానస రాజహంసి
హంసి త్వ మాపదమనేకవిధాం జనస్య. 21

గీ॥ అమ్మ! శర్వాణి! అఖిలవంద్యాంఘ్రిజలజ!
నీరభవపత్రి సమరుచినేత్రశోభ!
అనఘమానసచర రాజహంసి! నీవె
భక్తబహువిధకష్ట విధ్వంసకరివి. 21

శ్లో. ఉత్తప్తహేమరుచిరే త్రిపురే పునీహి
చేతశ్చిరంతన మఘౌఘవనం లునీహి
కారాగృహే నిగళబంధన యంత్రితస్య
త్వత్సంస్మృతౌ ఝటితి మే నిగళాస్త్రుటంతి. 22

చ॥ విను త్రిపురాంబికా! పుటము పెట్టిన బంగరుఁబోలుదాన! నా
మనమును శుద్ధముంజలుపుమా; చిరకాలమునాఁటి పాపపున్
వనమును జెండుమా; యిపుడు బందెను సంకెలకట్లనుంటి; ని 22
న్ననయము నెంచు నాగొలుసులమ్మ! తునుంగకయున్నె యింతలోన్

శ్లో. త్వాం వ్యాపినీతి సుమనా ఇతి కుండలీతి
త్వాం కామినీతి కమిలేతి కలావతీతి
త్వాం మాలినీతి లలితేత్యపరాజితేతి
దేవి స్తువంతి విజయేతి జయే త్యుమేతి. 23

గీ॥ సుమన యని, యపరాజిత, కమల యనియు
లలిత యని, విజయ యని, కలావతి యని,
మాత! ఉమ యని, జయ యని, మాలిని యని
నిన్నె కుండలి యని, వ్యాపిని యని యెంత్రు. 23

శ్లో. ఉద్దామ కామ పరమార్థ సరోజఖండ
చండద్యుతిద్యుతి ముపాసిత షడ్వికారామ్
మోహద్విపేంద్ర కదనోద్యత బోధసింహ
లీలాగుహాం భగవతీం త్రిపురాం నమామి, 24

గీ॥ కామ మోక్షాబ్జతతి రవికాంతివియును,
షడ్వికారరహితవు. నజ్ఞానగజముఁ
గూల్చు సుజ్ఞానకేసరి గుహవునైన
భగవతీ! త్రిపురాంబికా! వందనములు. 24

శ్లో. గణేశ వటుక స్తుతా రతిసహాయ కామాన్వితా
స్మరారి వరవిష్టరా కుసుమబాణబాణైర్యుతా
అనంగకుసుమాదిభిః పరివృతా చ సిద్ధైస్త్రిభిః
కదంబవనమధ్యగా త్రిపురసుందరీ పాతు నః. 25

చ॥ కరిముఖ భైరవేడ్య, రతికామజసేవిత పార్శ్వభాగయున్
స్మరరిపుపీఠయున్, గుసుమసాయకసాయకయున్; త్రిసిద్ధసం
పరివృతయు న్ననంగకుసుమాముఖసేవితయున్, గదంబభా
సుర వనవాసయౌ త్రిపురసుందరి, సత్కృప మమ్ము నేలుతన్. 25

శ్లో. రుద్రాణి విద్రుమమయీం ప్రతిమామివ త్వాం
యే చింతయంత్యరుణకాంతి మనన్యరూపామ్
తా నేత్య పక్ష్మలదృశః ప్రసభం భజంతే
కంఠావసక్త మృదుబాహులతా స్త్రియశ్చ. 26

చ॥ పగడపుబొమ్మయ ట్లరుణభాసనుగా, నసమానరూపగా
నెగడెడి యట్లు నిన్ననెడి నిర్మలులన్. జిగిమీఱు తెప్పలం
దగు కనులారు జవ్వనులు. తద్ద జొరావరి చేసి, నెమ్మెదం
దగిలిచి బాహుకోమలలతల్ భజియింపరె? రుద్రభామినీ! 26

శ్లో. త్వద్రూపైకనిరూపణప్రణయితాబద్ధో దృశో స్త్వద్గుణ
గ్రామాకర్ణనరాగితా శ్రవణయో స్త్వత్సంస్మృతి శ్చేతసి
త్వత్పాదార్చనచాతురీ కరయుగే త్వత్కీర్తితం వాచి మే
కుత్రాపి త్వదుపాసన వ్యసనితా మే దేవి మా శామ్యతు. 27

చ॥ కనులను నిన్నె కాంచు తమి, కర్ణయుగంబున నీగుణావళిన్
వినియెడి వేడ్క, చిత్తమున నీస్మృతి, హస్తములం ద్వదంఘ్రిపూ
జనచతురత్వసంపద, రసజ్ఞను నీస్తుతి, యెప్డు నీయుపా
సనమునయున్న యాసయును జాఱనియట్టులు చూడు మమ్మరో! 27

శ్లో. త్వద్రూప ముల్లసితదాడిమపుష్పరక్తం
ఉద్భావయే న్మదనదైవత మక్షరం యః
తం రూపహీనమపి మన్మథ నిర్విశేషం
ఆలోకయన్త్యురునితంబతటా స్తరుణ్యః

ఉ॥ అమ్మ! యనంగదైవతమహత్తరబీజము నేఁడు వీడుదా
నిమ్మ సుమమ్ములా గెలుపు నెక్కొను నిన్నుగ నెంచు, వాఁడు
నిమ్మ కురూపి, యాతని రతీశుగఁ జూతురటే. నితంబభా
రమ్ముల కొమ్మలెల్లఁ ద్రిపురా! పురమర్దన కామవర్ధనీ!

శ్లో. బ్రహ్మేంద్ర రుద్ర హరి చంద్ర సహస్రరశ్మి
స్కంద ద్విపానన హుతాశనవందితాయై
వాగీశ్వరి త్రిభువనేశ్వరి విశ్వమాతః
అంతర్బహిశ్చ కృతసంస్థితయే నమస్తే.

గీ॥ అజ హరి హర హరి రవి శశాంక వహ్ని
కరిముఖ స్కంద వంద్య! జగజ్జనిత్రి!
వెలిని లోపల నంతట న్వెలయు దేవి!
వాగధీశ్వరి! త్రిభువనేశ్వరి! జోహారు.

శ్లో. యఃస్తోత్ర మేతదనువాసర మీశ్వరాయాః
శ్రేయస్కరం పఠతి వా యది వా శృణోతి
తస్యేప్సితం ఫలతి రాజభి రీడ్యతేసౌ
జాయేత స ప్రియతమో మదిరేక్షణానామ్.

గీ॥ ఈశ్వరీస్తవ మిది మేళ్ళ నెల్ల; నిచ్చు
నిది, దినము వినువాఁడును జదువు వాఁడు
రాజనుతుఁడగు; బ్రియుఁడగుఁ గ్రాలుగంట్ల:
కతని యిష్టఫలావాప్తి కడ్డు లేదు.

ఇతి

శ్రీమహాకవి కాళిదాస కృత శ్రీ దేవీ చర్చాస్తవః

ఇది

మహాకవి శ్రీ కాళిదాసుని దేవీ చర్చాస్తవమునకు
శ్రీ శ్రియానంద నాథాపరనాముఁడు, ఈశ్వర సత్యనారాయణశర్మ
తెనుఁగుఁజేత.

—:o:—

(3)

శ్రీ దేవీషట్స్తవము.

—: ౦ :—

శ్లో. ఆనందమంధర పురందర ముక్తమాల్యం
మౌళౌ హఠేన నిహితం మహిషాసురస్య
పాదాంబుజం భవతు మే విజయాయ మంజు
మంజీరశింజితమనోహర మంబికాయాః. 1

మ॥ ఎది పూదండలతోడ సౌఖ్యభరితుం డింద్రుం డు పూజించె, నె
య్యది బల్మిన్ మహిషామరారి తలపై నట్టిట్టు మట్టాడె; నె
య్యది యందంబగు నందె చప్పుడులఁ దియ్యంబౌనొ; యయ్యంబికా
పదనీరేజమె మాకు గెల్పిడుత సర్వంబైన కార్యంబులన్. 1

శ్లో. దేవి త్ర్యంబకపత్ని పార్వతి సతి త్రైలోక్యమాతః శివే
శర్వాణి త్రిపురే మృడాని వరదే రుద్రాణి కాత్యాయని
భీమే భైరవి చండి శర్వరి కలే కాలక్షయే శూలిని
త్వత్పాదప్రణతా ననన్యమనసః పర్యాకులా న్పాహి నః. 2

మ॥ సతి! కాత్యాయని! శర్వరీ! శివసతీ! చండీ! శివా! భీమ! పా
ర్వతి! కాలక్షయ! శూలినీ! త్రిపుర! రుద్రాణీ! మృడానీ! జగ
త్త్రితయాంబా! వరదాత్రి! భైరవి! కలా! దేవీ! పరివ్యస్త నే
గతి రక్షింతొ యనన్యచిత్తుఁడ; నమస్కారంబు; రాజేశ్వరీ! 2

శ్లో. దేవి త్వాం సకృదేవ యః ప్రణమతి క్షోణీభృతస్తం నమ
న్త్యాజన్మస్ఫురదంఘ్రిపీఠవిలుఠత్కోటీరకోటిచ్ఛటాః
యస్త్వామర్చతి సోర్చ్యతే సురగణై ర్యః స్తౌతి స స్తూయతే
యస్త్వాం ధ్యాయతి తం స్మరార్తివిధురా ధ్యాయంతి వామభ్రువః. 3

చ॥ నిను నొకసారి మ్రొక్కునతనిన్ బదపీఠగమౌళికాంతులై
యనయము మ్రొక్కరే నృపతు; లామరపాళియుఁ గొల్చు నిన్నుఁ గొ
ల్చు నరు; నుతింత్రు గాదె నిను స్తోత్రము చేసెడి వారి; నిన్దలం
పున నిడువాని నెంత్రిలరుబొమ్మల కొమ్మలు మారు బారిచే; 3

శ్లో. ఉన్మత్తా ఇవ సగ్రహా ఇవ విషవ్యాసక్తమూర్ఛా ఇవ
ప్రాప్తప్రౌఢమదా ఇవార్తి విరహగ్రస్తా ఇవార్తా ఇవ
యే ధ్యాయన్తి హి శైలరాజతనయాం ధన్యాస్త ఏవాగ్రతః
త్యక్తోపాధివివృద్ధరాగమనసో ధ్యాయన్తి తాన్ సుభ్రువః 4

ఉ॥ రిమ్మయొ? గాలిసోకొ? బలుతిక్కొ? విషార్తియొ? స్వాంగనావియో
గమ్మొ? యడావడో? పడుచుఁగాలపుమత్తొ? యనంగ నిన్ను ధ్యా
నమ్మొనరించు ధన్యులనె, నానయు జంకును వీడి లోన మే
ల్పొమ్మల కొమ్మలెంచుదురు మోహము పైకొన ప్రోలఁ బార్వతీ! 4

శ్లో. ధ్యాయన్తి యేక్షణమపి త్రిపురే హృది త్వాం
లావణ్యయౌవనధనైరపి విప్రయుక్తాః
తే విస్ఫురంతి లలితాయతలోచనానాం
చిత్తైకభిత్తిలిఖితప్రతిమాః పుమాంసః. 5

గీ॥ నిన్నెడఁద భక్తితో గడె నిల్పువారు
జవ్వనము సౌరు నను సొమ్ము సడలియున్న
వారలే క్రాలుగంట్లకు భావభిత్తి
చిత్రితాకారులై ప్రకాశింతు రమ్మ! 5

శ్లో. ఏతం కిన్ను దృశా పిబామ్యుత విశామ్యస్యాంగ మంగైర్నిజైః
కింవాముం నిగరామ్యనేన సహసా కింపైకతా మాశ్రయే
యస్యేత్థం వివశో వికల్పలలితాకూతేన యోషిజ్జనః
కిం తద్యన్న కరోతి దేవి హృదయే యస్య త్వమావర్తసే. 6

మ॥ కనులం జుఱ్ఱుదునా, కవుంగిటను బిగ్గంజేర్తునా, బల్మిఁదా
ర్కొననా, యొక్కట నెత్తిపట్టుకొననా, కాంకేల, "నీయిష్టమే
మను భావంబున స్త్రీజనంబు వశమౌ; నాశ్చర్య మిందేమి? ని
న్ననిశంబుందలపోయు భక్తుని కసాధ్యంబున్నదే! పార్వతీ! 6

శ్లో. విశ్వవ్యాపిని యద్వదీశ్వర ఇతి స్థాణావనన్యాశ్రయః
శబ్దః శక్తిరితి త్రిలోకజనని త్వయ్యేవ తథ్యస్థితిః
ఇత్థం సత్యపి శక్నువంతి యదిమాః క్షుద్రారుజో బాధితుం
తద్భక్తానపి నక్షిణోషి చ రుషా తద్దేవి చిత్రం మహత్. 7

ఉ॥ ఎల్లెడ నిండు స్థాణువునకే సరి యీశ్వరుఁడంట; నీకె సూ
చెల్లును శక్తి యన్న; నిది సిద్ధ మిటుండఁగ నీశ్రితాళికిన్
జిల్లర రోగము ల్వెతను నింపఁగఁగల్గుట, నీవు నల్కతో
డుల్లఁగఁజేయకుండుట కడుంగడు వింత, జగాల తల్లిరో. 7

శ్లో. ఇందో ర్మధ్యగతాం మృగాంకసదృశచ్ఛాయాం మనోహారిణీం
పాండూత్ఫుల్ల సరోరుహాసనగతాం స్నిగ్ధప్రదీపచ్ఛవిం
వర్షంతీ మమృతం భవాని భవతీం ధ్యాయంతి యే దేహినః
తే నిర్ముక్తరుజో భవంతి విపదః ప్రోజ్ఝంతి తా న్దూరతః. 8

చ॥ చందురు నడ్మ నిల్చి, నెలచాయలతో విడుతెల్ల తమ్మిగ
ద్దెందిరముండి, నిద్దమగు దివ్వెకొడిం బురుడించుచున్ జవిన్
జిందుచు నందగించునటు నిన్నుఁదలంచెడి వాని చీడ లె
ల్లందొలఁగించుచున్ గొడవల న్విడఁగొట్టుదు వోభవాంగనా! 8

శ్లో. పూర్ణేందో శ్శకలైరివాతిబహులైః పీయూషపూరైరివ
క్షీరాబ్ధేర్లహరీభరైరివ సుధాపంకస్య పిండైరివ
ప్రాలేయైరివ నిర్మితం తవ వపుర్ధ్యాయన్తి యే శ్రద్ధయా
చిత్తాన్త ర్నిహితార్తితాపవిపద స్తే సంపదం బిభ్రతి. 9

చ॥ నెలనెలముక్కలం, జవులనింపుల, మంచునఁ, బాలవెల్లివా
గుల, నమృతంపుముద్దలను, గూరుప నైనదొ యన్నయట్లు నీ
నిలువును నడ్మమెదలఁచు నిర్మలులెల్లరు, నార్తితాపబా
ధలడఁగి సంపద ల్గలిగి తద్ద సుఖించుట యబ్రిమాః శివా! 9

శ్లో. యే సంస్మరంతి తరలాం సహసోల్లసంతీం
త్వాం గ్రంథిపంచకభిదం తరుణార్కశోణాం
రాగార్ణవే బహుల రాగిణి మజ్జయన్తీం
కృత్స్నం జగద్దధతి చేతసి తాన్ మృగాక్ష్యః. 10

చ॥ మినుకు మినుక్కుమంచొగిని మీదికి లేచుచు, గ్రంథిపంచకం
బును విడఁగొట్టిపోయి యెలప్రొద్దును బోలిన యెఱ్ఱరంగుతో
ఘనతరరాగవార్ధిని జగంబును ముంచెడిదానిఁగాఁగ నిన్
గను నరులన్ మృగాక్షులు మనంబునఁదాల్తురు వైవసుందరీ! 10

శ్లో. లాక్షారసస్నపిత పంకజ తంతు తన్వీం
అంతఃస్మరత్యనుదినం భవతీం భవాని
యస్తం స్మరప్రతిమ మప్రతిమస్వరూపాః
నేత్రోత్పలై ర్మృగదృశో భృశ మర్చయంతి. 11

ఉ॥ అమ్మరొ! నిన్ను లక్కరసమందున ముంచిన తూఁటినూలి స
న్నమ్ముగ నెంచు పూరుష ననారతమున్ సరిపోటులేని యం
దమ్ముల లేఁటికన్నెలలు దర్పకుఁగాఁగని కన్నుగల్వలన్
సమ్మతిఁబూజ సేయుదురన న్విసుమానమె? యోభవాంగనా! 11

శ్లో. స్తుమస్త్వాం వాచ మవ్యక్తాం
హిమకుందేందురోచిషమ్
కదంబమాలాం బిభ్రాణా
మాపాదతల లంబినీమ్. 12

గీ॥ మదికి సందని నిను నెల మల్లెమంచు
కన్నుగల వాణిగా(గ, మీ(గాళ్ళ వ్రేలు
కడిమిపూదండ లొప్పు జగాల తల్లి
త్రిపురసుందరి గా(గ నుతింతు మమ్మ! 12

శ్లో. మూర్ధ్నిందో స్సితపంకజాసనగతాం ప్రాలేయపాండుత్విషం
వర్షంతీ మమృతం సరోరుహభువో వక్త్రేపి రంధ్రేపి చ
అచ్ఛిన్నా చ మనోహరా చ లలితా చాతిప్రసన్నాపి చ
త్వామేవం స్మరతః స్మరారిదయితే వాక్సర్వతో వల్గతి. 13

చ॥ నెలతల(దెల్లతామరను నిల్చుచు, మంచటు లచ్చనిగ్గుతో
బలువుగ బ్రహ్మరంధ్రమున వక్త్రమునందమృతంపుసోనలన్
జిలికెడి రీతి నిన్దల(చు సిద్ధుని నోట స్మరారివల్లభా!
తల(గక యింపుమీఱు లలితంబగు మెత్తని క్రైత లూరవే. 13

శ్లో. దదాతీష్టాన్ భోగాన్ క్షపయతి రిపూన్ హంతి విపదో
దహత్యాధీన్ వ్యాధీన్ శమయతి సుఖాని ప్రతనుతే
హతాదంతర్దుఃఖం దళయతి పినష్టీష్టవిరహం
సకృద్ధ్యాతా దేవీ కిమివ నిరవద్యం న కురుతే. 14

చ॥ వలచిన భోగమిచ్చి, యరివారము(గూలిచి, గండసంతతుల్
దొల(చి. తెవుళ్ళ నాధులను దూల్చి, సుగంబులు నించి. దుఃఖముల్
బలిమి నడంచి, యిష్టమెడ(బాసిన గాసి నెడల్తువమ్మ! నీ
చలుపని దేది భక్తి నొకసారి నినుం దలపోయువానికిన్. 14

శ్లో. యస్త్వాం ధ్యాయతి. వేత్తి విందతి జపత్యాలోకతే చింతయ
త్యన్వేతి ప్రతిపద్యతే కలయతి స్తౌత్యాశ్రయ త్యర్చతి
యశ్చ త్ర్యంబకవల్లభే తవగుణా నాకర్ణయత్యాదరాత్
తస్య శ్రీ ర్నగృహాదపైతి విజయ స్తస్యాగ్రతో ధావతి. 15

మ॥ నిను ధ్యానించుచు, నిన్నెఱుంగుచును, దా నీవంచు, వించున్నినున్
గనుచు, న్నినెన్నె జపించుచున్, దల(చుచున్, మన్నించివెన్నాడుచున్
నిను గీర్తించుచు నీగుణాళి వినుచున్ నిన్నిల్పి పూజించు వా
నిని శ్రీ వీడదు; సర్వకార్యజయమున్ సిద్ధించు(గా శాంభవీ! 15

శ్లో. కిం కిం దుఃఖం దనుజదలిని క్షీయతే న స్మృతాయాం
కా కా కీర్తిః కులకమలిని ఖ్యాప్యతే న స్తుతాయాం
కా కా సిద్ధిః సురవరనుతే ప్రాప్యతే నార్చితాయాం
కం కం యోగం త్వయి న చినుతే చిత్తమాలంబితాయామ్. 16

చ॥ దనుజవిమర్దినీ! నిను సతంబు స్మరించిన దుఃఖముండునే?
నినుఁగులపద్మినిన్ బొగడ నేర్చినఁగీర్తులు గల్గుటబ్రిమే?
నిను సురసన్నుతన్ గొలువ నిచ్చలు సిద్ధులు చెంతనుండవే?
మనసున నీకిదం గగనమా? శివవల్లభ! యోగభాగ్యముల్. 16

శ్లో. యే దేవి దుర్ధరకృతాంత ముఖాంతరస్థాః
యే కాళి కాలఘనపాశ నితాంతబద్ధాః
యే చండి చండగురు కల్మషసింధుమగ్నాః
తాన్పాసి మోచయసి తారయసి స్మృతైవ. 17

గీ॥ కడఁగి విడిపింతు యమముఖగ్రస్తునైన;
వదలఁజేయుదు యమపాశబద్ధునైన;
ఉరుకలుషవార్ధిమగ్నుల నుద్ధరింతు;
స్మరణమాత్రాన శ్రీదేవి! చండి! కాళి! 17

శ్లో. లక్ష్మీవశీకరణచూర్ణసహోదరాణి
త్వత్పాదపంకజరజాంసి చిరం జయంతి
యాని ప్రణామమిళితాని నృణాం లలాటే
లుంపంతి దైవలిఖితాని దురక్షరాణి 18

గీ॥ నతులతోఁగూడి నొసఁటను నలువ చెడుగు
వ్రాతలనె మాపు నెది; శ్రీని వశము చేయు
చొక్కపొడులకు నెది తోడిచూలొ; యట్టి
నీ యడుగుఁదమ్మిదూళికి నిత్యజయము. 18

శ్లో. రే మూఢాః కిమయం వృథైవ తపసా కాయః పరిక్లిశ్యతే
యజ్ఞైర్వా బహుదక్షిణైః కిమితి రే రిక్తీక్రియంతే గృహాః
భక్తిశ్చేదవినాశినీ భగవతీ పాదద్వయీ సేవ్యతాం
ఉన్నిద్రాంబురుహాతపత్రసుభగా లక్ష్మీః పురో ధావతి. 19

శా॥ మొద్దా! కాయముఁగష్టపెట్టకు తపంబుల్సేసి. జన్నంబులన్
దద్దెల్సేయకు మిల్లు గుల్లగు మహార్థమ్మాది; దేవ్యంఘ్రిలన్
నిద్దాబత్తిని గొల్చికొమ్ము, సిరియే నీర్పుట్టువన్గొడుతో
నొద్దన్ముందునఁబర్వులెత్తు విను మాయూటాటలన్మానుమా. 19

శ్లో. యాచే న కంచన న కంచన వంచయామి
సేవే న కంచన నిరస్తసమస్తదైన్యః
శ్లక్ష్ణం వసే మధురమద్మి భజే వరస్త్రీః
దేవీ హృది స్ఫురతి మే కుల కామధేనుః. 20

గీ॥ దేవి నాపాలి కులకామధేనువుండ
నొరుల వేడను, వచింప. నొరుఁగొలుపను.
కమ్మఁగాఁదిందు, కోరిన క్రొమ్మఁగూడి
కొందు, సుగముందు, నాకెందుఁగుందు లేదు. 20

శ్లో. నమామి యామినీనాథ లేఖాలంకృత కుంతలామ్
భవతీం భవసంతాప నిర్వాపణ సుధానదీమ్.

ఇతి
శ్రీ మహాకవి కాళిదాసకృత దేవీఘటస్తవః

గీ॥ త్రిపురసుందరి! రేఱేని రేకతొడవు
గల నెరులదాన! యిదె నమస్కారమమ్మ!
పుట్టుసావుల వేండ్రిము మట్టుపెట్టు
చవివఱద! యిదె నా నమస్కారమమ్మ! 21

ఇది
మహాకవి శ్రీ కాళిదాసుని దేవీ ఘటస్తవమునకు
శ్రీ శ్రియానంద నాథాపరనాముఁడు, ఈశ్వర సత్యనారాయణశర్మ
తెనుఁగుఁజేత.

—

(4)

శ్రీ దేవ్యంబాస్తవము

—: o :—

శ్లో. యా మామనంతి మునయః ప్రకృతిం పురాణీం
విద్యేతి యాం శ్రుతిరహస్యవిదో వదంతి
తా మర్థపల్లవిత శంకరరూపముద్రాం
దేవీ మనన్యశరణః శరణం ప్రపద్యే. 1

మ॥ జగదారంభక, యాదిశూన్యయని ప్రస్తావింతు రేమెన్మునుల్,
నిగమార్థజ్ఞులు జ్ఞానరూపయని యేనిత్యంబు ప్రశంసింతు, రా
భగవచ్ఛంకర వామదేహమగుచు న్భాసిల్లు నాతల్లి, న
న్యగతింగానని నేను నీవె శరణంబంచున్ సదా కొల్చెదన్. 1

శ్లో. అంబ! స్తవేషు తవతావ దకర్తృకాణి
కుంఠీభవంతి వచసామపి గుమ్ఫనాని
డింభస్య మే స్తుతి రసా వసమంజసా పి
వాత్సల్యనిఘ్నహృదయాం భవతీం ధినోతు. 2

చ॥ భగవతి! నిన్నుతించు పనిపట్టని వాక్కులు ప్రౌఢిసంపదం
దగినను వ్యర్థమై చనును, తల్లిరో! నాపలుకట్టిప్రౌఢిమన్
దగనిది యైన, బిడ్డనుడి తల్లికిఁబోలెను వత్సలత్వసౌ
భగహృదయ న్నినుందనుపుపాటిది యెందుకుఁగాదు భారతీ! 2

శ్లో. వ్యోమేతి బిందురితి నాద ఇతీందులేఖా
రూపేతి వాగ్భవతనూరితి మాతృకేతి
నిస్స్యందమాన సుఖబోధ సుధాస్వరూపా 3
విద్యోతసే మనసి భాగ్యవతాం జనానాం.

చ॥ స్రవదవబోధశర్మసుధ చక్కని రూపగు నీవు, పుణ్యభ
క్తవరులకేస్ఫురింతు కదె, తల్లి! నభంబుగ, నాదబిందురూ
పవుగను షోడశీకళగ, వాగ్భవదేహవుగాఁగ, మాతృకా 3
త్మవుగను, జక్రిషట్కగతి ధ్యానము చేసెడి వేళ, నంబికా!

శ్లో. అవిర్భవత్పులకసంతతిభిః శరీరైః
నిస్యందమానసలిలై ర్నయనైశ్చ నిత్యం
వాగ్భిశ్చ గద్గదపదాభి రుపాసతే యే
పాదౌ తవాంబ భువనేషు త ఏవ ధన్యాః. 4

గీ॥ గగురు మేనులతోడ, నీర్గాఱు కన్ను
జంటతోడుత, గద్గదస్వరముతోడ
నిత్యము న్నీపదముఁ గొల్చు నిర్మలాత్ము
లే కృతార్థులు జగముల; లోకమాత! 4

శ్లో. వక్త్రం యదుద్యత మభిష్టుతయే భవత్యాః
తుభ్యం నమో యదపి దేవి శిరః కరోతి
చేతశ్చ యత్త్వయి పరాయణ మంబ తాని
కస్యాపి కైరపి భవంతి తపోవిశేషైః. 5

గీ॥ త్రిపుర! నిన్గొనియాడ యత్నించు నోరు,
నీకు మ్రొక్కెడి శిరమును, నీకె యిడిన
మనసు, నెవనికొ, యేతపోమహిమమునొ,
వెలయు; నెల్లర కిలలోన వెలయవమ్మ! 5

శ్లో. మూలాలవాలకుహరా దుదితా భవాని
నిర్భిద్య షట్సరసిజాని తటిల్లతేవ
భూయోపి తత్ర విశసి ధ్రువమండలేందు
నిస్స్యందమాన పరమామృత తోయరూపా. 6

మ॥ ఇరవౌ మూలబిలంబునుండి శివరాణీ! లేచి షట్పద్మముల్
వరుస న్దాఁటియుఁ జంచలాలతిక తేవన్ వేయిపత్రిలదౌ
సరసీజంబునఁ జంద్రమండలగలత్సారామృతాకారవై
మరల న్నీకుహరంబుఁ జొత్తువు కదే మాయమ్మ! శ్రీసుందరీ! 6

శ్లో. దగ్ధం యదా మదనమేక మనేకధా తే
ముగ్ధః కటాక్షవిధి రంకురయాం చకార
ధత్తే తదా ప్రభృతి దేవి లలాటనేత్రం
సత్యం హ్రియైవ ముకుళీకృత మిందుమౌళిః. 7

గీ॥ కాలి పోయిన మదను నొక్కనినె నీదు
కల్కిఁ క్రేగ న్ననేకులు గాఁగ మొలఁ
జేసినది గోలె, నెలతాల్పు సిగ్గునఁ దన
నెన్నొసఁటి యగ్గికన్మూసికొన్న వాఁడు. 7

శ్లో. అజ్ఞాతసంభవ మనాకలితాన్వవాయం
భిక్షుం కపాలిన మవాసస మద్వితీయం
పూర్వం కరగ్రహణమంగళలో భవత్యాః
శంభుం క ఏవ బుబుధే గిరిరాజకన్యే 8

గీ॥ పుట్టుగోలములు తెలియని పుట్టెతాల్పుఁ,
దిరిపెకానిని, వేఱొక్క దిక్కులేని
యంగమొలవాని నీదు కల్యాణమునకు
మునుపెవఁ డెఱుంగును శంభుని? భూధర సుత! 8

శ్లో. చర్మాంబరంచ శవభస్మవిలేపనంచ
భిక్షాటనంచ నటనంచ పరేతభూమౌ
భేతాలసంహతి పరిగ్రహతాచ శంభోః
శోభాం బిభర్తి గిరిజే తవ సాహచర్యాత్. 9

ఆ॥వె॥ పీన్గుబుగ్గి పూఁత, బిచ్చయుఁ దోల్వల్వ,
కాటియాట, బూచిగముల లంకె,
యిన్ని యున్న నీదు నెనయికయే కదా
నీ మగనికి సొబగు నించు నగజ! 9

శ్లో. కల్పోపసంహరణకేళిషు పండితాని
చండాని ఖండపరశోరపి తాండవాని
ఆలోకనేన తవ కోమలితాని మాతః
లాస్యాత్మనా పరిణమంతి జగద్విభూత్యై. 10

గీ॥ అఖిల సంహారలీలా సమర్థములగు
ప్రళయహరు నుగ్రతాండవములు సయితము
నీదు చూపులఁ జల్లనై నిఖిలరక్ష-
కైన లాస్యమ్ముగా మాఱె నమ్మ! గిరిజ! 10

శ్లో. జంతోరపశ్చిమతనో స్సతి కర్మసామ్యే
నిశ్శేషపాపపటలచ్ఛిదురా నిమేషాత్
కల్యాణి దేశికకటాక్షసమాశ్రయేణ
కారుణ్యతో భవతి శాంభవవైధదీక్ష. 11

గీ॥ పాపపుణ్యసమత్వము వఱలి, ముందు
పుట్టువుల్లేని ప్రాణికే, పుట్టుకట్లు
త్రుంచు భగవత్యుపాసన దొరకునమ్మ! 11
గురుకటాక్షముచేత నీ కరుణచేత.

శ్లో. ముక్తావిభూషణవతీ సవవిద్రుమాభా
యచ్చేతసి స్ఫురతి తారకితేవ సంధ్యా
ఏకస్సఏవ భువనత్రియసుందరీణాం
కందర్పతాం వ్రజతి పంచశరీం వినాపి. 12

గీ॥ క్రొంబగడపు లతను బోలు డంబు గలిగి
ముత్తెపునగల నొప్పు నిన్ జిత్తమందుఁ
జుక్కలంగూడు సందెగాఁ జూచువాఁడె
లేమలకుఁ బూవుటమ్ములు లేని మరుఁడు. 12

శ్లో. యే భావయంత్యమృతవాహిభి రంశుజాలైః
అప్యాయమాన భువనా మమృతేశ్వరీం త్వాం
తే లంఘయంతి నను మాత రలంఘనీయాం
బ్రహ్మాదిభిః సురవరై రపి కాలకక్షమ్. 13

గీ॥ అమృతముం జాలువార్చు కరముల, దేహ
తృప్తి యొనరించు నిను నమృతేశ్వరినిగఁ
దలఁచువార లజాదిత్రిదశవరులను
దాఁటలేని భవంబును దాఁటఁగలరు. 13

శ్లో. య స్స్ఫాటికాక్షగుణపుస్తకకుండికాఢ్యాం
వ్యాఖ్యాసముద్యతకరాం శరదిందుశుభ్రాం
పద్మాసనాంచ హృదయే భవతీ ముపాస్తే
మాత స్సవిశ్వకవితార్కిక చక్రవర్తీ. 14

గీ॥ తమ్మిపీఁట, శరచ్చంద్రధవళిమఁదగి
పాణులన్ గిండి, పొత్తము, స్ఫటికమాల,
జ్ఞానముద్ర, గలట్టు నిన్ సంస్మరించు
సన్నరుఁడె కవితార్కిక చక్రవర్తి. 14

శ్లో. బర్హావతంసయుత బర్బర కేశపాశాం
గుంజావళీకృత ఘనస్తనహారశోభాం
శ్యామాం ప్రవాళవదనాం సుకుమారహస్తాం
త్వామేవ నౌమి శబరీం శబరస్య జాయాం. 15

గీ॥ బిరుసు కొప్పున నెమ్మిలిపురియు. నిండు
గుబ్బల గురిజసరిసొరుఁ, గోముకేల్లఁ
బగడపుంజిగి నోరును వఱలు చామ
వన్నె వనదుర్గ! నీకె నా వందనములు. 15

శ్లో. అర్ధేన కిం నవలతాలలితేన ముగ్ధే
క్రీతం విభోః పరుషమర్థమిదం త్వయేతి
ఆళీజనస్య పరిహాసవచాంసి మన్యే
మందస్మితేన తవ దేవి జడీభవంతి. 16

గీ॥ గోల! క్రొందీవవలె నతికోమలమగు
సాము మేనిచ్చి, దురుసైన సామి మేను
గొఁటివే, దేవి! యని కేలిగొట్టు సకుల
యాటలడఁగెను నీమందహాసముననె. 16

శ్లో. బ్రహ్మాండబుద్బుద కదంబక సంకులోయం
మాయోదధి ర్వివిధతత్త్వతరంగ మాలః
ఆశ్చర్యమంబ ఝడితి ప్రళయం ప్రయాతి
త్వద్ధ్యానసంతతి మహాబడబాముఖాగ్నౌ. 17

గీ॥ అమ్మ! బ్రహ్మాండములె బుగ్గ, లఖిలతత్త్వ
ములె తరగలైన మాయాసముద్రి మిట్టె
నీ స్వరూపానుసంధాననియతి యనెడి
యమ్మహాబాడబాగ్నిలో నణఁగు; వింత! 17

శ్లో. దాక్షాయణీతి కుటిలేతి కుహారిణీతి
కాత్యాయనీతి కమలేతి కలావతీతి
ఏకా సతీ భగవతీ పరమార్థతోపి
సందృశ్యసే బహువిధా నను నర్తకీవ. 18

గీ॥ కమల, కుటిల, కుహారిణి, కత్యయనుని
బొట్టియ, కలావతియు, దక్షపుత్రి, యనఁగఁ
పలుగతుల నాఁటకత్తియవలెను బొల్తు;
తత్త్వమునఁజూడ నీవొకర్తవె; భగవతి! 18

శ్లో. ఆనందలక్షణ మనాహతనామ్ని దేశే
నాదాత్మనా పరిణతం తవ రూప మీశే
ప్రత్యఙ్ముఖేన మనసా పరిచీయమానం
శంసంతి నేత్రసలిలైః పులకైశ్చ ధన్యాః 19

గీ॥ అమ్మ! సుఖమయమైన నీ యాకృతి నెద
నాదరూపమ్ము గాఁగ నంతర్ముఖాత్మ
ననుభవించిన ధన్యులు నిను నుతింత్రు
మోదబాష్పాలతో గగుర్పొడుపుతోడ. 19

శ్లో. త్వం చంద్రికా శశిని తిగ్మరుచౌ రుచిస్త్వం
త్వం చేతనాసి పురుషే పవనే బలం త్వం
త్వం స్వాదుతాసి సలిలే శిఖిని త్వమూష్మా
నిస్సారమేవ నిఖిలం త్వదృతే యది స్యాత్. 20

గీ॥ నీవె, నెలఁజిగి, ప్రొద్దున నిగ్గు. నాత్మ
సత్తయున్, గాలి బలమును, జలముల రుచి,
యగ్గి వేడిమి, యౌదు; నీ వపసరిలిన
నఖిల మప్పుడె నిస్సారమగును; తల్లి! 20

శ్లో. జ్యోతీంషి యద్దివి చరంతి యదంతరిక్షం
సూతే పయాంసి యదహిర్ధరణీంచ ధత్తే
యద్వాతి వాయు రనలో యదుదర్చిరాస్తే
తత్సర్వమంబ తవ కేవల మాజ్ఞయైవ. 21

గీ॥ ఆకసంబున గ్రహచార, మంబరంబు
వాన కురియుట, శేషుని వసుధమోత,
గాలి వీచుట, యగ్ని యుజ్జ్వాలి యగుట
యనెడి సర్వంబు నీదు చండాజ్ఞ; తల్లి! 21

శ్లో. సంకోచ మిచ్ఛసి యదా గిరిజే తదానీం
వాక్తర్కయోస్త్వమసి భూమి రనామరూపా
యద్వా వికాసముపయాసి యదా తదానీం
త్వన్నామరూపగణనాః సుకరా భవంతి. 22

గీ॥ మడఁగఁజూచెదవేని నామంబు రూపు
నడఁగి యూహకు మాటకు నందరావు,
రూపువడెదేని నీనామ రూపగణన
మాకు సులభంబు; గిరిసుతా! మంగళాంగి! 22

శ్లో. భోగాయ దేవి భవతీం కృతినః ప్రణమ్య
భ్రూకింకరీకృత సరోజగృహాః సహస్రాః
చింతామణి ప్రచయ కల్పిత కేళిశైలే
కల్పద్రుమోపవన ఏవ చిరం రమన్తే. 23

గీ॥ భోగములు గోరి నిను మొక్కు పుణ్యులు, తమ
బొమల సన్నల వేలు లచ్చమలు కొలువ,
నీఁగిరామలలొప్పెడి యీఁగిచెట్ల
హౌసు పూఁదోఁటలోఁ దడువాడుకొంద్రు. 23

శ్లో. హర్తుం త్వమేవ భవసి త్వదధీన మీశే
సంసారతాపమఖిలం దయయా పశూనాం
వైకర్తనీ కిరణసంహతి రేవ శక్తా
ఘర్మం నిజం శమయితుం నిజయైవ వృష్ట్యా. 24

గీ॥ పాశబద్ధుల భవతాప మీశ! నీయ
ధీన; మదిదయతోనీవతీర్పఁదగుదు;
సూర్యసంతాపమడఁపఁగ సూర్యకిరణ
జనితవర్షంబె భగవతీ! శక్తము కద. 24

శ్లో. శక్తిః శరీర మధిదైవత మంతరాత్మా
జ్ఞానం క్రియా కరణమాసనజాల మిచ్ఛా
ఐశ్వర్య మాయతన మావరణాని చ త్వం
కిం తన్నయద్భవసి దేవి శశాంకమౌళేః 25

చ॥ జననిరో! చంద్రశేఖరుని శక్తులు, మేను, పరస్వరూపమున్
స్వనిహితచేతనత్వమును. జ్ఞానము, నింద్రియముల్, మనం
బు, నునికి, చేష్ట. వృత్తియు. విభూతియునుంబరివారవర్గమీ
వనఁదగు; వానిదన్న దదియుంతయు నీవ కదా, మహేశ్వరీ! 25

శ్లో. భూమౌ నివృత్తి రుదితా పయసి ప్రతిష్ఠా
విద్యానలే మరుతి శాంతి రతీతశాంతిః
వ్యోమ్నీతి యాః కిల కలాః కలయంతి విశ్వం
తాసాం హి దూరతరమంబ పదం త్వదీయం. 26

చ॥ అవనిని గల్గు నిల్కడయు, నప్పుల గొప్పయు. నిప్పు తేజు, గం
ధవహుని శాంతియున్, హరిపదంబున మీఱెడి నిర్మలమ్మ, న
న్నవి యఖిలంబుఁదాల్చు కళలై నను, బైఁబడి వానికెంతయో
దవుదవులందు నీదయిన త్రాణము పొల్చును, విశ్వకారిణీ! 26

శ్లో. యావత్పదం పదసరోజయుగం త్వదీయం
నాంగీకరోతి హృదయేషు జగచ్ఛరణ్యే
తావద్వికల్పజటిలాః కుటిలప్రకారాః
తర్కగ్రహాః సమయినాం ప్రలయం న యాంతి. 27

గీ॥ నీ యడుగుఁదమ్మిదుగ యెద నిల్వనంత
వఱకు నరమరచిక్కులు వక్రగతులు
నేచు నొఁగాదులనెడి పిశాచములకు
సమయవాదుల మదులందుఁజావు రాదు. 27

శ్లో. నిర్దేవయాన పితృయాన విహార మేకే
కృత్వా మనః కరణమండలసార్వభౌమం
యానే నివేశ్య తవ కారణపంచకస్య
పర్వాణి పార్వతి నయంతి నిజాసనత్వమ్. 28

చ॥ నగసుత! ఇంద్రియాధిపమనస్సును దష్కరహవ్యకవ్యల
భ్యగతులు దేవయాన పితృయానములందు మెలంగనీక, చ
క్కఁగ నిలఁజేసి, నీదయిన కారణపంచకయానమందె, గ
ద్దెగ నిడి యుత్సవంబులను దీర్తురు కొందఱు పుణ్యులంబికా! 28

శ్లో. స్థూలాసు మూర్తిషు మహీప్రముఖాసు శంభోః
కస్యాశ్చ నాపి తవ వైభవ మంబ యస్యాః
పత్యాగిరామపి న శక్యత ఏవ వక్తుం
సాపి స్తుతా కిల మయేతి తితిక్షితవ్యం. 29

గీ॥ ఏపె వైభవ మావిరాడ్రూపశివుని
యష్టమూర్తుల నొకదానికైన లేదా
యట్టి నిన్మెచ్చ వాక్పతియైనఁ జాలఁ
డేను బూనితి నది క్షమియింపఁదగును. 29

శ్లో. కాలాగ్నికోటిరుచిమంబ షడధ్వశుద్ధౌ
ఆప్లావనేషు భవతీ మమృతౌఘవృష్టిం
శ్యామాం ఘనస్తనతటాం సకలీకృతౌ చ
ధ్యాయంత ఏవ జగతాం గురవో భవంతి. 30

మ॥ నినుఁ గాలానిలకోటిభాసురనుగా, నిత్యంబు షట్చక్రభే
దనమందున్, సుధ జల్లులాగునను మూర్ధాంభోజనేకంబునం
దున, ధ్యానమ్మున నిబ్బరంపు బెదకంతుల్గల్గు శ్యామాంగిగాఁ
గను యోగుల్ త్రిజగద్గురుత్వపదవింగన్నారు హో శాంభవీ! 30

శ్లో. విద్యాం పరాం కతిచిదంబర మంబ కేచిత్
ఆనందమేవ కతిచి త్కతిచిచ్చ మాయాం
త్వాం విశ్వమాహు రపరే వయ మామనామః
సాక్షదపారకరుణాం గురుమూర్తి మేవ. 31

మ॥ నిను వాగీశ్వరిఁగాఁ జిదంబరముఁగా నిన్ శర్మరూపంబుగా
నిను మాయామయిఁగా విరాట్తనువుఁగా, నిక్కంబుగా నెవ్వరె
ట్లనినన్, నేనా యపారసత్కరుణతో నజ్ఞాననిర్మూలనం
బొనరింపం గురుమూర్తియే యెదురుగా నున్నట్లు భావించెదన్. 31

శ్లో. కువలయదళనీలం బర్బరస్నిగ్ధకేశం
పృథుతరకుచభారక్రాంతకాంతావలగ్నం
కిమిహ బహుభిరుక్తై స్త్వత్స్వరూపం పరం నః
సకలజనని మాతః సంతతం సన్నిధత్తాం. 32

మ॥ పలుమాటల్మఱియేల; విన్మ తుది సంప్రార్థ్యంబిదే నల్లక
ల్వల చామంధగు వన్నె, నున్పు బిఘసై బాగౌనెరుల్ గొప్ప చ
న్నుల పూటమునఁ గ్రుంగునెన్నడుమునన్ శోభిల్లు నీదైన శ్యా
మలరూపంబు సతంబు మాకనుల కిమ్మా! లోకమాతా! సతీ! 32

ఇతి

మహాకవి శ్రీ కాళిదాసకృత దేవ్యంబాస్తవః

ఇది

మహాకవి శ్రీకాళిదాసుని "అంబాస్తవమునకు
శ్రీ శ్రీయానందనాథాపరనాముఁడు
ఈశ్వర సత్యనారాయణశర్మ
తెనుఁగుఁజేఁత.

—:o:—

(5)

శ్రీ సకల జననీస్తవము

—:o:—

శ్లో. అజానంతో యాంతి క్షయ మవశ మన్యోన్యకలహైః
అమీ మాయాగ్రంథౌ తవ పరిలుఠన్తస్సమయినః
జగన్మాతర్జన్మజ్వరమయతమఃకౌముది వయం
నమస్తే కుర్వాణాః శరణముపయామో భగవతీమ్. 1

శా॥ మాయాగ్రంథిని జిక్కి విప్పుకొను సామర్థ్యంబు లేకజ్ఞులై
హేయాన్యోన్యవివాదులై సమయులే యేఁజెల్ల! కోల్పోదురో
తాయీ! పుట్టుపుకాఁకమబ్బెదవు జ్యోత్స్నా! నీకివే జోతముల్
మాయన్ముంపకుమమ్మ! లోకములయమ్మా! దిక్కు నీవే సుమా. 1

శ్లో. వచస్తర్కాగమ్య స్వరసపరమానంద విభవ
ప్రబోధాకారాయ ద్యుతికలిత నీలోత్పలరుచే
శివస్యారాధ్యాయ స్తనభరవినమ్రాయ సతతం
నమస్తస్మై కస్మై చన భవతు ముగ్ధాయ మహసే. 2

చ॥ పలుకున కుహకందని యపారసుఖంబును జ్ఞానమన్నవే
నిలువయినట్టిదై, యసితనీరజసన్నిభమౌచుఁజన్నువ్రే
గలమఁగ వంగు నడుమ్ముగలదై శివ పూజ్యమునైన యొక్క మం
జులతరమైన తేజునకు జోతలు నిత్యమొనర్తు భక్తితోన్. 2

శ్లో. అనాద్యన్తా భేదప్రణయరసికాపి ప్రణయినీ
శివస్యాసీర్యత్త్వం పరిణయవిధౌ దేవి గృహిణీ
సవిత్రీ భూతానామపి యదుదభూశ్శైలతనయా 3
తదేతత్సంసారప్రణయన మహానాటకసుఖమ్.

చ॥ తొలుతయు నంచునుంగనఁగఁదోఁచని దానవు గాన, భిన్నతం
దలఁగెడి వేడ్క గల్గియును స్థాణుసతీత్వము, లోకమాతవై
చెలఁగియు శైలజాత్వమును జెందుటయుంగన, సృష్టిపేరి యి 3
బ్బలితపునాటకంబు జరుపన్ మొలతెంచిన సంబ్రమే కదా.

శ్లో. బ్రువంత్యేకే తత్త్వం భగవతి సదన్యే విదు రసత్
పరే మాతః ప్రాహుస్తవ సదసదన్యే సుకవయః
పరే నైతత్సర్వం సమభిదధతే దేవి సుధియః
తదేతత్త్వన్మాయావిలసిత మశేషం నను శివే. 4

ఉ॥ అమ్మ! ప్రధానమంచొకరు, నాత్మవటంచును నొక్కఁ, రీప్రపం
చమ్మని యొక్కఁ, రల్ల సదసత్తులు రెండునటంచు నొక్కఁ, రీ
యిమ్ముననఁబల్కఁ, వేఱొకరివేవియుఁ గాదని యందు; రిట్టి భే
దమ్ములు చూడ నీవిలసితమ్ములు నీవగు మాయనే కదా. 4

శ్లో. లుఠద్గుంజాహారస్తనభర నమన్మధ్యలతికాం
ఉదంచద్ఘర్మాంభః కణగుణిత వక్త్రాంబుజరుచమ్
శివం పార్థత్రాణప్రవణ మృగయాకారగుణితం
శివా మన్వగ్యాంతీం శబర మహమన్వేమి శబరీమ్. 5

చ॥ మగఁడొక సింగఁడై యెలుకుమాదిరిఁ గ్రిడిని బోవనేగఁ దా
ను గురిజపేర్ల చన్నరువు నొక్కన పంగిన కౌనుదీవతో,
బుగిలెడి స్వేదబిందువులఁ బొల్పగు నెమ్మొగతమ్మి నిగ్గుతోఁ
దగిన కిరాతియై యతని దౌలెడి యావనదుర్గఁ గొల్చెదన్. 5

శ్లో. మిథః కేశాకేశిప్రథననిధనా స్తర్కఘటనాః
బహుశ్రద్ధాభక్తిప్రణయవిషయాః శాస్త్రవిదయః
ప్రసీద ప్రత్యక్షీభవ గిరిసుతే దేహి శరణం
నిరాలంబం చేతః పరిలుఠతి పారిప్లవ మిదమ్. 6

చ॥ అగసుత! తర్కశాస్త్రములనౌ సిగపట్టులఁ జావు; ధర్మశా
స్త్రగతుల నెంతొ భక్తియును శ్రద్ధయు లేక ఫలమ్ము లేదు; చి
త్తగతి స్వభావచంచలము; దానికి నూఁతయె లేదు; మ్రోల నా
కగపడుమా, ప్రసన్నవగుమా, శరణార్థిని నన్ను గావుమా. 6

శ్లో. శునాం వా వహ్నేర్వా ఖగపరిషదో వా యదశనం
కదా కేన క్వేతి క్వచిదపి న కశ్చిత్కలయతి
అముష్మిన్ విశ్వాసం విజహి హి మమాహన్నయ వపుషి
ప్రపద్యేథాశ్చేతః సకలజననీమేవ శరణమ్. 7

ఉ॥ ఎక్కడొ, యెందుచేతనొ, యదెప్పుడొ, యెట్టులొ జాఱిపోయి, యే
కుక్కలకో, హుతాశనునకో, ఖగపాళికొ, విందుచేయు నీ
డొక్కను నమ్మయుంథఁ డెవఁడున్; మనసా! యిటువంటి మేనిపై
మక్కువ వీడుమా; సకలమాతనె దిక్కని కొల్వుమా వెసన్. 7

శ్లో. తటిత్కోటి జ్యోతిర్ద్యుతిదలిత షడ్గ్రంథిగహనం
ప్రవిష్టం స్వాధారం పునరపి సుధావృష్టి వపుషా
కిమప్యష్టత్రింశత్కిరణ సకలీభూత మనిశం
భజే ధామ శ్యామం కుచభరనతం బర్బరకచమ్. 8

చ॥ ఇరుతిగముళ్ళకోన విదళించి యసంఖ్యతటిద్రుచిప్రభన్,
మరల సుధాస్రుతుల్వెలయ మైఁగొని స్వాలయమైన యాజ్ఞలోఁ
జొరఁబడి, ముప్పదెన్మిదగు చొక్కపుఁగళ్కులఁగ్రమ్మ నొక్క బ
ర్బరకచఁజంటిబర్వునను వంగిన చామనతేజుఁగొల్చెదన్. 8

శ్లో. చతుష్పత్రాంతష్షడ్దళపుట భగాన్త స్త్రివలయ
స్ఫురద్విద్యుద్వహ్ని ద్యుమణి నియుతాభ ద్యుతిలతే
షడశ్రం భిత్వాదౌ దళదళమథ ద్వాదశదళం
కిళాశ్రంచ ద్వ్యశ్రం గతవతి నమస్తే గిరిసుతే. 9

సీ॥ ఆధారపద్మంబునం దాఱుకోణమ్ము
లమరు కర్ణికయందు నధివసించి,
ముచ్చుట్లఁబొల్చి మెర్మలు నగ్గి వేవెల్గు
లెన్నియో వెల్గెడి చెన్నుతోడ-
వరలు నోవెల్గుతీవ! యాఱురేకులఁ
బొల్చు స్వాధిష్ఠానమును గతించి
మఱిఁబదిరేకులమణిపూరముందాఁటి,
పదిరెండుదళముల పద్మమనెడి
యాయనాహతమ్ము, నటుపైని బదియాఱు
దళములదివిశుద్ధజలజ, మంత
నాజ్ఞపేరి దళయుగాంబుజమును మీఱి
యరుగు నీకు నతులు గిరితనూజ!. 9

శ్లో. కులం కేచిత్ప్రాహూ ర్వపురకుల మన్యే తవ బుధాః
పరే తత్సంభేదం సమభిదధతే కౌల మపరే
చతుర్ణామప్యేషాముపరి కిమపి ప్రాహూ రపరే 10
మహామాయే తత్త్వం తవ కథమమీ నిశ్చినుమహే.

చ॥ జననిరొ! నీస్వరూపమును శక్తియటంచు శివుండటంచుఁద
ద్ఘనతరసంగమంబనుచుఁగౌలమటంచును గొందఱంద్రు; కా
దని, మఱికొందఱా పవయిదటంద్రు; మహత్తర మాయవైన నీ 10
యునికి నిజంబెఱుంగ నెటులోపుదు మజ్ఞులమైన మేముమా!

శ్లో. షడధ్వారణ్యానీం ప్రళయరవికోటి ప్రతిరుచా
రుచా భస్మీకృత్య స్వపదకమలప్రహ్వాశిరసామ్
వితన్వానః శైవం కిమపి వపు రిందీవరరుచిః
కుచాభ్యామానమ్రస్తవ పురుషకారో విజయతే. 11

ఉ॥ అమ్మ! లయార్కకోటిరుచి కన్గలహా రుచితోడ నాఱుమా
ర్గమ్ములకోనఁగాల్చి, పదకంజనతాళికి నెన్నరాని శై
వమ్మగు దేహమీయఁదగి, భాసురనీలసరోజదీప్తి దీ
ప్తమ్మయి చన్నుబర్వునను వ్రాలిన నీపరశక్తి మేటిలున్. 11

శ్లో. మనుష్యాస్తిర్యంచో మరుత ఇతి లోకత్రయమిదం
భవాంభోధౌ మగ్నం త్రిగుణలహరీకోటి లుఠితమ్
కటాక్షశ్చేదద్య క్వచన తవ మాతః కరుణయా
శరీరీ సద్యోయం వ్రజతి పరమానందతనుతామ్. 12

గీ॥ పుట్టుకడలిని మున్గి యిమ్ముజ్జగమ్ము
త్రిగుణకల్లోలతతిఁబడి తేల లేదు;
నీకృపాదృష్టి నేఁడింత నెఱపుదేని
తడయకీజీవుఁడానందతనుత నొందు. 12

శ్లో. ప్రియంగు శ్యామాంగీ మరుణతరవాసః కిసలయామ్
సమున్మీలన్ముక్తాఫల బహుళనేపథ్య సుభగామ్
స్తనద్వంద్వస్ఫారస్తబకనమితాం కల్పలతికామ్
సకృద్ధ్యాయన్త్స్వాం దధతి శివచింతామణిపదమ్ 13

చ॥ సరసపుఁ బ్రేంకణంబువలెఁ జామన మేగల నిన్నెఫందెదన్
బొరి నెఱచీరయే చివురు, ముత్తెపుసొమ్ముల విర్వియే ఫలాల్
గురుకుచయుగ్మమన్పువులగుత్తుల వంగును నెంచి, వేల్పుతీ
వ రహిఁదలంప నొక్కపరి వానికి శైవపదంబు గల్గదే. 13

శ్లో. ప్రకాశానందాఖ్యా మవిదితచరీం మధ్యపదవీం
ప్రవిశ్యైతద్ద్వంద్వం రవిశశిసమాఖ్యం కబళయన్
ప్రపశ్యోర్ధ్వంనాదంలయదహనభస్మీకృతకులః
ప్రసాదాత్తే జంతుః శివ మకులమంబ ప్రవిశతి. 14

చ॥ జననీ! రవీందులుం దెలియఁజాలని యాజ్ఞను జక్కఁ జొచ్చి యా
యినశశులుండు చోట్లు కబళించుచు బైఁదగు నాదభూమిఁదా
నెనయుచు నామరూపముల నేరిచి బూడిద చేసి, నామరూ
పనియతి లేని మంగళనివాసముఁ జొచ్చును దేహి నీకృపన్. 14

శ్లో. షడాధారావర్తై రపరిమిత మంత్రోర్మిపటలైః
లసన్ముద్రాఘోషై ర్బహువిధచల ద్దైవతయుతైః
క్రిమస్రోతోభిస్త్వం వహసి పరసాదామృతనదీ
భవాని ప్రత్యగ్రా శివచిదమృతాబ్ధిప్రణయినీ. 15

శా॥ తల్లీ! చక్రములాబుసుళ్ళఁబలు మంత్రాలే యలల్, ముద్రలే
మొల్లంబౌనుఱు, వెల్లవేల్పులె ఝుషంబుల్, సన్నుతాధారముల్
వెల్లుగ్గా, శివచిత్సుధాంబునిధినే ప్రేమించు శ్రీచక్రనా
మోల్లోలామృత పూతశైవలినివై యొప్పారఁగాఁబాఱుదే! 15

శ్లో. మహీ పాథో వహ్ని శ్వసన వియదాత్మేందురవిభిః
వపుర్భిర్గ్రస్తాంగై రపి తవ కియానంత మహిమా
అమూన్యాలోక్యం తే భగవతి నక్షత్రా ణ్యణురమాం
అనస్తాం ప్రాప్తాని త్వయి తు పరమవ్యోమ వపుషి. 16

గీ॥ అమ్మ! నీలోన నణఁగు సూక్ష్మాంశములగు
నష్టమూర్తులదౌ గొప్పయనఁగ నెంత?
పెన్బయలె మేనుఁగా నీవు వెలసి నపుడు
కడు నలకలివి యెటఁగనఁబడును? దేవి! 16

శ్లో. కలాం మాయాం ప్రజ్ఞాం సమయ మనుభూతిం సమరసం
గురుం పారంపర్యం వినయ ముపదేశం శివకథామ్
ప్రమాణం నిర్వాణం ప్రకృతి మభిభూతిం పరగుహామ్
విధిం విద్యా మాహుః సకలజననీమేవ మునయః. 17

సీ॥ సాదాఖ్యకళగఁబ్రజ్ఞగ మాయగాఁ
ప్రకాశవిమర్శసామరస్యమ్ముగాఁగ,
ఆచారముగఁదత్సుఖానుభూతిగఁ బరం
పరతోడవచ్చు సద్గురుఁడుగాఁగ
తదుపదేశమ్ముగాఁ దద్బోధగా, శివ
జ్ఞానదోపనిషత్తుగాఁ బ్రమాణ
ముగ, ముక్తిగఁ బ్రధానముగ, నభిభూతిగాఁ
బరసంవరణముగా బ్రహ్మగాఁగ

గీ॥ బ్రహ్మవిద్యగ నిను మునుల్ ప్రస్తుతింతు
రనఁగ, నిను మించినది యించుకంత లేదు;
అఖిలమును నీస్వరూపంబ యనుట కాదె, 17
పూతకరుణాసమేత! శ్రీ లోకమాత!

శ్లో. ప్రలీనే శబ్దౌఘే తదను విరతే బిందువిభవే
తతస్తత్త్వే చాష్టధ్వనిపపురుపాధి స్వ్యపగతే
శ్రితే శాక్తే పర్వ్యాప్యానుకలిత చిన్మాత్రగహనాం
స్వసంవిత్తిం యోగీ రసయతి శివాఖ్యాం పరతనుమ్. 18

చ॥ పరుసఁగ నాదబిందువిభవంబులడంగఁగ నష్టనాదభా
సురవపురాశ్రియంబగుచు శోభిలు తత్త్వము చేతికంది, ధీ
వరుఁడగు యోగి, శక్తికళఁబట్టి చిదేకమహాటవీగతిన్
జరుగుచుఁదా శివుండనను జ్ఞానముతోడ సుఖించుచుండుఁగా! 18

శ్లో. పరానందాకారాం నిరవధిశివైశ్వర్యవపుషం
నిరాకారాం జ్ఞానప్రకృతి మపరిచ్ఛిన్నకరుణామ్
సవిత్రీం లోకానాం నిరతిశయధామాస్పదపథామ్
భవో వా మోక్షో వా భవతు భవతీమేవ భజతామ్. 19

చ॥ జననమె యిమ్ము; మోక్షమె యొసంగుము; తత్పరశర్మదేహవున్
గనఁగఁబ్రపంచరూపవును, జ్ఞాననిసర్గవు, రూపహీనవున్
వినతకృపానిధానమవు, విశ్వజనిత్రివి, ధామసీమవౌ
నినునెభజింప నిమ్ము నను; నీడగు చిత్తమె నాదు భాగ్యమౌ. 19

శ్లో. జగత్కాయే కృత్వా తదపి హృదయే తచ్చపురుషే
పుమాంసం బిందుస్థం తదపి వియదాఖ్యే చ గహనే
తదేతద్ జ్ఞానాఖ్యే తదపి పరమానందగహనే
మహావ్యోమాకారే త్వదనుభవశీలో విజయతే. 20

మ॥ జననీ! మూలమునుండి సక్రమముగాఁజక్రమ్ము లొండొంటిలో
ననువొప్పంగఁదతాత్మతంగనెడియ ట్లభ్యాసియై, యాటిటన్
ఘనవైహాయసరూపమైన పరమానందాత్మకాచ్ఛాటవిన్
నిను సేవించెడి వాఁడఖండసుఖియై నిత్యత్వముంజెందఁడే. 20

శ్లో. విధే వేద్యే విద్యే వివిధసమయే వేదగులికే
విచిత్రే విశ్వాద్యే వినయసులభే వేదజనని
శివజ్ఞే కూలస్థే శివపదవదాన్యే శివనిధే
శివే మాతర్మహ్యం త్వయి వితర భక్తిం నిరుపమామ్. 21

సీ॥ కౌలరూపిణి! వేదజాలశిఖాజ్ఞేయ!
వేదసారంబవై వెలయుదాన!
వివిధసదాచార! విద్యాస్వరూపిణి!
చిత్రచిత్రకృతులు చేయుదాన!

వేదత్రయీమాత! వినయసుఖావాప్య!
విశ్వమూలంబవై వెలుఁగు దాన!
సర్వమంగళ! శివస్థానప్రదాయిని!
ప్రలయమందును జేటుపడని దాన!
గీ॥ శ్రీశివజ్ఞానకలితవై చెలఁగుదాన!
అఖిలమంగళఖనివౌచు నలరుదాన!
పాటిలేనట్టి నీ పదభక్తి దాన
భాగ్యమిడి ప్రోవుమమ్మ! నీవాఁడఁగాన. 21

శ్లో. విధేర్ముండం హృత్వా యదకురుత పాత్రం కరతలే
హరిం శూలప్రోతం యదగమయదంసాభరణతామ్
అలంచక్రే కంఠం యదపి గరళేనాంబ గిరిశః
శివస్థాయాః శక్తేస్తదిదమఖిలం తే విలసితమ్. 22

ఉ॥ బమ్మసిరంబుఁద్రుంచి కరపాత్రముగాఁగయికొంట, వెన్నునిన్
ముమ్మొనవాలునందొలిచి మూపునకు న్నగచేసికొంట, క్ష్వే
ళమ్మును గంఠభూషణములాగునఁదాల్చుటయుం, గిరీశునం
దిమ్ముగనున్న శక్తివగు నీశ్వరి! నీదు విలాసమే కదా. 22

శ్లో. విరించాఖ్యా మాతః సృజసి హరిసంజ్ఞా త్వమవసి
త్రిలోకం రుద్రాఖ్యా హరసి వివిధసీశ్వరదశామ్
భవంతీ నాదాఖ్యా విహరసి చ పాశౌఘదళినీ
త్వమేవైకానేకా భవసి కృతిభేదైర్గిరిసుతే. 23

చ॥ జగదుదయావనాంతములు స్రష్టృరమాపతిరుద్రసంజ్ఞలం
దగ సపరించు చీశ్వరతఁదాల్తువు; భక్తుల సర్వపాపముల్
తెగఁగను నాదరూపిణివి; దేవి! యొకర్తవె యయ్యుఁగార్యభే
దగతులఁబెక్కురూపులను దాల్చి రహింతువు, శైలరాట్సుతా! 23

శ్లో. మునీనాం చేతోభిః ప్రముదితకషాయైరపి మనా
గశక్యం సంస్ప్రష్టుం చకితచకితైరంబ సతతమ్
శ్రుతీనాం మూర్ధానః ప్రకృతికఠినాః కోమలతరే
కథం తే విందంతే పదకిసలయే పార్వతి పదమ్. 24

చ॥ ప్రమదము నంది, యెంతో మధురమ్ములెయైనను గొంతు మౌనిచి
త్తములకె యందరానిదగు తావకధామము నెట్లుగా నిస
ర్గమునఁగఠోరమౌ శ్రుతిశిరస్సులెఱుంగుట? పార్వతీ! కిసా
లమృదుపదా! నితాంతమృదులా! లలితా! కలితాపహారిణీ! 24

శ్లో. తటిద్వల్లీం నిత్యా మమృతసరితం పారరహితాం
మలోత్తీర్ణాం జ్యోత్స్నాం ప్రకృతి మగుణగ్రంథి గహనాం
గిరాం దూరాం విద్యా మవినతకుచాం విశ్వజననీం
అపర్యంతాం లక్ష్మీమభిదధతి సంతో భగవతీమ్. 25

చ॥ తొలఁగని మించుతీవ, దరితోపని వేలుపుఁగూటియేఱునున్
మలుకలు లేని వెన్నెల, గౌనాలకుఁజిక్కనిదౌ ప్రధానమున్
బలుకులకున్దవౌ తెలివి, వ్రాలని చన్నుల లోకమాతయున్
బొలిమెరలేని కల్మి యని నొక్కి పచింతురు నిన్నె పండితుల్. 25

శ్లో. శరీరం క్షిత్యంభః ప్రభృతిరచితం కేవలమిదం
సుఖం దుఃఖం చాయం కలయతి పుమాంశ్చేతన ఇతి
స్ఫుటం జానానోపి ప్రభవతి న దేహీ రహయితుం
శరీరాహంకారం తవ సమయబాహ్యో గిరిసుతే. 26

చ॥ హిమగిరిపుత్త్రి! నీ సమయ మింతయెఱుంగని ప్రాణి, యీ శరీ
రము క్షితిముఖ్యభూతనికరంబుననైనది, దీనిచేనె, క
ష్టము సుఖమొందుచుండు నని స్పష్టమె యైనను, నేనటన్న దే
హమె యను భ్రాంతి వీడఁగ సమర్థుడు కాఁడది యేమిపాపమో. 26

శ్లో. పితా మాతా భ్రాతా సుహృదనుచర స్సద్మ గృహిణీ
వపుః క్షేత్రం మిత్రం దనమపి యదా మాం పజహతి
తదా మే భిందానా సపది భయమోహాంధతమసం
మహాజ్యోత్స్నే మాతర్భవ కరుణయా సన్నిధికరీ. 27

చ॥ నెలవెలుఁగట్లు వెల్గు జననీ! తలిదండ్రులుఁ దోడఁబుట్టువుల్
చెలులును భృత్యులున్ గృహము క్షేత్రముఁగాయము సొమ్ములెప్డునన్
వలవక వీడునో యపుడె పాయని మోహమయాంధకారముం
దొలఁచి కృపాపరాత్మవయి తోడయి యుండనె యుండుమీశ్వరీ! 27

శ్లో. సుతా దక్షస్యాదౌ కిల సకలమాతస్త్వముదభూః
సదోషం తం హిత్వా తదను గిరిరాజస్య దుహితా
అనాద్యంతా శంభో రపృథగపి శక్తి ర్భగవతీ
వివాహాజ్జాయాసీ త్యహహ చరితం వేత్తి తవ కః. 28

చ॥ తొలి తుది లేక యా శివునితో విడియుండని శక్తివయ్యు, మున్
గలిగితి దక్షపుత్త్రివయి; క్రన్నన నాతని తప్పుచేతనే
యలిగి తలంగి యద్రిసుతవై శివుఁ బెండిలియాడినావెటుల్
తెలియుట నీకతల్? భగవతీ! జగతీజనయిత్రి! వింతయౌ! 28

శ్లో. కణాస్తే దీప్తీనాం రవిశశికృశానుప్రభృతయః
పరం బ్రహ్మ క్షుద్రం తవ నియత మానందకణికా
శివాదిక్షిత్యంతం త్రివలయతనో స్సర్వముదరే
తవాస్తే భక్తస్య స్ఫురసి హృది చిత్రం భగవతి. 29

చ॥ భగవతి! నీద్యుతిన్ రవలె భాస్కరశశ్యనలాదులున్; పరం
బగు నలబ్రహ్మ మింతనలుసౌను భవత్సుఖమందు; ఈశివా
దిగ భువిదాఁక నిమ్ముకొను దేవిరో! త్ర్యండశరీరవైన నీ
దగు నుదరంబునందయిన నాశ్రితులోఁగనవత్తు వింతయో! 29

శ్లో. పురః పశ్చా దంతర్బహి రపరిమేయం పరిమితం
పరం స్థూలం సూక్ష్మం సకులమకులం గుహ్యమగుహమ్
దవీయో నేదీయ స్సదసదితి విశ్వం భగవతీ
సదా పశ్యంత్యాఖ్యా వహసి భువనక్షోభజననీ. 30

మ॥ మునువెన్కల్, వెలిలోనులున్, గొలఁదియునొమ్మల్లంబు, దోలెమ్మలా
వును, గుంపున్విడి, దాపునుంబయలు, దవ్వుంజేర్వయున్ మేలుఁగీ
డను నీవిశ్వము నీవె తాల్చెదవు పశ్యంత్యాఖ్య సార్థంబుగా
అనయమ్మున్ మఱి యీజగంబులను నల్లాడింతు వీవే కదా. 30

శ్లో. ప్రవిశ్య త్వన్మార్గం సహజదయయా దేశికదృశా
షడధ్వధ్వాంతౌఘ చ్ఛిదురగణనాతీతకరుణామ్
పరా మాజ్ఞాకారాం సపది శివయంతీం శివతనుమ్
స్వమాత్మానం ధన్యా శ్చిరముపలభంతే భగవతీమ్. 31

చ॥ కరుణ నిసర్గమౌ గురుని కన్కలిచే సమయాధ్వగాములై
యిరుతిగదారిమబ్బు తొలఁగించు దయామయి, నాజ్ఞరూపయా
పర, నపుడే శివైక్యపరభావము నిచ్చెడి నిన్ను, ధన్యులే
చిరమును దారి తప్పక భజింపఁగఁగల్గుదురమ్మ! యీశ్వరీ! 31

శ్లో. మయూఖాః పూష్ణీవ జ్వలన ఇవ తద్దీప్తికణికాః
పయోధౌ కల్లోలాప్రతిహతమహిమ్నీవ పృషతః
ఉదేత్యోదేత్యాంబ త్వయి సహ నిజైః సాత్వికగుణైః
భజంతే తత్వౌఘాః ప్రశమమనుకల్పం పరవశాః. 32

చ॥ తరగల నడ్డులేని బెడిదంపుఁబయోనిధిఁదూర, లగ్గి, మి
డ్గురులును, బొద్దునందుఁగళుకుల్వలె నీమహదాది తత్త్వముల్
పొరిఁబొరిఁబారతంత్ర్యమునఁ బుట్టుచుఁగును సాత్త్వికాంశవి
స్ఫురణముతోడ నీయడనె పో ప్రతికల్పమునందు నమ్మరో! 32

శ్లో. విధి ర్విష్ణు ర్బ్రహ్మ ప్రకృతి రణు రాత్మా దినకరః
స్వభావో జైనేంద్రః సుగతముని రాకాశమలినః
శివః శక్తిశ్చేతి శ్రుతివిషయతాం తాముపగతాం
వికల్పై రేభిస్త్వా మభిదధతి సంతో భగవతీమ్. 33

చ॥ సమయము, విష్ణుఁడుం, బ్రకృతి. బ్రహ్మణుజీవులు, సూర్యుఁ డగ్ని, య
భ్రము, జినదేవబుద్ధులు స్వభావము, శక్తి, శివుండు, నన్య భే
దముల నెసంగు నీవె శ్రుతికందమునందుఁ బ్రసిద్ధవంచు, సో
ద్దెముగ విచక్షణుల్భగవతీ! నినునే బుధులుగ్గడింతురిగా. 33

శ్లో. శివస్త్వం శక్తిస్త్వం త్వమసి సమయా త్వం సమయినీ
త్వమాత్మా త్వం దీక్షా త్వమయమణిమాదిర్గుణగణః
అవిద్యా త్వం విద్యా త్వమసి నిఖిలం త్వం కిమపరం
పృథక్తత్వం త్వత్తో భగవతి న వీక్షామహ ఇమే. 34

చ॥ శివుఁడన నీవు; శక్తియనఁజెల్లుదు వీవ; అవిద్య వీవు; వి
ద్యవు; సమయాఖ్య వీవ; అది తాల్చినదానవు; ఆత్మ వీవు; దీ
క్షవు; నణిమాదులీవె; నినుఁగావని వేఱొకఁడేది? సర్వమై
తివి; పరతత్త్వ మో భగవతీ! కనరాదిక మాకు వేఱుగా. 34

శ్లో. త్వయా యో జానీతే రచయతి భవత్యేవ సతతం
త్వయైవేచ్ఛత్యంబ త్వమసి నిఖిలా యస్య తనవః
గతా సామ్యం శంభో ర్వహతి పరమం వ్యోమ భవతే
తథాప్యర్ధంభూత్వా విహరతి శివస్యేతి కిమిదమ్. 35

ఉ॥ ఎవ్వఁడు నిన్నుఁగూడినపుడే యెఱుఁగున్; మఱి సృష్టి చేయు. నిం
కెవ్వని యిచ్ఛవీ; వెతని యెన్మిది మూర్తులు నీవు; గొప్పదౌ
నివ్వినురూపు నొందెదవొ యెవ్వని సాటిగ; అట్టి దానవీ
వవ్వినువాఁకతాల్పుమెయి నర్ధమన న్మరియాదయా? ఉమా! 35

శ్లో. అసంఖ్యైః ప్రాచీనైర్జనని జననైః కర్మవిలయాత్
కృతే జన్మన్యంతే గురువపుషమాసాద్య గిరిశమ్
అవాప్యాజ్ఞాం శైవీం క్రమతనురపి త్వాం విదితవాన్
నయేయం త్వత్పూజాస్తుతివిరచనైరేవ దివసాన్. 36

శా॥ అమ్మా! యెన్నియొ పుట్టువౌటను క్షయంబై కర్మ మింకిందు జ
న్మమ్మేమ్మ లేక గురుస్వరూపశివులోనం జేరినన్ బాగె; శై
వమ్మౌ నాజ్ఞను మళ్ళి పుట్టుటయినన్ ద్వద్జ్ఞానమే కల్గి, ని
త్యమ్ము న్నీపదపూజనస్తుతులచేతం బొద్దులంబుచ్చెదన్. 36

శ్లో. యత్తత్పత్రం కమలముదితం తస్య యా కర్ణికాఖ్యా
యోనిస్తస్యాః ప్రథితముదరే యత్తదోంకారపీఠమ్
తస్మిన్నంతః కుచభరనతాం కుండలీతః ప్రవృత్తాం
శ్యామాకారాం సకలజననీం సంతతం భావయామి. 37

చ॥ ఇరతిగరేకతామర జనించిన కర్ణికపేరి యోనిలో
పెరసినయట్టి యాప్రణవపీఠమునన్, గుచభారనమ్రియై
యురునుతి గాంచు కుండలినినుండి ప్రవర్తిలు శ్యామవర్ణ, ము
మ్మరమగు భక్తితో సకలమాతను నిన్నె తలంతు నిచ్చలున్. 37

శ్లో. భువి పయసి కృశానౌ మారుతే ఖే శశాంకే
సవితరి యజమానే వ్యష్టధా శక్తిరేకా
వహతి కుచభరాధ్యాం యావనమ్రాపి విశ్వం
సకలజనని సా త్వం పాహి మామిత్యవశ్యమ్. 38

చ॥ అరయఁగఁ బంచభూతములు, నర్కశశాంకులు, యాజియన్న, యా
యిరుచపులందు నొర్తెయగు నేపరశక్తి, యురోజయుగ్మసం
భరసతయయ్యు, నీసకలభారము నూనునొ. యట్టి నీవు న
న్నరయుచుఁ గావుమమ్మ! సకలాంబ! యిదేయిదె నిచ్చలమ్మమా! 38

ఇతి
శ్రీమన్మహాకవి కాళిదాసకృత సకలజననీస్తవః

ఇది
మహాకవి శ్రీ కాళిదాసుని సకలజననీస్తవమునకు
శ్రీ శ్రియానందనాథాపరనాముడు, ఈశ్వర సత్యనారాయణశర్మ
తెనుఁగుఁజేఁత
శ్రీ పరదేవతార్పణమస్తు

సంపూర్ణం
శ్రీ రాజరాజేశ్వరీ చరణారవిందార్పణమస్తు

ఉత్తరాంధ్రి ప్రింటర్సు, శ్రీకాకుళం.

పంచస్తవికిఁ జిన్న వివరణము.

లఘుస్తవము.

1 ఐంక్లీంసౌః అనునవి ప్రథమ ద్వితీయ తృతీయపాదములలో వరుసగా ప్రథమ ద్వితీయ తృతీయాక్షరములు. ఇవియె సర్వమంత్రశాస్త్రమునకు పునాదిరాళ్లయిన బాలామంత్రి బీజములు. వానినిందు గుప్తముగా నుంచుటయ కాక ధ్యానవేళ లలాటమధ్యమున ఇంద్రధనుష్ప్రభతోను శిరమునందు శుక్లపక్షచంద్రకాంతితోను హృదయమందు సూర్య ప్రభతోను దేవి దర్శనమిచ్చునని నిజానుభవమును దెలుపుచు, ఆ తేజస్సును పరాపశ్యంతీ మధ్యమావైఖరులనెడి వాక్కులునే త్రిపురసుందరిరూపమని యారంభించినాడు.

2. పైని జెప్పిన వానిలో మొదటిది వాగ్బీజము సర్వవిద్యాప్రదము వాగ్విలాసప్రదము. దానిని కుండలినీశక్తిగా నెంచి భజించునపుడు దోసతీవయొక్క ఆధారతంతువువలె సన్నమైన దానిగా భావించి యది సహస్రారమువరకు వ్యాపించుచున్నటులు పాసింప వలయుననియు సూచించి అట్టిసాధకునకు మరల జన్మములేదను మహాఫలము నుద్ఘోషించినాడు.

3. ఆ వాగ్భవబీజమును బుద్ధిపూర్వకముగానో భయముననో వింతనో ఎట్లయినను, దాని యందలి బిందువును విడిచి ఐ ఐ యని యైనను జపించునపుడు జగన్మాత యనుగ్రహించి సకలవిద్యలను అమృతసూక్తులను ఇచ్చునంత మహిమము గలది యనుచున్నాడు. మనమహాశక్తివి యీపద్యమును దేవీభాగవతమందలి సత్యవ్రతుడను మూగబాలుడు ఐకార జపముచే మహాకవియైన కథను మనసున నిడికొని వ్రాసినట్లు తోచును.

4. ఇందు ఓశాశ్వతీ! నీమంత్రస్వరూపమున రెండవదైన కామరాజబీజమును (క్లీం) కకారలకారములు తొలగించి మిగిలిన "ఈం" అనుదానికి ముందుగ 'ఓం' కారమును జేర్చి (నమస్కారాంతముచేసి) పండితుల పర్వములందు జపింతురు. అని అదియు వాఙ్మయమని ముచ్చటించినాడు. 'ఈం' గుప్తమహాసారస్వతబీజమని మంత్రశాస్త్ర ప్రసిద్ధము. ఇదే లక్ష్మీబీజము. ఇది దీర్ఘము కాకున్నను శక్తిబీజమే "అఇఉణ్" అను మాహేశ్వరప్రథమసూత్రవివరణమున అ = బ్రహ్మము, ఇ = శక్తినిగూఢినదై ఉణ్ = ప్రపంచరూపమయ్యెను. అని యున్నది. 'ఈం' కామకళాబీజమనియుశాస్త్రము. ఈ బీజమును రక్తవర్ణముగా భావించి యుపాసింపవలయును.

5. అమ్మా! నీమంత్రాక్షరములందు మూడవది సౌః (పరాబీజము) వర్ణనాతీతము. మోక్షప్రదము, దాని నాభియందు చంద్రప్రభగలట్లుగాభావించి జపించు వారికి

సద్యోవాక్సిద్ధికరము. అది సకారమును (సరస్వతీబీజమును) గూడుటచే బుద్ధిజాడ్యమును దొలగించును అది విసర్గముతో గూడకున్నను సర్వసిద్ధిప్రదమని దాని మహిమము నుగ్గడించినాడు.

ఐం - ఈం - ఔః, అనుదానికే శుద్ధవిద్యయనిపేరు.

6. ఇమ్మూడు బీజములను వేఱ్వేఱ యుపాసించువిధము దెలిపి, అమ్మా! నీ మంత్రాక్షరములను క్రమముగా గాని క్రమము తప్పించిగాని హల్లులనుంచి ఐంక్లీంసౌః అనిగాని, వాని దొలగించి ఐం - ఈం - ఔః అని గాని ఒక్కొకటిగాని కలిపిగాని జపించినను సర్వసిద్ధుల నిచ్చును. ఇంక శాస్త్రవిధిని జపించినచో చెప్పేదిదేమి యని వాని యసామాన్యమహిమమును దెల్పెను.

7. ఇందు సాకారోపాసనము చెప్పుచున్నాడు. తల్లీ! చక్కగా విడిన తామరరేకులను బోలు కన్నులును, కర్పూరము మొల్లలవంటి తెల్లని కాంతియుగలదానవుగాను, నీడాపలి యొకచేత పుస్తకమును రెండవదాన అభయముద్రయున్నట్లును, వెలుపలి యొకచేత అక్షమాలయు రెండవదాన వరదముద్రయు నున్నట్లును మనసున నిల్పి నిను ధ్యానించి పై మంత్రమును జపింపనివాడు కవియెట్లగునని నొక్కి చెప్పుచున్నాడు.

8. కవితాసిద్ధికై మఱియొక యుపాసనక్రమము. తల్లీ! మనోహరమైన తెల్లతామర కాంతితో గూడి, శిరస్సుపై నిలిచి అమృతమును జిలుకుచున్న దానిగా నిన్ను భావించి మంత్ర జపము చేయువాని నోట నీవు ధరణిపై గంగాతరంగములవలె ప్రవహింతువు కదా యని స్వానుభవము.

9. త్రిపురాదేవిని రక్తవర్ణగా ధ్యానించుట సకలజనవశీకరము "రక్తాంవశ్యే, స్వర్ణవర్ణాం స్తంభనే, మారణే (అ) సితాం! ఉచ్చాటనేధూమ్రవర్ణాం, శాంతౌశ్వేతాం స్మరేదిమామ్" అని మంత్రరత్నాకరము. భూమ్యాకాశములు కుంకుమపరాగమున నిండినట్లు నీరక్త కాంతి గ్రమ్ముదలను భూమి లత్తుకనీటిలో మున్గినటులు ధ్యానించు వారలకు స్త్రీలెల్లరు వశలగుదురు.

10. ఇదియు శ్రీమాదన ప్రయోగమే. బంగారు కుండలములు, భుజకీర్తులు, ఒడ్డాణము గలట్టుగా ఎఱ్ఱని కాంతిగల నిన్ను ధ్యానించి, యీ మంత్రాక్షరములకు "శ్రీం" అను బీజమును చేర్చి జపించిన నీభక్తులను స్త్రీలెల్లరు నిలుకడలేని మనస్సుగలవారలై వచ్చి స్థిరముగా సేవింతురనుచున్నాడు.

11. శ్రీమాతృస్వరూపజ్ఞానమే కోరెడి భక్తులు, దేవిని జటాజూటమున చంద్రకళయు మంకెన పూవువంటి యెఱ్ఱచీరయు, బ్రహవిష్ణురుద్రేశ్వరసదాశివులనెడి పంచప్రేతలు ఆసనమును, పునుకల పేరును, ముమ్మూడుతల కచపునుగలదానినిగా ధ్యానించి జపింపవలయునని ఉద్బోధించుచున్నాడు.

12. సామ్రాజ్యసిద్ధిని దేవియే యీయ వలతి యనుచున్నాడు. జగదంబా! శ్రీవత్సుడనువాని పరివారమెంత? అతని సిరి యెంత? సామాన్యరాజవంశమున బుట్టిన వాడే యైనను నీపాదములు గొలిచి నీమంత్రమును జపించుటనే కదా, విద్యాధరుల (దేవయోనులు) చేతను పూజింపబడు సార్వభౌముడై ప్రతాపౌన్నత్యములలో వెలసెను అను తార్కాణము చూపెను.

13. శ్రీదేవ్యుపాసకుడే రాజయి పుట్టుననుచున్నాడు. జగజ్జననీ! ఈజన్మమున నిన్ను నిత్యమును శాస్త్రోక్తముగా మారేడు దళముంతో పూజించువారలే ఆజన్మమున ఛత్రచామరవజ్రాంకుశాదిశుభరేఖలతో గూడిన కయిదామరలుగల భూపతులై పుట్టుదురు గాని యితరుల కట్టిభాగ్యమేల కలుగు ననునిశ్చయమును జెప్పెను.

14. బ్రాహ్మణులు పాలును, క్షత్రియులు నేతిని, వైశ్యులు తేనెను, శూద్రులు కల్లును పూజవేళ నివేదించి పరాశక్తిని తృప్తిపఱచినచో నిర్విఘ్నముగా నన్నికార్యములు సిద్ధించునని చాతుర్వర్ణ్యోచితద్రవ్యములను జెప్పినాడు.

15. "శ్రీగురుః సర్వకారణభూతా శక్తిః" అనుమాటను బలపరచుచు అమ్మా! నీ నుండియే విష్ణువు ఇంద్రుఁడు మున్నగువారు పుట్టి కల్పావసానమున మరల నీలోనే లయమొందుచున్నారు. అట్టి మూలకారణమగు నీవే మనసునకందని మహిమ గలదానవును పరమేశ్వరివని నుతించుచున్నాడు.

16. త్రిసంజ్ఞకములయి జగమున వ్యవహరింపఁబడునవి యన్నియు నీస్వరూపమే యయి త్రిపురయను నామమును నీయందన్వయింప జేయుచున్నవి. అనగా త్రివర్గాత్మక ప్రపంచమంతయు నీవు గనుకనే నీకు త్రిపురయనిపేరు.

> మూర్తులు బ్రహ్మవిష్ణుమహేశ్వరులు; అగ్నులు ఆహవనీయగార్హపత్య దక్షిణాగ్నులు; శక్తులు ఇచ్ఛాక్రియాజ్ఞానశక్తులు; జగములు స్వర్గమర్త్య పాతాళములు; మహా......మాటలు తత్, త్వమ్, అసి; తారబీజములు ఆకార, ఉకార, మకారములు; వేదములు ఋగ్యజుస్సామములు; స్వరములు ఉదాత్తానుదాత్తస్వరితములు; పవిత్రనదులు గంగాయమునాసరస్వతీ నదులు.

17. రాజసన్నిధిని లక్ష్మీదేవిని, యుద్ధమందు జయాదేవిని, మార్గమందు క్షేమంకరిని, అడవియందు శబరీదేవిని, భూతప్రేతపిశాచాదిభయమందు భైరవిని, మూర్ఛనలందు త్రిపురాంబను, జలప్రదేశమును దాటునపుడు తారాదేవిని స్మరించు వారికాపదలు రావని శాస్త్ర స్వానుభవములను జెప్పుచున్నాడు.

18. తల్లీ! సకలదేవతలు నీవే కాని నీకంటె వేరెవరును లేరు, అని కవి తాత్పర్యము.

19. అ ఈ ఉః మొదలుగాగల ప్రత్యేకవర్ణములచేతను, రెండేసి వర్ణముల చేరికచేతను మూడేసి వర్ణముల కూర్పుచేతను అటులే క మొదలు క్షవఱకును చేర్చి మార్చి పలుకుటచే

నీయే నామము లెన్నెన్ని యగుచున్నవో యవి యన్నియు నీనామములే వానికి నమస్కారము అనగా మాతృకావర్ణస్వరూపిణి - వాక్స్వరూపిణి శ్రీదేవియే యనుట.

20. దీని వివరణము నాలొలిపద్యమందే కలదు — మంత్రోద్ధారాదిక్రమముతోగూడిన యీ స్తోత్రము మిగుల ప్రశస్తమయినది. ఈ త్రిపురాస్తవమును నేననన్యమనస్కుడనై చేసితిని మీరును తద్గతమనస్కులరై పఠించి ఫలమొందుడనుచున్నాడు.

21. మహాకవి యయ్యును కాళిదాసుడు "దీనియందెన్నో లోపములున్నవి; లేవు అను విచారము నాకక్కరలేదు. నేనశక్తుడనైనను భక్తిప్రేరణమే యీరచనకు మూలము గాన అమ్మా! నీభక్తులందఱు దీనిని పఠింతురని నానమ్మకము." అని తన వినయమును శ్రీదేవియందు భక్తిని ఈశ్లోకముచేదెలిపెను.

తనయందు లఘుత్వమారోపించికొని చేసినది కావునను దీనికి లఘుస్తుతి యను పేరు చెల్లును.

చర్చాస్తవము.

1. నీకు మ్రొక్కువారికే చక్కదనము రాజ్యసంపద కవిత్వము అబ్బునని శ్రీదేవీభక్తి ఫలమునుముందు సముదాయముగా జెప్పుచున్నాడు.

2. మహాకవి నైచ్యానుసంధానమును వినయమును భక్తిని చూపి సాధకుడహంకారదూరుడు కావలయు ననుచున్నాడు.

3. జన్మతీవ్రతాపము నడచునది తల్లీ! నీపాదభక్తియొక్కటే. అదే నానోట నీస్తుతిని జేయించుచున్నదని దేవీభక్తికే ప్రాముఖ్యమిచ్చుచున్నాడు.

4. భవసతీ! తల్లీ! ఈజగములను పన్నుట కాచుట క్షయింపజేయుట, ఒకప్పుడు మాయ జ్ఞానము నెడపుట ఒకప్పుడెడపకుండుట మున్నగుపనులు నీలీలలు. కారణము లేదు.

5. గౌరమ్మా! వేదాపురపన్నెగలట్లు నిన్నెఱుగువారిపై నీకటాక్షము పడుటచేతనే మదనబాణములకు చిక్కిన మదవతులు వారిని మోహింతురు.

6. లఘుస్తవమందలి 12 వ పద్యభావమే ఇందును చర్చించినాడు.

7. దేవగణములలోనివారైన విద్యాధరులును మేరుపర్వతగుహలందు స్వస్థముగా గూరుచుండి కల్పలతాంతములచే పూజించి తాము వీణలు వాయించుచు తమ యాంధ్రచేత నీ స్తుతిగానము చేయింతురు. అనగా నీవు దేవపూజ్యవనుట.

8. జగదంబా! నీపాదములకు మ్రొక్కి ధన్యులైన భక్తులే కవులగుదురు. వారికే నిర్మలతమ యశస్సు గలుగును.

9. భక్తులయెడ నీకగు ప్రేమయే లక్ష్మిని లలనలను వశపెట్టు సిద్ధమంత్రము. అజ్ఞానమను చీకటిని మాపు పెందివ్వె.

10. అమ్మా! నీపాదములపై శిరములు మోపి దేవతాస్త్రీలే మ్రొక్కుదురు. అల్పులైన మర్త్యులమాట లెక్కా?

11. సాధకునకు యోగశేళ తల్లీ! నీతేజస్సు శిరమున నెలవెలుగుగాను, ఆజ్ఞయందు ఇంద్ర ధనుర్వర్ణముగాను హృదయమున నిప్పుకణములవలెను గానవచ్చునని స్వానుభవము.

12. కవితాసిద్ధిగోరు భక్తుడు పరాశక్తిని చంద్రకాంతివంటి కాంతిగల సరస్వతిగా గాంచి యుపాసించినచో వాని నోట అమృతప్రవాహమువలె మృదుమధురవాక్కులు మేరలేక వెడలు ననుచున్నాడు.

13. ఆ కుండలినీ పరాశక్తి తేజము లక్క నీరువలె నేలయంతట గ్రమ్మినట్లును, కుం
14. కుమదుమారము గ్రమ్మినటులను క్షణ కాలము ఉపాసించువాడు స్త్రీలకు నవమన్మథుడే యగును. అని మాదనప్రయోగమును జెప్పినాడు.

15. "శ్రీగురుః సర్వకారణభూతా శక్తిః" అను వీరశాక్తుడు గాన అమ్మా! నీవు ధరించిన చంద్రుడును, పురాణపురుషుడును, శివశరీరార్ధమును నీవే పరమాత్మయని చెప్పక చెప్పుచున్నవి. (ఇందు నాలగవ పాదము తత్త్వమసి యను మహావాక్యము నర్థమును బోధించు చున్నది.) కవి చెప్పుచున్నాడు.

16. జగన్మాతవగు నీవు సత్వాదిగుణాశ్రియముతో ఏ రూపును గొన్న జగద్గురుండగు శివుడు ఆ రూపమునే ధరించును. రజోగుణాశ్రియమున నీవు సరస్వతివైన అతడు బ్రహ్మ యగుచున్నాడు. సత్త్వగుణముతో నీవు లక్ష్మివైన అతడు విష్ణువగుచున్నాడు. తమోగుణముతో నీవు రుద్రాణివైన ఆతడు రుద్రుడగుచున్నాడు. అనగా ఈ రూపము లన్నియు నీచే యని, నీవే సృష్టిస్థితిలయకారిణివని నిర్ధారించుచున్నాడు.

17. చంద్ర కిరణ సమూహ కాంతివలె విన్ను నిష్కలుష మనస్సులో ధ్యానించువాని కప్పుడే ప్రశస్తమైన, స్థిరమైన వాగ్విలాసము నిత్తువమ్మా! యని సారస్వతాప్తిధ్యానవిధిని జెప్పినాడు.

18. శాస్త్రోక్త ప్రాణాయామ సహితముగా కుండలినీ పరాశక్తిని లేపి సుషుమ్నా మార్గమున గొంపోయి యాజ్ఞయందు ఎఱ్ఱతామర చాయగల దానిగా ధ్యానింపవానికి లోకులెల్లరు అగపడుదురు.

19. క్రొత్త లక్కనీటి రంగున వెలయు నిన్ను బాలసూర్యబింబమున ధ్యానించుట స్త్రీవశీకరణ విధి యనుచున్నాను.

20. ఇది కవితాసిద్ధి ధ్యానము సుస్పష్టము.

21. అనఘాత్ములైన భక్తుల హృదయమును పీడక సర్వాపదలను బాపుదువు.

22. పుటము పెట్టిన బంగరు వన్నెగలదానవుగా నిన్ను ధ్యానించు నా పాపములు పోవనియు జన్మ బంధము వీడదనియు నాకు బెంగ లేదనుచున్నారు. ఇచ్చట జారత్వాది దోషములచే మహాకవి వెలినుంపబడినట్లును దేవిని ధ్యానించి విడిపడినట్లును కొందఱు చెప్పుట తప్పే యని నా యూహము.

23. నీవే యన్ని పేళ్ళలో వరలుచున్నావు. హ్రీం యనుచున్నాడు.

24. షడ్వికార రహిత బ్రహ్మ స్వరూపిణివైన నీవు భక్తుల కోర్కెలనుదీర్చి అజ్ఞానమును హరించి మోక్షమిత్తువు.

25. సదాశివుడను పీఠముపైనుండి శ్రీచక్రాధ్యక్షయగు త్రిపురసుందరి నిందు వర్ణించుచున్నాడు. గణపతి, భైరవుడు, రతి మన్మధులు ప్రక్కల గొల్చుచుండ, అనంగకుసుమ, అనంగమేఖల, అనంగమదన, అనంగమదనాతుర అను నల్వురు ప్రాగాది దిక్కులను, అనంగరేఖ - అనంగ వేగిని - అనంగమాలిని యను నల్వురును ఆగ్నేయాది విదిక్కులయందును ప్రాదక్షిణ్య క్రమమునుండి (ఈ యెనమండ్రు శక్తులునుండు అవరణమే అష్టారము. దీనికే సర్వ సంక్షోభణ చక్రమందురు. ఇక్కడ పూజింపబడు త్రిపురసుందరికే గుప్తతరయోగిని యందురు) సేవింపగా త్రిసిద్ధులును (దివ్యౌఘ - మానవౌఘ - సిద్ధౌఘ) అనువానిలో సిద్ధౌఘమునందు శ్రీజ్ఞానానందనాథ శ్రీసత్యానందనాథ శ్రీపూర్ణానందనాథులే త్రిసిద్ధులు.

చుట్టునుండగా కడిమితోటయందు వసించు త్రిపురసుందరి నన్నేలు గాక యని శ్రీచక్రార్చనవేళ నొకప్పుడు చేసిన ప్రార్థనము కావచ్చును.

26. ఇదియు శ్రీ మాదన ధ్యాన విధి.

27. జగన్మాతా! నీవు నాకిచ్చిన యవయము లెప్పుడును నీ సేవకే యగునట్లు చేయు భారము నీదెసుమా యని నిరహంకారుడై వేడుచున్నాడు.

28. తల్లీ! నీ మంత్రిమండలి క్లీం బీజము కామదైవతము. దానిని వికసించిన దానిమ్మపూ రంగు దానిగా భావించుచు నీకంటె నది వేఱుకాదు నీ స్వరూపమే యని ధ్యానించువాడు కురూపి యైనను అందకత్తెలకు నవమన్మథుడుగా గానవచ్చునట. ఇది శ్రీ వశీకరణ ధ్యాన విధి.

29. సర్వ దేవతావంద్యవు సర్వాంతర్యామినివి, జగన్మాతవు, నీకు మ్రొక్కులు.

30. ఇందు చర్చాస్తవ పఠన శ్రవణ ఫలమును జెప్పినాడు.

ఘ ట స్త వ ము

---

1. ఆనందభరితుడై యింద్రుడు దేని పూదండలలో పూజించెనో, ఏది మహిషాసురుని తల ద్రొక్కెనో, ఏది బంగరుటందె చప్పుడులచే రమ్యమైనదో అట్టి యంబికా పాదపద్మమే మాకు సర్వకార్యజయము నిచ్చుగాక యని తన యభీష్ట దేవతయైన మహా కాళీ ప్రార్థనమునే చేయుచున్నాడు.

2. నానావతారములు దాల్చిన తల్లీ! సంసార తాపముచే కలగిన మము గాపాడుము. "అన్యథా శరణం నాస్తి" నమస్కారమని దేవి యైశ్వర్యము పొగడించినాడు.

3. అమ్మా! నీ దాసునకు రాజులును దాసులౌదురు. దేవ సంఘమును వశమగును. నిను గొనియాడువాడే లోకులచే గొనియాడబడును. నిన్నారాధించు వానికే నారులు వశపడుదురు. అని అంబాసేవ సర్వవశీకర మనుచున్నాడు.

4. ఉపాసనయందు సాధకుడు ఒడలు తెలియని తీవ్రత వొందవలయును. అట్టి వాని కెల్లరు వశులగుదురనుచున్నాడు.

5. త్రిపురసుందర్యుపాసకుడు అందము చెడిన ముదుసలియైనను అందకత్తెలు వానినే కోరుదురట.

6. నిను సదా సేవించువారికి జనవశీకరణము వింతకాదు. నీ యుపాసకుల కసాధ్యము లేదనుచున్నాడు.

7. ఓ తల్లీ! ఈశ్వరశబ్దము నీ భర్తయైన శివునకు శక్తి శబ్దము నీకును చెల్లుచుండగా నీ యాశ్రితులనంటిన వ్యాధు లెందుకు దుల్లవు. నీ కోప రహిత దృష్టియే సర్వ వ్యాధి హరమని - తానెపుడో వ్యాధి గ్రస్తుడైనపుడు చేసిన స్తోత్రముగా నున్నది.

8. కర్మ వశమున వ్యాధి గ్రస్తుడైన భక్తుడు తెల్లని కాంతితో దివ్వె కాంతివలె రాణించు చున్నట్లు శ్రీ దేవిని చంద్రబింబము నకుమ తెల్ల తామరనుండి యమృతము చిందుచున్న దానివలె ధ్యానించిన సర్వవ్యాధిహరము సర్వాపన్నివారకమని స్వానుభూతిని జెప్పినాడు.

9. ఆర్తితాపహర సంపత్కర ధ్యానవిధి:— శ్రీ దేవి చంద్రఖండములలోను, అమృత పూరములలోను, మంచు గడ్డలోను, పాల సంద్రపుటలలలోను, జేయబడినదా యన్నంత ధావళ్యము గలట్లు ధ్యానింపవలయును.

10. ఓ కుండలినీదేవి! నీ స్థానమైన మూలమును వీడి మిన్కుమిన్కుమని మీదికి లేచి సుషుమ్నా మార్గమునుబట్టి పోవుచు స్వాధిష్ఠానాది గ్రంథులను దాటిపోయి లలాట మధ్య మందు నిరుపమానమగు నీ రక్త వర్ణముచే లోకములు ముంచునట్లు ధ్యానాభ్యాసము చేయువాడు సకలలోక మోహకుడగును. ఇందు "గ్రంథిపంచక భిదమ్" అను నపుడు (1) జీవేశ్వరులు వేఱనుట (2) దేహమే నేననుకొనుట (3) స్థూల సూక్ష్మకారణ శరీరములందు వర్తించువాడు తానొక్కడే యయ్యును వేఱనుకొనుట (4) కార్య కారణము లొకటి యనుకొనక వేఱనుకొనుట (5) కారణమైన బ్రహ్మముకంటె భిన్న మైన ప్రపంచము సత్యమనుకొనుట ఈ భ్రమములే యనెడి 5 గ్రంథులను విడ గొట్టి యనియు చెప్పవచ్చును.

11. కుండలినీదేవి సుషుమ్నా సంచారము చేయునపుడు లత్తుక నీట ముంచిన తామరతూటి దారమంత సూక్ష్మగా పైకి లేచుచున్నటులు ధ్యానించుటయు సర్వవశీకరణవిధి యను చున్నాడు.

12. నీవే మంచువలె చంద్రుడువలె దవళకాంతుల దొప్పు సరస్వతివి. నీవే కదంబ పుష్ప మాలాలంకృతవగు త్రిపురసుందరివి అని నుతించుచున్నాడు.

13. కవిత్వాప్తిధ్యానము శివ పద్యమును జూడుడు.

14. నీ పాదభక్తి భోగకరి, ఆపద్ధరి, వ్యాధిహరి, సుఖకరి యని స్తుతించుచున్నాడు.

15. శాంభవీ! నీ ధ్యానము, నీ జ్ఞానము, నీ కీర్తనము, నీ గుణశ్రవణము శ్రీకరములు జయ ప్రదములని స్తుతించుచున్నాడు.

16. అమ్మా! నీ స్మరణము దుఃఖహరము, నీ స్తుతి యశస్కరము, నీ యర్చనము సర్వ సిద్ధిప్రదము, ఆత్మ సమర్పణము యోగభాగ్యప్రదము, అనగా శ్రీమాతను స్మరించి నుతించి యర్చించి యాత్మార్పణము చేయుదువేని ఇహపరముల సాధించినవాడవగుదు వని యుద్బోధించుచున్నాడు.

17. చండీ కాళీ నామముల బరగు శ్రీ దేవీ స్మరణము మృత్యుంజయము.

18. తల్లీ! నీ పాదధూళి, కర్మఫలరూపముగా మా నొసటను బ్రహ్మ వ్రాసిన వ్రాత లెంత చెడ్డ వైనను మంచివానిగా మార్చి లక్ష్మీకరములగును. అనగా శ్రీ మాతృ పాదసేవచే నెంతటి దరిద్రుడైనను లక్ష్మీవంతుడగును.

19. అజ్ఞానులారా! కాయక్లేశసాధ్యములేయైన కృఛ్రచాంద్రాయణాది వ్రతములు, ఇల్లు గుల్ల చేయు దక్షిణలు పెట్టవలసిన యజ్ఞములు మానుకొని భగవద్భక్తియే యున్నచో భగవతి పాదములనే సేవింపుడు. రాజ్యలక్ష్మి మీముందు పర్వెత్తునని - క్లేశధనవ్యయములు లేని దేవ్యుపాసనమున నిహపరములను బొందుదని యుద్బోధించుచున్నాడు.

20. యథార్థ భక్తుని ధీరతాస్వాతంత్ర్యములెట్టివో ఈ పద్యమున గనుడు.

21. అమ్మా! జననమరణ సంతాపము దొలగింప అమృతనదివి. నీవే కనుక నీకే నమస్కరింతును. అనుటచే దేవియే శాశ్వతసచ్చిదానందదాయిని యని తెల్పినాడు.

— —

అంబాస్తవము

— —

1. అనాదియైనది, జగదారంభకయని మునులును, వేదతత్త్వజ్ఞులు జీవోపాధి నివారకయైన జ్ఞానస్వరూపయనియు నేయమ్మను బ్రశంసింతురో యా శివవామాంగార్థాకృతియైన స్వయంప్రకాశదేవియే నాకు దిక్కు. మఱి యితరము లేదని ప్రపన్నుడగుచున్నాడు.

2. తల్లీ! ఎంత వాచాప్రౌఢి గలవాడయినను నిను నుతింపనిచో ఆ శక్తి వ్యర్థము. నా వాక్కులు ప్రౌఢములు గాకున్నను బిడ్డలమాటలు తల్లినివలె భక్తవత్సలవగు నిన్ను దనుపక పోవు. అని యహంకారదూరుడై వినయమును జూపుచున్నాడు.

3. అమ్మా! చిదానందామృతమే నీ స్వరూపము. సద్గురూపదిష్టసమయమార్గమున భజించు భాగ్యవంతులు షడాధారచక్రానుసంధానమందు నిన్ను వ్యోమబిందు నాదకళా వాగ్భవతనూ మాతృకారూపిణినిగా గాంతురు. సమయాచారము గురుకటాక్షమున గలుగు మహావేధాభ్యాసంస్కారము. మహానవమినాడు మూలాధారమునుండి లేచిన కుండలినీదేవి మణిపూరమున ప్రత్యక్షయగు నపుడచ్చట నిలిపి పాద్యాది భూషణాంతమగు నుపచారములచే పూజించి, అనాహతమునకు గొంపోయి తాంబూలాంతముగా అర్చించి, విశుద్ధచక్రమునకు గొంపోయి చంద్రకళారూపరత్నములతో పూజించి, సహస్రారమునకు గొంపోయి సదాశివునితో జేర్చి తటిద్వైచి మరల భగవతి మూలాధారకుండమందు ప్రవేశించువఱకు సమయము నిరీక్షించుట యనునదే సమయాచారము. (2) దహరాకాశావ

కాశమందు శ్రీ చక్రమును భావించి చేయు పూజకే సమయాచారమని యొక మతము. (3.) వశిష్ఠసనకసనందసనత్కుమారాఖ్య తంత్రి పంచకమునకు సమయమని పేరు. అందు జెప్పబడిన యుపాసన విధికే సమయాచారమందురు. (4) శివునితో సామ్యము నొందుట సమయము. సామ్యము అధిష్ఠాన, అనుష్ఠాన, అవస్థాననామ, రూప, ములందు శివునితో బొందును గాన సమయాదేవి ఆమె పూజ సమయాచారము.

4. భక్తి ప్రాబల్యముచే మేనుపులకింప, ఆనందాశ్రువు లొలుక, గద్గదస్వరము వెడల నీపాద ధ్యానము చేయువారలే ధన్యులని స్వానుభవముం దెలుపుచున్నాడు.

5. లొల్లింటి తపోబలముగల ఒకానొక పుణ్యాత్మునకే నిన్నుతించుట, నీకు మ్రొక్కుట నీకే చిత్త సమర్పణను చేయుట యను భాగ్యమబ్బు ననుచున్నాడు.

6. శాక్తయోగి పద్మాసనగతుడై గుదాకుంచనముచేసి వాయువున కూర్ధ్వగతి గలిగించి కుంభకమందే మనసుగలవాడై యుండ, స్వాధిష్ఠానగతాగ్ని జ్వలించి మణిపూర మందలి రేమ నార్చును. అందుచేతను వాయ్వగ్నుల ఆఘాతముచేతను మూడున్నర చుట్లలో కులకుండమను మూలాధార కుహరమున నిద్రించు సర్పాకారయగు కుండలినీ శక్తి మేల్కొని చప్పున లేచి సుషుమ్నా మార్గమున రుద్ర, విష్ణు, బ్రహ్మ, గ్రంథులను షట్కమలములనుదాటి సహస్రి దళకమలమున శివునితోగూడి మోదించును, అదియే పరావస్థ యందురు.

ఈ స్తుతినే సౌందర్యలహరి యందు శ్రీ శంకరులు "సుధాధారాసారైః" అను శ్లోకములో చేసిరి.

అమ్మా! ఆ విధముగా సహస్రారమునుండి యమృతమయంబులైన నీ పాద నిర్ణేజన జలములతో నీ భక్తుని శరీరమును దడిపి నీ తావును నీవు చేరుదువు.

7. ఇందు కామదహనకథ సూచించి అంబా కటాక్షము చేతనే అనంగుడై మనుటచేత రతికి వైధవ్యదోషము పట్టలేదనుట, దేవ్యుపాసనపరలైన స్త్రీలకు వైధవ్యము గలుగ దని యుత్ప్రేక్షించి చెప్పుచున్నాడు.

8. నిర్గుణ, నిర్వికల్ప, నిరీహమైన శివ బ్రహ్మమునకు మహామాయవైన నీ చేరికచేతనే నామరూప క్రియాదులేర్పడి శంకరుడని, చంద్రశేఖరుడని, మృత్యుంజయుడని అందఱు కొనియాడుటయ్యెనని దేవీ మహిమను స్తుతించినాడు.

9. శివుని యపలక్షణములన్నియు నీ పరిగ్రహము చేతనే శోభించినవనుటచేత శ్రీ మాతృ భజనమున భక్తుని యవలక్షణములు మంగళములగునని భావము.

10. మహా ప్రళయమున రుద్రుడు జగముల నుపసంహరింప భైరవ తాండవము చేయు చున్నను నీ చల్లని చూపుచేత తాండవోగ్రతపోయి నిఖిల రక్షచేయు లాస్యముగా

మాఱును. అనగా నీవే జగద్రక్షకివి. మగవాని నృత్యము తాండవము. మగువ నృత్యము లాస్యము.

11. శైవాగమోక్త భవదుపాసనమే జన్మరాహిత్య సాధనము. దానికి నీ దయయే సాధనము. అదిలేక గురుకటాక్ష మబ్బదు. అదిలేక శ్రీ విద్యా దీక్ష గలుగదు. అది కల్గినగాని బంధము వీడి నిత్యసుఖి కాజాలడు. అని నిశ్చయార్థము.

12. ఇందు కామినీ మోహనధ్యానవిధిని జెప్పినాడు.

13. నీవు శిరమునందు నిల్చి చేతులతో అమృతము జిల్కుచున్నట్లు ధ్యానించుట భవహరము ఇదే భవహరామృతేశ్వరీ ధ్యానవిధి.

14. లోక పూజ్యకవిత్వప్రాప్తికై పద్మాసనమందు శరత్కాల చంద్రకాంతిలో దగి 4 చేతులందు క్రమముగా అమృతకలశము. పుస్తకము, స్ఫటికాక్షమాల, జ్ఞానముద్ర గలట్టుగా సాకార ధ్యానముంజేయవలయునని యనుభవము తెల్పినాడు.

15. ఇది వనదుర్గాధ్యానవిధి. గురిజసరిసాటు = గురివింద పూసదండల యందము; గోము కేల్దు = సుకుమార హస్తములు;

16. అవతారమూర్తియైన పార్వతి చెలులు చనవున కేలి మాటలాడినను చిఱునవ్వులోనే వారి ననుగ్రహించినది వారును దేవి పారమ్యము నెఱింగి తమ మౌఢ్యమునువీడి ధన్యులైరి.

17. అమ్మా! నీ స్వరూపానుసంధానము దక్క నీ మాయ నతిక్రమించు మార్గము లేదని నపుడు. నీ మాయయే యపార సముద్రము, ఈ జగములందు వెడలు బుగ్గలు. పంచ భూత తన్మాత్రాది తత్త్వములు అలలుగా రూపించుచు. తల్లీ! నిను నమ్మి కొల్చిన నీ మాయ నతిక్రమించుట యేమి వింత యనెను.

18. భావము సుస్పష్టము.

19. యోగానుసంధానపరులైన శివయోగులు అంతర్ముఖులై 12 దళముల సంవిత్కమల మందు ఆనందస్వరూపిణివై నాదపరిణామమునందిన నిన్ను నుతించినపుడు గగుర్పాటుతో మోదబాష్పములు విడువకుందురా? యని కవి స్వానుభవము.

20. సృష్టి యందలి సర్వసారము నీవే తల్లీ! యని దేవి సర్వసత్త్వనుగ్గడించినాడు.

21. "భీషాస్మాద్వాతః పవతే, భీషోదేతి సూర్యః" ఇత్యాది శ్రుతి వాక్య సారమిది.

22. అవ్యక్తవుగా నున్నపు డవాఙ్మానసగోచరవు. వ్యక్తవైనామ రూపములలో దర్శనమిచ్చి నపుడే నిన్నుతింప మాకు సుకరము. అన దేవియే కారణ కార్యరూప యనుట.

23. తల్లీ! కేవల భోగాసక్తులై యే నిను సేవించిన వారలను లక్ష్మి వేయి విధములుగా సేవించును. దేవలోకభోగము లనుభవింపగలరని నుతించెను.

24. పశుపులనబడు సకల జీవులును నీ మాయకధీనులై సంసార తాపము నందుచున్నారు అది యడంచుట నీ చేతిదే. సూర్య సంతాపము సూర్యుని వల్లనైన వాన చేతనే యడగ వలయునని, ముక్తి ప్రదవు నీవే యనుచున్నాడు.

25. నిర్గుణ నిత్యశుద్ధ బుద్ధ సచ్చిదానంద స్వరూప శివ బ్రహ్మముయొక్క త్రిశక్తులు, పరతర స్వరూపము, ప్రేరక చైతన్యము, సర్వైశ్వర్యములును మహా మాయవగు నీవే తల్లీ! యని దేవి పారమ్యమునే తెలిపినాడు.

26. జగదారంభకములైన పాంచ భౌతిక సంపదలకన్న నెంతో పైబడినది. నీ ప్రాభవమని యిందును దేవి పారమ్యమునే ఉగ్గడించినాడు.

27. అమ్మా! నీ చరణసేవానందము మనసున కందనంతకాలమును భేదవాదములు అనెడి పిశాచములు మతవాదులను బాధించుచునే యుండుననుచున్నాడు.

28. అమ్మా! హవ్యములచే దేవ మార్గమును, కవ్యములచే పితృమార్గమును బొంది పుణ్య లోకములలో దిరుగుట యనెడిది లేక శ్రీ రాజరాజేశ్వరివైన నిన్ను బ్రహ్మ, విష్ణు, రుద్రేశ్వర సదాశివులనెడి (పంచప్రేతలు) కారణ బ్రహ్మలే యాసనముగా గలదానవుగా, అనగా వారిని మీరిన పరాశక్తి వీవేయని నమ్మి ఇతరానపేక్షంబగు నీ యనుగ్రహముచే నుత్సవమొందువారు కొలదిమంది మాత్రమే, అని శ్రీ దేవి పారమ్యమునుగ్గడించినాడు

29. ఇందును దేవి పరమైశ్వర్యమే ఉగ్గడించెను.

30. ఓ కుండలినీదేవీ! నిన్ను షట్చక్రములను దాటించునపుడు లయకాలానలారుణకాంతి గలదానవుగాను సహస్రారమునుజేరి యమృతమును గురియించు దానవుగాను నెంచి, యిక సరూపాను సంధానమందు సకల జగత్పోషకంబగు స్తన్యమిచ్చు స్తనములుగల చానమేని తల్లిగాను ధ్యానించు శివయోగులు జగత్పూజ్యు లగుదురనుచున్నాడు.

31. శ్రీగురుః సర్వకారణభూతా శక్తిః యను శ్రుతినే బలపఱచుచున్నాడు.

32. తల్లీ! నీ స్వరూపము దురూహము, అనిర్వచనీయము. గాన నీ లీలామూర్తియను సంధానమందే నాకుంబ్రేమ. నన్నదే కడతేర్చునది గాన నీ శ్యామలాంబా రూపమునే ఇహపర సుఖదాయకమని మన్నించు నాకు దానినే సంతతము కనుల బెట్టుము, అని తుది ప్రార్థనము చేసినాడు. కావుననే కాళిదాసుడు.

——

సకలజననీస్తవము

—★—

1. దేవీ! భవతాపవినాశినీ! పండితులుసైతము నీమాయ నెరుగలేక పరస్పర కలహములకు లోబడి, తుచ్ఛసుఖములు కోరుచు తత్ఫలముగా జన్మపరంపరలబడి చెడుచున్నారు. నీవే దిక్కని నమ్మి నీకు మ్రొక్కు నన్నుమాత్రము నీ మాయలో ముంచక కాపాడుమా యని మ్రొక్కుచున్నాడు.

2. అవాఙ్మానసగోచరవు, సచ్చిదానందస్వరూపిణివి, నల్లకల్వవన్నెగలదానవు, జగత్పోషక స్తన్యభరస్తనభారముచే వంగిన నడుము గలదానవు, శివపూజ్యవు, మంజులతేజః స్వరూపిణివి. అయిన నీకు నమస్కారము.

3. జగదంబా! ఆద్యంతరహితవై శివునకభిన్నవయ్యును శివు భార్యవగుటయు, సకల జననివయ్యు కొండకూతురవై పుట్టుటయు చూడ నీభవనాటకము నాడించు నీవిలాసమే కదా.

5. శివుడు తనభక్తుడైన యర్జునునకు పాశుపతాస్త్ర మిచ్చి రక్షింప దలచి కిరాతవేషము దాల్చినపుడు తానును మగని బోయవేషమునకు దగు బోయతవేషమును దాలిచి చెమ్మటలు గ్రమ్మునటులు మగని వెంబడించిన నిన్ను (వనదుర్గను) సేవించెదను.

7. మహాకవి మానసబోధ నెపమున దేహముయొక్క క్షణభంగురత్వమును దెల్పి సకలజననీ పాదసేవయె అమృతత్వము (ముక్తి) నిచ్చునది యనెను.

8. శ్రీదేవి యోగమార్గారాధిత యగునపుడు గ్రంథులనాటిని పెక్కు మెఱుపులకాంతిలో మీఱు ననియు ఆజ్ఞాసహస్రారములకుం బోవునపుడు అమృతము చిల్కు చంద్రికళారూపము నొందుననియు అట్టి దేవీదర్శనము మహానుభావులకే యగునన్న యనుభవముం జెప్పెను. ఈ మాటయే సౌందర్యలహరి యందు శ్రీ శంకరగురువులచే "తటిల్లేఖాతన్వీం" అను శ్లోకమున చెప్ప బడినది.

9. కుండలినీ పరాశక్తి సుషుమ్నారోహణముం జెప్పి మ్రొక్కుచున్నాడు. పద్యము సుస్పష్టము.

11. ప్రళయసూర్యకాంతివంటి కాంతిగల్గు నిన్ను షట్చక్రములందు ధ్యానింపఁగల్గు వారలకే శాశ్వత శివపద మీయఁగలవు. ఆ యోపిక లేక నిన్ను నల్లకల్వలకాంతి గలదానవుగాను జగత్పోషణ సమర్థస్తనభారమున వంగిన దానవు గాను ధ్యానించినను అదే ఫలమను చున్నాడు.

12. నీకరుణయే అపార సంసారసాగరమునుండి దాటింప గలది, తల్లీ!

13. తల్లీ! ప్రేంకణపుచెట్టువలె శ్యామలాంగముగల నీవు కట్టిన యెఱ్ఱచీఱయే చిగురు, నీ ముత్తెపుసొమ్ములే పండ్లు, నీ కుచములే పువ్వుగుత్తులుగా రూపించి నిన్ను కల్పలతగా భావించి ధ్యానించు వారలకు శివసారూప్యము గల్గననుచున్నాడు.

14. జగజ్జననీ! గ్రంథిషట్కమునుదాటి సూర్యచంద్రులకును దెలియరాని యాజ్ఞనుదాటి సహస్రారముజొచ్చి సర్వము లయము చేయుట యనెడి యగ్నిచేత నామరూపాదులను గాల్పగల జీవుడే నామరూపరహితమైన శివస్థానమునందు నివసించును. అది నీకరుణచేతనే కాదగును. ముముక్షువైన జీవుడు ఈవిధమైన యుపాసనమే చేయువలయునని కవి బోధము.

15. షట్చక్రములనెడి సుడులు, మంత్రములనెడి అలలు, శాంభవీ, ఖేచర్యాదిముద్రలనెడి నురువు, నానావిధ దేవతలనెడి మీనములు, ఆచారములనెడి ప్రవాహములు గల శ్రీచక్రమను అమృతనదివైన నీవు చిత్స్వరూపశివుడనెడి అమృతవారిధివైపే ప్రవహింతువు అనగా తల్లీ! శ్రీచక్రమందు నిన్నర్చించినవారికి శివైక్యమే ఫలమనుట.

16. ప్రకృతిలోని సూక్ష్మాంశములే శివుని యష్టమూర్తులు. మహామాయవు, లోకమాతవు. నీ మాయనణచి స్వతంత్రత నందినపుడు అవన్నియు నామరూపములు లేనివే. అనగా మహామహిమవతి భగవతియే యనుట.

17. సుస్పష్టము.

18. సర్వమును ఒకదానిలో నొకటి లయింపజేసి తత్త్వము చేతికందిన యోగి శక్తికళనే యాశ్రయించి శివానందము ననుభవించుచున్నాడు.

19. సుస్పష్టము.

20, 21. సుస్పష్టము వివరణ సహితము.

22. ఈశ్వరున కంతటి సామర్థ్యము నీమహిమముననే యని స్తుతించుచున్నాడు.

23. త్రిమూర్త్యాదిసర్వము శక్తిస్వరూపమే యనుట.

24. "యతో వాచో నివర్తంతే అప్రాప్య మనసా సహ" అను శ్రుతివాక్యము చెల్లు బ్రహ్మవస్తువు నీవే సుమా యనుచున్నాడు.

25. సకలజననీ! నీవే నిత్య శుద్ధ బుద్ధ ముక్త స్వభావవు. నీ బిడ్డలైన లోకులెల్లరు త్రాగినను తరుగని స్తన్యముతోడి సడలని చనుదోయి గలదానవు అనగా సర్వజనని సర్వపోషిణి దేవియే యనుట.

26. దేవీ! సమయాచారవిధమున నిన్ను గొలువలేనివాడు దేహము పాంచభౌతికమనియు జీవునకిది పాపపుణ్యకర్మఫలరూపమైన ఉపాధియని యెఱిగి యుండియును నేననగా మేనే యను భ్రాంతిని విడువ లేడు. అని సమయబాహ్యులయెడ మహాకవి జాలి పడుచున్నాడు.

27. భార్యాపుత్రాదులు తెచ్చి పెట్టునంత కాలమే గాని తరువాత తిరిగియైన జూడరు. దేహాదులందభిమానముంచి పోషించుచేకాని యవియును వెంటరావు. వీడుమాత్రము మోహాంధకారమున బడి దుఃఖపడుచుండును. నీ దయ గల్గిన వాడు భయమోహ రహితుడై ముక్తుడగును. అనియు జెప్పవచ్చును, లేదా, తల్లీ! భార్యాపుత్రాదుల యందును గృహక్షేత్రాదులయందును మమకారము వీడి నిను సేవించువారినే నీవు కరుణింతువు. అనియు చెప్పవచ్చును.

28. ఆద్యంతములు లేక శివునకనపాయినివైన శక్తివయ్యును, దక్షుని కూతురవగుట, అతని తప్పుచేతనే అలిగి తొలగి కొండబొట్టెపై పుట్టి శివుని బెండ్లాడుట యను నీ వింతకవల తత్త్వము ఎవరికిని గోచరముకాదు.

29. లోకములకు వెలుగిచ్చు సూర్యచంద్రాదులకు వెలుగిచ్చుదానవు. నీ యానందలేశమే పరబ్రహ్మము. సకలలోకములు నీ కుక్షిలోనుండియు నీలోకములో ఏకదేశమైన నీ భక్తుని హృదయకమలమున నీవు ప్రకాశించుట మహాశ్చర్యము. అనగా శ్రీమాత భక్తప్రియ యనుట.

30. సకలజననీ! సర్వవిధసృష్టిని నీవెటులు తాల్చుచున్నావో అటులే దీని నల్లాడించు శక్తిస్వరూపిణివి నీవె.

31. ధన్యజీవులకే సద్గురూపదేశము, దానివలన సమయాచారతాత్పర్యము, దానివలన అజ్ఞాననాశమయి షట్చక్రభేదనశక్తి గలిగి యాజ్ఞాచక్రమందుండుట, దానివలన శివసాయుజ్యము అనెడి లాభములు. ఇదంతయు తల్లీ! నీకటాక్ష ప్రసారము నొందు ధన్యులకే. యనుచున్నాడు.

32. సూర్యునుండి కిరణములు. సంద్రమునుండి తుంపురులు. అగ్నినుండి మిడుగురులు పుట్టుచు అందే లయమగునట్లు జగదంబా! మహదహంకారాదితత్త్వములన్నియు పరాశక్తివైన నీయందే పుట్టి నీయందే లయించును. అనగా దేవియే ప్రపంచసృష్టి సంహారకారిణి యనుట.

33, 34. ఉపనిషద్వాచ్యవైన నీవే నానావిధనామరూపములలో నీప్రపంచస్వరూపిణివై యున్నావు. ఇదంతయు నీవిభూతి తల్లీ! యనుచున్నాడు.

35. మూలప్రకృతివైన నీవే పరమేశ్వరుని త్రివిధశక్తులుగా నున్నావు. అతని యష్టమూర్తులు నీస్వరూపమే. తుదినంతయు లయమగునపుడు మహావ్యోమాకృతి నాతనితో సాటిగా

నొందుచున్నావు. ఇదిట్లుండ శివునితో నీవు సగమనుట మఱియావకాదు. ఇచ్చట శివశక్తుల కభేదకల్పనము చూపినాడు. ఈ మాటలతోనే "శివఃశక్త్యా యుక్తో యది భవతి" యను ప్రథమ శ్లోకముతో శ్రీ శంకరాచార్యులవారు సౌందర్యలహరి రచన నుపక్రమించిరి.

36. సుస్పష్టము.

37. షట్పత్రికమలమందలి కర్ణికలో సుప్రసిద్ధమైన ఓంకారపీఠమునందుండి కుండలిని నుండియే నిరంతరప్రవృత్తి గలదియు శ్యామాకారయు టగల్భేషక స్తనభారముచే వంగినదియు నైన సకలజననినే సంతతము సేవింతునని తనకభిమతయగు శ్యామలాంబనే స్తుతించినాడు.

38. శివుని యష్టమూర్తులందు అష్టవిధములుగా ఏ యొక్కశక్తియే ప్రకాశించుచున్నదో, తాను చన్నుచవుచే క్రుంగిపోవుచున్నను తన రూపమైన విశ్వము నే శక్తి మోయుచున్నదో ఆ సకలజననియే నన్ను రక్షించుగాత మని ప్రార్థించుచున్నాడు.

శుద్ధి పత్రిక.

పుట.	బంతి.	తప్పు.	ఒప్పు.
1.	3	హస్థిశామ్	హాఃస్థితా
	4	చింద్యా	ఛింద్యా
	5	ధనస్సు	ధనుస్సు
2.	1	దృషాట్వ	దృష్ట్వా
	5	దెవ్వదేని	దెవ్వఁదేని
	10	ధశ్నే	ధశ్చే
	16	దాంతనా	దాతనా
	17	పవ్రిత్తి	ప్రవృత్తి
3.	5	దోజ్వలాం	దోర్జ్వలాం
	9	వీవలి	లీవల్ల
	[illegible]	తీమృత	లీమమృత
	24	త్రకురంగ	త్రస్తకురంగ
4.	4	స్తైర్యం	స్థైర్యం
	9	స్వజం	స్రజం
	19	ద్వావర	ద్యాధర
	25	శోబిల్వీద	బిల్వీదళో
5.	25	నగ్నులస్	నగ్నులున్
6.	24	ఖైరవ	భైరవ
	25	వ్రతతి	ప్రతతి
	30	త్వనన్య	త్యనన్య
	32	ద్థార	ద్వార
10.	7	ఒక్కొకక్క	ఒక్కొక
	17	పృథీ	పృథ్వీ
11.	17	దేవీ	దేవి
12.	3	నిర్ఘరస్య	నిర్ఝరస్య
	11	వశ్యతి	పశ్యతి
14.	26	కమ్మిలేతి	కమలేతి
15.	28	వ్యసవితా	వ్యసనితా
18.	9	కషణ	క్షణ
	28	తదృక్త్రా	త్వదృక్త్రా

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
20.	18	వ్యాఫీస్	వ్యాధీన్
22.	6	వచింప	వంచింప
25.	8	డెఱుంగును	డెఱుంగు
26.	20	చార్కికచక్రివకి	తార్కికచక్రివర్తి
27.	8	హసము	హాసము
	13	బ్రంహాంత	బ్రహ్మాండ
	20	దృస్యసే	దృశ్యసే
28.	4	స్వాత్	స్యాత్
	22	యూహకుమాటకు నందరావు	యూహమునకు మాటకందరావు
29.	13	రూవమున్	రూపమున్
	27	కల్ప	కల్ప
30.	21	లానిల	లానల
31.	7	పూటమున	పూటమ్మున
36.	26	కబళయస్	కబళయన్
	28	ప్రవిళలిః	ప్రవిళతి
37.	1	షదాధార	షడాధారా
38.	1	తచను	తదను
	15	జనిత్రవి	జనిత్రివి
41.	22	రూపయా	రూపయో
	32	నీయడనె	నీమెడనె
43.	1	యత్షత్పత్రిం	యత్షట్పత్రిం

SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamawadi Math, Varanasi
Acc. No. 7925

★ శ్రీ శర్మద కస్తూరి మాత్రలు ★

చంటిబిడ్డలకు అమృత గుళికలే

ఇవి చేతనుంచుకొన్న యెడల మీ బిడ్డలకు 3 ఏండ్లు దాటువరకు వైద్యుని అపేక్ష సాధ్యమైనంతవరకు లేకుండును. మీరే నిర్భయముగా అనుపాన వివరములు గల కాగితము సాయముతో వాడుకొనవచ్చును.

కస్తూరి, గోరోచనము, కుంకుమపువ్వు, జుండు, పావుదారు, రాయిపిత్తము గాక 24 ఓషధులు చేర్చి తయారుచేసి 40 ఏండ్లనుండి లోకమున కిచ్చుచున్నాము.

అనుపాన వివరములు గల కాగితము మాత్రల పేకెట్టుతో సప్లయి చేయుదుము.

బాలసుధ

మీబిడ్డలకు ఎండుతనము పోగొట్టి దబ్బ పండ్లవలె చేసి సంతోషించుటకు ఇది రెండుసీసాలు వాడి చూడండి. పాలఉబ్బసలు తొలగును. నడవలేని బిడ్డలకు మోకాలుగులలో బలము గలిగించును. బుద్ధిని బలపరచును. విరేచనము మందత పోగొట్టును. దీనిని గురించి అధికము వ్రాయము. ఉపయోగించి కాడ్లివరు ఆయిల్ మొదలగునవి వాడుచున్న బిడ్డలతో మీ బిడ్డలను పోల్చిచూడండి.

శ్రీ శర్మద వైద్యశాల, శ్రీకాకుళం } వైద్యశాస్త్రి: ఈశ్వర సత్యనారాయణ శర్మ & సన్
వైద్యవిద్వాన్ ఈ॥ వెం॥ సూర్యనారాయణ శర్మ
రిజిస్టర్డు మెడికల్ ప్రాక్టీషనర్స్.

అనాస ఆముదము

గవర్నమెంట్ రిజిష్టర్ నెం. 108076 డ

40 సం॥ల నుండి ప్రసిద్ధిగన్నది

చంటిబిడ్డలకిది అమృతమే. పుట్టినది మొదలు బిడ్డలకు నిర్భయముగా వాడవచ్చును. అనాసలు అని మీరు చెప్పుకొను అన్నివ్యాధులందును అమోఘముగా పనిచేయును. అనేక మూలికలతో అనుభవముపైని మాచే తయారు చేయబడినది. ఇందులో మీరు వజ్రగుండ, చేదుగుండ, ఉదకు పసుపుగుండ కూడ చేర్పరాదు.

నకిలీల సూచన జాగ్రత్త!!!

దీనివెనుక బజారులో బయలుదేరుచున్న బాల – పడుచు – ముసలి అనాస ఆముదముల ప్రకటన కాగితములు చూచి మోసపోక సీసాపైని మాపేరు రబ్బరుస్టాంపు రిజిస్టర్డ్ నెంబరు, చూచుకొని కొనండి. పాపభీతి లేని వర్తకులు కూడ ఈశ్వరవారి ఆముదమే అని అమాయికులను మోసపుచ్చి అంటగట్టుచున్నారని వినుచున్నాము. గనుక జాగ్రత్త.

—వైద్యులకు వర్తకులకు డజనులపైని ప్రత్యేక ధరలు—

శ్రీ శర్మద వైద్యశాల, శ్రీకాకుళం } వైద్యశాస్త్రి: ఈశ్వర సత్యనారాయణ శర్మ & సన్స్, రెజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టిషనర్స్.

ఉత్తరాంధ్ర ప్రింటర్సు, శ్రీకాకుళం. 500—30-9-51